Vol. II
No. 6

31st March, 1962
(Saturday)
10th Chaithra, 1884 S. E.

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT
### PART II—Proceedings other than Questions and Answers.

CONTENTS

| | PAGES. |
|---|---|
| Calling attention to matters of urgent Public Importance: | |
| *re*: Earth tremors in the Vizianagaram area. .. | 517 |
| *re*: Damage caused to crops by hail storms in certain taluks of Medak District. .. .. | 518 |
| Messages from the Council: | |
| *re*: The Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1962. .. .. | 520 |
| *re*: The Andhra Pradesh Appropriation Bill, 1962. .. | 520 |
| *re*: The Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1962. ... | 520 |
| *re*: The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1962. .. | 520 |
| Papers Laid on the Table of the House: | |
| Amendments to the Madras Public Service Commission Regulations, 1950 as adapted in Andhra Pradesh. .. .. | 521 |
| Notification issued with G. O. Ms. No. 1002 General Administration (Services-A) dated 11—8—1961. .. | 521 |
| G. O. Ms. No. 311, General Administration (Services-A) dated 19—2—1962. .. .. | 521 |
| Amendments to the Madras Motor Vehicles Rules, 1940, and Hyderabad Motor Vehicles Rules, 1956: | |
| G. O. Ms. No. 2573, Home (Transport-I) dated 28—12—1961. .. | 521 |
| G. O. Ms. No. 81, Home (Transport-I) dated 12—1—1962. .. | 521 |
| G. O. Ms. No. 177, Home (Transport-I) dated 24—1—1962. .. | 521 |
| Government Bills: | |
| The Andhra Pradesh (Andhra Area) District Municipalities (Amendment) Bill, 1962 (Passed). .. .. | 522 |
| The Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Amendment Bill, 1962. (Passed) .. .. | 528 |
| The Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1962. (Passed) .. .. | 561 |

Note:— * at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, AT GOVERNMENT TELUGU PRESS, AMIRPET, HYDERABAD-16.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PART II — Proceedings other than Questions and Answers.

OFFICIAL REPORT

---

*Eleventh day of the First Session of the Andhra Pradesh Legislative Assembly.*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Saturday, the 31st March,* 1962.

The House met at Half Past Eight of the Clock.

( *Mr. Speaker in the Chair* )

QUESTIONS AND ANSWERS.

(SEE PART—I.)

### CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### *re*: EARTH TREMORS IN THE VIZIANAGARAM AREA

*Mr. Speaker* :— Under Rule 74, Sri Battam Sriramamurthy has given notice for calling attention of the House. He will please make his statement.

* *శ్రీ బి. శ్రీరామమూర్తి* (విజయనగరం):—అధ్యక్షా, విజయనగరం పట్టణములో ప్రతినిత్యం చాలా తరచుగా భూమి కంపించటం జరుగుతున్నది. దీనివిషయంలో ప్రజలు భయాందోళనలతో ఉన్నారు. విజయనగరం పట్టణములోనేకాదు; ఆ సమీపంలోని అనేక గ్రామాలలో జరుగుతున్నది. దానివల్ల ఎటువంటి ప్రమాదములేదని, ఎటువంటి భయములేదని ప్రభుత్వం ప్రజలకు తెలియపరచవలసిన అవసరము ఉన్నది. అక్కడ ఏదైనా ప్రమాదం ఉంటుంది అనుకొంటే, ప్రికాషనరీ మెజర్స్ ప్రజలకు తెలియజేయవలసి ఉన్నది. దీనివిషయంలో తగిన దర్యాప్తు ప్రభుత్వం చేయించి ప్రజలలో ఉన్న ఆందోళన, భయము, అనుమానం లేకుండా చేయాలని నేను కోరుతున్నాను.

*(ముఖ్యమంత్రి) *శ్రీ ఎన్. సంజీవరెడ్డి*:—అధ్యక్షమహాశయా, భూమి చలించడం అనేది క్రొత్తగా ప్రారంభమైనది కాదు. దాదాపు 100, 150

సంవత్సరాలుగా యిది జరుగుతూ ఉన్నదని తెలుస్తున్నది. దీనినిగురించి పరిశోధన చేయడానికి గాను ఉద్యోగస్థులు, geological survey వారు అక్కడికి వెళ్ళినారు. గత రెండేళ్ళుగా వారి పరిశోధనలో పరిశీలనలో ఉన్నది. అక్కడ యూనివర్సిటీలో ఉన్న ప్రొఫెసర్ మహాదేవన్‌గారు మొదలైన వారందరుకూడ ఈ విషయాన్నిగూర్చి చాల పరిశీలన చేసినమీదట ఇది ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీసే భూకంపం కాదని, ఎలాంటి నష్టము దీనివల్ల జరగదని, భూమిలో ఏదో సర్దుకోవడంవల్ల శబ్దము వినపడుతున్నదేగాని ఏపరిస్థితిలోను ప్రమాదమైన పరిస్థితులు కలగవు. శబ్దం ఆయ్యేంతకుమించి మనుష్యులు చచ్చిపోయి, కొంపలు కూలేంత ప్రమాదం సంభవించదని వారు తమ నివేదికలో తెలియజేశారు. కనుక ప్రజలు ఏపరిస్థితిలో కూడ భయపడాల్సిన అవసరం లేదు. ఏమీ ప్రమాదం జరగదు అని విజ్ఞులైనవారు తెలియజేయడము వల్ల ప్రజలకు నేను ఈ వార్త అందజేస్తున్నాను.

*శ్రీ తెన్నేటి విశ్వనాథం:*—సీస్‌మిక్ సెంటర్ ఎంతదూరంలో ఉన్నది?

*శ్రీ ఎన్. సంజీవరెడ్డి:*— లేదండి local అన్నారు.

Perhaps, it is in the technical language. In the *Kondalite* which are metamorphosed sediments, there are large beds of crystaline limestones which also extend to depths. These are subject to solutions through geological aegis and minor adju tments of these and other softer beds may give rise to such tremors.

అది అక్కడ జరిగినదిగాని ఎక్కడో దూరం నుంచి వచ్చిన భూకంపం కాదు, భూమి సర్దుకోవడం వల్ల, అనే అభిప్రాయాన్ని వారు యిస్తున్నారు. In the Burra caves.

In the Burra caves which are extensive limestone caverns of great magnitude tremors are the result of such dissolution of limestone and re deposition. These are near Ananthagiri. I am giving this example to bring home to you the position of caving and cavern formations. As far as our knowledge and even experience goes, those cannot be earthquakes of destructive magnitude in this part of India. Minor adjustments in the earth crust such as these are not uncommon in different parts of India and especially in eastern borders of the Eastern Ghats.

## *re*: DAMAGE CAUSED TO CROPS BY HAIL STORMS IN CERTAIN TALUKS OF MEDAK DISTRICT.

**శ్రీ విఠల్‌రెడ్డి (నర్సాపూర్):*—అధ్యక్షా, 21 మార్చి 4 గంటలకు దురదృష్టవశాత్తు మెదక్ తాలూకా నర్సాపూర్‌లో, అందోల్‌లో కొన్ని గ్రామాలలో వడగండ్లుపడి పూర్తిగా నష్టం జరిగింది. 1500 ఎకరాలలో పంట భూమి మొత్తం పంట నష్టమైనది. దానివల్ల ప్రజలకు విపరీతమైన

నష్టంవాటిల్లినది. ప్రభుత్వం ఇప్పుడు అక్కడ శిస్తు రెమిషన్ ఇవ్వవలసి ఉంటుంది. అన్ని గ్రామాలలో బలవంతంగా తక్కావీలు, మాల్‌గుజారీ బకాయిలు ఉంటే వసూలు చేస్తున్నారు. ఇవికూడ అక్కడ వసూలు చేయకుండా వెంటనే శిస్తు రెమిషన్ యివ్వవలసిందని మీద్వారా రెవిన్యూ మినిస్టర్ గారికి మనవిచేస్తున్నాను.

*శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి (రెవిన్యూశాఖ మంత్రి):—అధ్యక్షా, గౌరవ సభ్యులు విఠల్ రెడ్డిగారు మెదక్ జిల్లాలోని అందోలు, మెదక్ తాలూకా నారాయణ్ ఖేడ్ తాలూకాలలో 20, 23 తారీకుల మధ్యన వడగండ్ల వర్షంవల్ల పైరులకు నష్టం కలిగిందని calling attention motion యిచ్చినారు. అంతకు పూర్వమే ప్రభుత్వంనుంచి కలెక్టర్లకు report పంపించవలసిందని ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. నష్టపడిన ప్రాంతాలలో తహసీల్‌దార్లు పర్యటించి కొన్ని తాలూకాలలో యిదివరకే reports పంపించినారు. ఇంకా నర్సాపూర్ తాలూకా, మెదక్ తాలూకానుంచి పూర్తిగా వివరాలు సేకరింపబడలేదు. అందోలు తాలూకాలో మాత్రం 5,320 గ్రామాలకు నష్టం కలిగిందని 1103 ఎకరాలకు బాగా నష్టం కలిగిందని కలెక్టరుగారు report పంపించినారు. దాదాపు రూ. 4,20,000 నష్టం కలిగిందని కూడ రిపోర్టు వచ్చినది. కలెక్టరు తగుచర్య తీసుకుంటూనే ఉన్నారు మాగాణి పైరులకు అయితే తెలంగాణా ప్రాంతంలో rules ప్రకారం తలప్‌మాల్ అనేది యిదివరకే ఉన్నది. తాసిల్దారులకు ఉత్తరువులు యివ్వబడ్డాయి. తలప్‌మాల్ దరఖాస్తులు తీసుకొని ప్రత్యక్షంగా చూచిన తరువాత యే శ్రేణిక్రింద వచ్చినట్లయితే ఆ శ్రేణిక్రింద మాఫీలు యివ్వవలసిందిగా ఉత్తరువులు జారీచేయబడ్డాయి. కలెక్టరుకూడ ప్రత్యేకంగా శ్రద్ధ తీసికుంటూనే ఉన్నారు. నర్సపూర్ తాలూకా నుంచి మెదక్ తాలూకానుంచి యింకా వివరాలు సేకరింపబడలేదు. నిన్ననే కలెక్టరుకుకూడ ఉత్తరువులు జారీచేసినాము. ఏప్రిల్ నెల మొదటి వారంలో నేను ఆ ప్రాంతం పర్యటిస్తానని కబురు పంపించబడింది. హైదరాబాద్ జిల్లాలో ఇబ్రహీంపట్టణం తాలూకాలో కూడ 12, 13 గ్రామాలకు చాల నష్టం జరిగింది 4, 5 రోజులక్రితం మన Small Scale Industries Minister గారి constituency వారుకూడ వచ్చి నాతో చెప్పారు. హైదరాబాదు కలెక్టరు వారు, నేను ఆ గ్రామాలలో పర్యటించి యేవిధంగా నష్టంకలిగిందనే విషయం ప్రత్యక్షంగా చూచివచ్చినాము. కలెక్టరుకు అతని అధికారంలో ఉన్నంతవరకు relief measures తీసుకోవలసిందిగా ఉత్తరువులు జారీచేయబడ్డాయి. చర్యలు గైకొంటూనే ఉన్నారు. ఇంతేగాక ప్రభుత్వంనుంచి యింకా యేతీరుగా relief యివ్వవలెనో కూడ Hyderabad Collector గారు report పంపించినారు. Board member గారు, ప్రభుత్వము దానిని పరిశీలన చేస్తున్నది. సాధ్యమైనంత త్వరలో యేవిధంగా relief యివ్వవలసింది ఆలోచనచేసి తప్పకుండా యిస్తాము అని మనవిచేస్తున్నాను.

## MESSAGES FROM THE COUNCIL

*Mr. Speaker* :— I have to announce to the House that I have received the following four messages from the hon. Chairman, Legislative Council. I will read them to the House.

### *re* : THE ANDHRA PRADESH APPROPRIATION (VOTE ON ACCOUNT) BILL, 1962.

1. In accordance with rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I return herewith a copy of the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill 1962 (L. A. Bill No. 1 of 1262) which was passed by the Legislative Assembly at its sitting held on 30th March, 1962 and transmitted to the Legislative Council for its recommendation, duly signed by me and state that this House has no recommendations to make to the Legislative Assembly in regard to the said Bill.

### *re* : THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 1962.

2. In accordance with rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I return herewith a copy of the Andhra Pradesh Appropriation Bill, 1962, (L.A. Bill No. 2 of 1962) which was passed by the Legislative Assembly at its sitting held on 30th March, 1962 and transmitted to the Legislative Council for its recommendations, duly signed by me and state that this House has no recommendations to make to the Legislative Assembly, in regard to this said Bill.

### *re* : THE ANDHRA PRADESH APPROPRIATION(No.2) BILL,1962.

3. In accordance with rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I return herewith a copy of the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1962 (L.A. Bill No. 3 of 1962) which was passed by the Legislative Assembly at its sitting held on 30th March, 1962 and transmitted to the Legislative Council, for its recommendations, duly signed by me and state that this House has no recommendations to make to the Legislative Assembly in regard to the said Bill.

### *re* : THE ANDHRA PRADESH APPROPRIATION(No.3) BILL,1962.

4. In accordance with rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I return herewith a copy of the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1962 (L. A. Bill No. 4 of 1962) which was passed by the Legislative Assembly at its sitting held on 30th March, 1962 and transmitted to the Legislative Council for its recommendations, duly signed by me and state that this House has no recommendations to make to the Legislative Assembly in regard to the said Bill.

# PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

## AMENDMENTS TO THE MADRAS PUBLIC SERVICE COMMISSION REGULATIONS, 1950 AS ADAPTED IN ANDHRA PRADESH

*G. O. Ms. No.* 1002 *General Administration* (*Service—A*) *dated* 14-8-61

*Sri N. Sanjiva Reddy*:—Sir, I beg to lay on the Table a copy of Notification issued with G. O. Ms. No. 1002 General Administration (Services—A) dated 14-8-1961 making an amendment to the Madras Public Service Commission Regulations, 1950 as adapted in Andhra Pradesh in accordance with clause (5) of Article 320 of the Constitution.

*G. O. Ms. No.* 311, *General Administration* (*Service—A*) *dated* 19-2-62

*Sri N. Sanjiva Reddy*:—Sir, I also beg to lay on the Table a copy of Notification issued with G. O. Ms. No. 311, General Administration (Services—A) dated 19-2-1962 making an amendment to the Madras Public Service Commission Regulations, 1950 as adapted in Andhra Pradesh in accordance with clause (5) of Article 320 of the Constitition.

## AMENDMENTS TO THE MADRAS MOTOR VEHICLES RULES 1940, AND HYDERABAD MOTOR VEHICLES RULES 1956

*G. O. Ms. No.* 2573 *Home* (*Transport*—1) *dated* 28-12-1961

*Minister for Transport & Labour* (*Sri B. V. Gurumurthy*):

*Mr. Speaker*, Sir, I beg to lay on the Table a copy of G. O. Ms. No. 2573 Home (Transport—I) dated 28-12-1961 containing amendments to the Madras Motor Vehicles Rules, 1940 and Hyderabad Motor Vehicles Rules, 1956 as required under sub-section (3) of Section 133 of the Motor Vehicles Act, 1939.

*G. O. Ms. No.* 81 *Home* (*Transport*—1) *dated* 12-1-1962

*Sri B. V. Gurumurthy*:—Sir, I also beg to lay on the Table, a copy of G. O. Ms. No. 81 Home (Transport—I) dated 12-1-1962 containing amendments to the Madras Motor Vehicles Rules, 1940 and Hyderabad Motor Vehicles Rules 1956 as required under sub-section (3) of section 133 of the Motor Vehicles Act. 1939.

*G. O. Ms. No*, 177 *Home* (*Transport*—1) *dated* 24-1-1962

*Sri B. V. Gurumurthy*:—Sir, I further beg to lay on the Table a copy of G. O. Ms. No. 177 Home (Transport—I) dated 24-1-1962 containing amendments to the Madras Motor Vehicles Rules, 1940 and the Hyderabad Motor Vehicles Rules 1956, as required under sub-section (3) of Section 133 of the Motor Vehicles Act. 1939.

*Mr. Speaker*:— Papers laid on the Table.

This may be added as a proviso. This is only a suggestion I am making to the House. It is for the Government and also the Opposition to consider. If necessary, they may take time for half an hour or one hour and come to some understanding. Meanwhile, discussion on the Motor Vehicles Taxation Act will be taken up.

*The Minister for Finance (Sri K. Brahmananda Reddy)*:— With your permission Sir, this can be disposed of quickly. With regard to your first suggestion viz., that in the proviso itself the period of six months instead of one year may be added, there is some diffculty because if we make a legislation it comes into operation from now on. Vijayawada Municipality's term under the Act has expired previously and therefore an Ordinance had to come. Now we are introducing a Bill to replace that Ordinance. Therefore, Sir, that suggestion may not fit in. Secondly Sir, I would suggest to the consideration of the House that the drafting as was done is perfectly in order except that if this clause can be (4) (a) everything is solved I will also place for the consideration of the House one factor viz., (4) (a) gives power to Government to extend the period of supersession by six months. Any proviso to any section like that generally should be of a general nature. If we are extending the period by one year or one and a half years, certailny it can be so amended. Provisos generally have general application. To provide for a particular case in the section itself as a proviso I am told, is not elegant. After all the intention of both the parties is the same. With your permission, Sir, I would like to move this amendment.

Instead of clause (2) as suggested in the Bill, we want to add a clause like this.

"After sub section (4) of Section 41 of the Andhra Pradesh Andhra Area District Muncipalities Act, (Act V of 1920), the following sub-section shall be inserted viz., and repeat the same thing. Previously also even in the District Municipalities Act when certain changes had to be made like that, the wording was, "Notwithstanding anything contained". That is proper. The only difficultly that is felt by the Opposition is, that the word 'Notwithstanding' does not fit in properly in sub-clause (4) itself. It should fit in only either as a proviso or as a separate clause. Whatever that be, Section 4 gives the power to Government to extend the supersession period by six months. To that can be added "Notwithstanding anything contained in that sub-section etc." That would be the proper form. To add a general proviso to a general sub-section which has a universal application, I am told would not be proper. After all in matters of this type, when we put our difficulties and consult the legal drafting, we rely on that for the reason that it would be more elegant.

**Sri T. Viswanadham*:— May I say a few words in respect of what you were pleased to say. Let me thank you for what you have said. But you were pleased to say that the Opposition should take care to see not to mislead the House. I am sorry that such an expression has fallen from the Chair. It is never the intention...

*Mr. Speaker*:— I never said that you mislead the House. I only said that I am confident that you would not mislead the House. I know you would not do it.

*Sri T. Viswanadham*:— Thank you, Sir. In fact, what happened yesterday was this. The Government wanted to insert a section. The draftsman should have said 'insert the following at the end of..' Those words were dropped by the Government yesterday. The whole point of the quarrel was all about that only. Whether they want to add a proviso or a new sub-clause, they will have to say it. But they said 'drop clause 2 and substitue another clause. All that we asked was, 'will you please say whether you add it as a proviso o· as a sub-clause. Otherwise where would it go in is the point ? To what section is this proviso to be added ? That must be said clearly. That is all what we said. It is true that what the Government wanted to add yesterday would not be elegant as a proviso to that section. We suggested that, as the case of Vijayawada municipality is dealt with specially, they had better introduce a separate Bill. We will waive notice. All the three readings can take place. Make it a separate Act. We also gave that suggestion. But if the Government are particular that that proviso shall not be changed, at least say "insert the following proviso to clause 4" Those words were necessary. When those words are not there, the proviso would not fit in there. or anywhere. That is all we have said.

**Sri P. Rajagopal Naidu (Tavanampalli)* :—With regard to this amendment, I want to say something. Now the Finance Minister is bringing this proviso as an additional clause, as clause 4 (a). Now I feel that a temporary provision should not be incorporated in a permanent Act. Therefore it must be an independent Act. Therefore we can amend the orginal Bill circulated to us. Here it is District Municipalities Amending Act, 1962. The amendment can be removed and a notification can be made. Therefore the question at issue is, whether temporary provision can be incorporated in a permanent Act.

* శ్రీ వి. సుందరయ్య (గన్నవరం) :—ఆర్థికమంత్రిగారు నిన్న లేకుండా ఈరోజున సెక్షన్ యొక్క drafting correct గా ఉన్నదనీ అన్నారు. Drafting గురించి మేము question చేయలేదు. ఏ సెక్షన్ ముందు ఏ సెక్షన్ వెనుక అనే విషయమైనిన్న అర్ధగంట అనవసరంగా చర్చించాము. తెలుగులోను, ఇంగ్లీషులోను కూడా చెప్పాము. ఉర్దూలోమాత్రం చెప్పలేదు. కాని అర్థం చేసుకోలేదు. ఇప్పటికైనా అర్థంచేసుకున్నందుకు సంతోషం. Principal Act లో Section 4A క్రింద పెడితే అభ్యంతరం ఏమీలేదు.

*Sri K. Brahmananda Reddy*:— We are thankful to both of them for having accepted this amendment.

I move this amendment with the permission of the chair.

For clause 2, substitute the following clause.

"After sub-section (4) of section 41 of the Andhra Pradesh (Andhra Area) District Municipalities Act 1920 (Act V of 1920), the following sub-section shall be inserted viz.,

"(4) (a). Nothwithstanding anything in sub-section (4), the reconstitution of Vijayawada Municipal Council which was superseded on the 7th September 1959, shall stand postponed up to and inclusive of the 6th September 1962, but the State Government may reconstitute the said Council before the 6th September 1962."

*Mr. Speaker*:— Amendment moved.

Some hon. Members have sent amendments. Are they pressing their amendment ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అవన్నీ పోయాయి.

*Mr. Speaker*:— Now there is no difficulty about it.

* శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—నిన్న నేను అదే suggest చేస్తే confuse చేస్తున్నావు అన్నారు. ఒరిజనల్ గా ఉన్న 4 వక్లాజులో ఉన్నదానిని సబ్ క్లాజ్ (1) అనుకుని దీనిని సబ్ క్లాజ్ (2) క్రింద పెడితే అందం వస్తుంది అంటే నీకు law తెలియదు, పనికిరాదు అన్నారు. ఈ రోజున iLaw secratariat, Law Minister, ఇద్దరు ex-Law Ministers అందరు కలిసి దానికి బదులు 4 A అని additional గా పెడతాము అన్నారు. శాసనసభలో law తెలిసినవారికంటె తెలియనివారే ఉపయోగపడేటట్లు ఉన్నారు, అధ్యక్షా. తమ దృష్టికి ఈ విషయం తేవాలని అనిపిస్తోంది. వేరొక question కూడా ఉంది ; తరువాత raise చేస్తాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—నవరణలమీద శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు, శ్రీ విశ్వేశ్వరరావుగారు మాటలాడతామన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—No, Sir. క్లాజు పాసయిన తరువాత దానికి వచ్చే కండిషన్ మారుతుందో లేదో చూసుకుని మాటలాడతాను.

మిస్టర్ స్పీకర్ :—అప్పుడు ఆ విషయం ఆలోచిస్తాం.

శ్రీ వి. రాజగోపాలనాయుడు :—అధ్యక్షా, ఇది temporary provision. దీనిని తెచ్చి permanent Acts లో incorporate చేశారు. బహుశా బిల్లు తీసుకొని వచ్చి చర్చించడానికి అవకాశం లేకుండా ఉండి ఆ విధముగా చేస్తున్నారో యేమో తెలియదు. ఇది ప్రిసిడెంటుంగా మాత్రం తీసుకురాకుండా ఇలాంటి temporary provisions వచ్చినప్పుడు independent Act గా తీసుకువస్తే చక్కగా ఉంటుందని భావిస్తున్నాను. ప్రభుత్వం consider చేయాలని కోరుతున్నాను.

*Mr. Speaker*:— The question is:

"For Clause 2, substitute the following clause;

*2. After sub-section (4) of Section 41 of the Andhra Pradesh (Andhra Area) District Municipalities Act, 1920 (Act V of 1920), the following sub-section shall be inserted, namely:—

"(4-A) Notwithstanding anything in sub-section (4), the reconstitution of the Vijayawada Municipal Council, which was superseded on the 7th September, 1959, shall stand postponed upto and inclusive of the 6th September, 1962, but the State Government may reconstitute the said Council before the 6th September, 1962."

The amendment was adopted.

*Mr. Speaker* :— The question is:

"That Clause 2 (as substituted) do stand part of the Bill".

The motion was adopted.

Clause 2 as a substituted was added to the Bill.

## CLAUSE 3.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆర్డినెన్సు దేనికి తెచ్చారో ఆ ఆర్డినెన్సు పర్పస్‌కి దీనికి సంబంధంలేదు. ఆర్డినెన్సులో ఉన్న అంశాలు, యిప్పుడు మనం పాసు చేసిన బిల్లులోని అంశాలు రెండూ quite different. దాని ఆశయం ఏమిటంటే శాసనాన్ని ఇంకో ఆరు నెలలు సూపరుసీడ్ చేయడానికి అధికారం యిచ్చే జనరలు క్లాజ్ జనరల్ బిల్లు. కాని ఈ బిల్లులో స్పెసిఫిక్ యిస్యూ ఏమంటే బెజవాడ మ్యునిసిపాలిటీని ఒక ఆరు నెలలు extend చేయడం వరకే వచ్చింది. Scope of the Bill, object of the Bill మొత్తం deviate అయిపోయింది. ఆర్డినెన్సు దీనికి సంబంధించినది కాదు. పై క్లాజ్ ఎప్పుడైతే పాసయినదో ఆర్డినెన్సులో కన్సిస్టెన్సీ పోయి ఆర్డినెన్సును ముట్టుకోడానికి లేదు, ఈ బిల్లు పాసయి ఆర్డినెన్సుని రద్దుచేశామంటే దీనికి సంబంధంలేదు. ఆర్డినెన్సు బెజవాడ మునిసిపాలిటీని extend చేయడానికి కాదు. దేశంలో అన్ని మునిసిపాలిటీలను రెండు సంవత్సరాలు extend చేశాము అంటే ఈ బిల్లులో ఇంకో ఆరునెలలు extend చేయడానికి ఉద్దేశించినది. అది జనరలు క్లాజు, ఇది స్పెసిఫిక్‌గా ఉన్నది, మార్పు వస్తుంది కనుక అది చెల్లదని point of order ను raise చేస్తున్నాను.

* శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఆర్డినెన్సును డిస్‌ప్రూవ్ చేయడానికి యీ అసెంబ్లీకి పవరు ఉన్నది. ఎప్పుడైనా చెప్పవచ్చు. గవర్నమెంటు ఆర్డినెన్సును విత్‌డ్రా చేసుకోవచ్చు. House disapprove చేయవచ్చు. ఇప్పుడు చేస్తున్న పని అదే. The ordinance shall cease to have effect అని వ్రాశారు దాంట్లో, దానివల్ల తప్పు ఏమీలేదు, ఈ బిల్లు పాసయిన వెంటనే ఆర్డినెన్సు యివ్వాళనుంచి రద్దయిపోతుంది.

Amendment of Section 41, Act v of 1920.

*Mr. Speaker*: Sri Vavilala Gopalakrishnayya is going beside the point. Clause 3 repeals the Ordinance. That clause is now before the House. I shall put it to vote.

The question is: "That Clause 3 do stand part of the Bill".

The motion was adopted.

Clause 3 was added to the Bill.

CLAUSE 1 AND PREAMBLE

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య*:— One point of order, Sir నిన్న Motor Vehicles Taxation Bill వచ్చింది. Motor vehicles, passengers and Lories మీద taxation వేయాలని 1952లో మదరాసులో సెలెక్టు కమిటీకి వెళ్లినది. లారీలకు అక్కరలేదు. పాసెంజర్సుకుమాత్రం వేయవలసిందని మాత్రం సెలెక్టు కమిటీలో పాసుచేశారు. మొట్టమొదటి బిల్లు purpose కి సెలెక్టు కమిటీనుండి వచ్చిన బిల్లు purpose కి తేడాఉన్నది కాబట్టి ఆవిధముగా అసెంబ్లీలో రావడానికి వీలు లేదని రూలింగు యిచ్చారు. అప్పుడు Taxation on Motor Vehicles and passengers అని ప్రత్యేకంగా బిల్లు తీసుకు వచ్చారు. మదరాసు అసెంబ్లీ ప్రొసీడింగ్సు 1952 సంవత్సరంవి చదువుకుంటే దొరుకుతుంది. అప్పుడు పనికిరాదని చెప్పినపుడు బిల్లు రూపం మార్చి title మార్చి క్రొత్త బిల్లు తీసుకురావలసి వచ్చింది. మొట్టమొదట మదరాసులో తెచ్చిన బిల్లుకు యీబిల్లు రూపాంతరం. ఆ పర్పస్ పోయింది ఆవ్యవహారం పోయింది కనుక యిది చెల్లదు. తమరు ఆ ఆక్టును చూసిన తరువాత రూలింగు యివ్వమని చెబుతున్నాను.

*శ్రీ తెన్నేటి విశ్వనాథం*:— నాకు శ్రీ గోపాలకృష్ణయ్యగారితో వాగ్వాదం యిష్టంలేదు, మేమంతా ఒక ప్రక్కనే కూర్చున్నాం కనుక. కాని నాకు తోచినది చెబుతున్నాను, గవర్నమెంటువారు వారికి తోచినది చేస్తారు. Object change అయినదా లేదా అనేది ప్రశ్న. Statement of objects and reasons చూస్తే జనరలుగా సవరణవచ్చినా ప్రత్యేకంగా బెజవాడకోసం తెస్తున్నామని వ్రాశారు. Proviso సరిగా లేకపోడంవల్ల మార్చుకున్నారు కాబట్టి object ఏవిధముగానూ change కాలేదని తోస్తున్నది.

*Mr. Speaker*: I do not see any force in the point of order raised by Sri Vavilala Gopalakrishnayya. I rule it out of order.

*Mr. Speaker*:—The question is:

"That Clause 1 and Preamble do stand part of the Bill".

The motion was adopted.

Clause 1 and Preamble were added to the Bill.

*The Minister for Municipal Administration (Sri A. Venkataramayya)*:— Sir, I beg to move: "That the Andhra Pradesh (Andhra Area) District Municipalities (Amendment) Bill, 1962 be read a third time and passed"

*Mr. Speaker*:—Motion moved;

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— మూడవ పఠనంలో మరొకమారు చెబుతున్నాను. తప్పకుండా సెప్టెంబరులోపల ఎలక్షను కార్యక్రమం నిర్వహించి పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను.

*Mr. Speaker*:— Even yesterday, hon. Mininster for Municipal Administration gave an assurance that before the expiry of that period, Government would see that elections are held.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం):— మంత్రిగారు సెప్టెంబరుకు తప్పకుండా ఎలక్షన్సు జరుపుతామన్నారు. డబుల్ మెంబర్ నియోజక వర్గాలను విడదీసి ఒకే మెంబరును ఎన్నుకునే విధముగా నియోజక వర్గాలను ఏర్పాటుచేస్తారా? నియోజక వర్గాలను విడదీసే కార్యక్రమం పూర్తిచేసిన తరువాతనే ఎలక్షన్లు జరుపుతారా? ఇదమిద్ధంగా చెప్పాలని కోరుతున్నాను.

*శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు):— అధ్యక్షా ఇతర మునిసిపాలిటీలకు జూలై నెలకు ఎన్నికలు జరపాలని ఆదేశం పంపించారు. జరుగుతాయా?

*శ్రీ ఎ. వెంకటరామయ్య:— ఈబిల్లుకు గౌరవ సభ్యులు చెప్పినదానికి సంబంధంలేదు. మునిసిపాలిటీ వార్డుల గురించి చెప్పారు. Immediate గా ఎలక్షను జరపాలని ప్రభుత్వ ఉద్దేశ్యం. వార్డుల విభజన చేయాలనే వారికి ఎలక్షన్లు త్వరగా జరుగకూడదని ఉద్దేశ్యం ఉన్నట్లు కనబడుతోంది. ఎందువల్లనంటే ఎన్నికలు జరగాలని అనుకున్నప్పుడు వార్డుల బైఫర్కేషను డబుల్ సీట్సు మార్చాలంటే సాధ్యంకాదని గౌరవసభ్యులకు తెలియదను కుంటాను.

*Mr. Speaker*:— The question is:

"That the Andhra Pradesh (Andhra Area) District Municipalities (Amendment) Bill, 1962 be read a third time and passed"

The motion was adopted.

## THE ANDHRA PRADESH MOTOR VEHICLES (TAXATION OF PASSENGERS AND GOODS) AMENDMENT BILL, 1962.

*Mr. Speaker*:— We shall now resume discussion on the Andhra Preadesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Amendment Bill, 1962.

* మోటార్ రవాణాశాఖ మంత్రి (శ్రీ బి. వి. గురుమూర్తి):— అధ్యక్షా ఈ బిల్లుపైన చాలమంది గౌరవసభ్యులు మాట్లాడారు, అనేక సూచనలు చేశారు, ప్రభుత్వము పరిశీలించాలని కోరారు. విశ్వేశ్వరరావు గారు కొన్ని points raise చేశారు, Consolidated Bill ఎందుకు prepare చేయలేదని అన్నారు. Consolidated Bill చేసుకొనకపోవడానికి కారణము నా ఉపన్యాసములో మనవి చేసుకొన్నాను. సమగ్రమైన బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వ మాలోచిస్తున్నది. కేంద్ర ప్రభుత్వమువారు కూడ అదే విధముగా ఆశిస్తున్నారు, Development Council ఎదుట ఈ విషయము వచ్చింది. మనకు ఆర్థిక

కూడ Development Committee వుంది. ఏకీకరణ ఏవిధముగా చేయాలని ఆలోచిస్తున్నారు. Development Council ఒక నిర్ణయానికి రాలేదు కనుక ఈ ఆలస్యమయినది. Vehicles tax, Tax on Passengers ఏ నిష్పత్తిలో వుండాలనేది వారు నిర్ణయము చేయలేదు కాబట్టి ఆలస్యము అయినది త్వరలోనే consolidated Bill ప్రవేశపెడతామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు కాబట్టి దీనిని గురించి ఎక్కువగా చెప్పవలసిన అవసరంలేదని అనుకొంటాను.

శ్రీ తెన్నేటి విశ్వానాథం:—ఈ బిల్లు pass అయిన తరువాత మనము సంవత్సరానికి వసూలు చేసుకోగల్గిన మొత్తము ఎంత? అది budget లో foresee చేశారా?

శ్రీ బి. వి. గురుమూర్తి:—ఈ Act ప్రకారం సుమారు ఒక కోటి రూపాయలు వస్తుందని డిపార్టుమెంటువారు చెప్పిన అంచనా ప్రకారం చెపుతున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వానాథం:—Explanatory memo లో సుప్రీమ్‌కోర్టు ఈ Act ను రద్దు చేసినది. కాబట్టి income foresee చేయలేదని వ్రాశారు దాని తరువాతదేనా ఇప్పుడు మంత్రిగారు చెప్పిన అంచనా.

శ్రీ బి. వి. గురుమూర్తి:—వారు estimates ఇవ్వలేక పోయివుండవచ్చు. అది అమలులోకి వస్తే ఒక కోటి రూపాయలు వస్తుందని చెప్పారు. Bus operators ఈ చట్టమువల్ల ఎక్కువ రేట్లు వసూలుచేస్తున్నారని, services మాత్రము సక్రమముగా పని చేయడము లేదని విశ్వేశ్వరరావు గారు చెప్పారు. తగిన నిగరానివగైర వుందని మనవి చేసుకొంటున్నాను. ఏమైన lapses వుంటే తగు విధముగా rectify చేయడానికి డిపార్టుమెంటువారు ప్రయత్నము చేస్తారని మనవిచేస్తున్నాను. R. T. C. buses time ప్రకారం నడవడం లేదని, అది rectify చేయాలని చెప్పారు. రోడ్డు ట్రాన్సపోర్టు ఒక అటానమస్ బాడీ. కాబట్టి day to-day administration లో interfere కావడానికి వీలులేదు. ఎప్పుడయినా ఇటువంటి సూచనలు వస్తే వాటిని R. T. C. వారికి అందచేసి సక్రమముగా బస్సులు నడవటానికి ప్రయత్నము చేస్తామని మనవిచేస్తున్నాను. "Extension leads to legal quibbling" అని ఒక గౌరవ సభ్యులు అన్నారు. అనివార్యమైన పరిస్థితులవల్ల ఈ extension చేయవలసి వచ్చింది కాని మరొక ఉద్దేశము చేత కాదు. "There are three kinds of taxation in Andhra Pradesh" అని చెప్పారు. ఈ మాట సత్యమే. మొట్ట మొదట ఆంధ్ర రాష్ట్రము ఏర్పడినది. తెలంగాణాకలిసి ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. పటాస్కర్ అవార్డువల్ల మద్రాసు రాష్ట్రములోని కొన్ని ప్రాంతాలు మనకువచ్చినవి, కొన్ని ప్రాంతాలు మద్రాసుకు పోయినవి. ఆంధ్రప్రదేశ్‌లో వున్న ప్రజలందరు భావసమైక్యత పొందాలంటే ఒకే మన స్తత్వం కలిగివుండాలి. ఆ ప్రాంతాలు మనలో కలవగానే ఎక్కువ పన్నులు విధించినది అనే మాట రాకుండా ఇటువంటిది చేయవలసి వచ్చింది,

సమన్వయము చేయాలని, వారి మనస్తత్వానికి ఆటకం లేకుండా సాధించాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. Consolidated Act తో ఈ disparities అన్నీ పోతాయని మనవిచేస్తున్నాను. Motor vehicles tax ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కువగా వుందని ఒకరుచెప్పారు. ఎక్కువ వుందా తక్కువవుందా, ఏ విధముగా దీనిని వుంచితే ఆదాయానికి దెబ్బ తగులకుండా development work కు నిరాటంకంగా వుంటుంది అనే విషయాలు consolidated Bill వచ్చినపుడు, select committee కి refer చేసినపుడు చర్చిద్దామని ముఖ్యమంత్రిగారు చెప్పిన దానితో నేనుకూడ ఏకీభవిస్తున్నాను.

సుందరయ్యగారు మాట్లాడుతూNationalised Bus services సక్రమముగా పనిచేయడములేదని చెప్పారు. దీనికి సమాధానము విశ్వేశ్వరరావుగారికి చెప్పినదే. రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ అటోనమస్ బాడి. దానికి చీఫ్ సెక్రటరీగారు చైర్మన్‌గా వున్నారు. Executive Officer వున్నారు. Vice-chairman full time worker గా వున్నారు. కమిటీ వుంది. ఇటువంటి lapses వున్నవని వారికి చెప్పడం జరిగింది. సాధ్యమయినంతవరకు అవి తక్కువ బడతాయని నమ్ముతున్నాను. ఒక హైపొథెటికల్ క్వశ్చన్ (hypothetical question) ను సుందరయ్యగారు తమ ఉపన్యాసములో వేశారు. బాకీవున్న రూపాయలను ఏ విధముగా వసూలు చేయాలని ఆలోచిస్తున్నారని అడిగారు. దానికి ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పారు. Advocate-General తో చెప్పి deposit చేయించడమా? లేక ఏ విధమైన చర్య తీసుకొంటే బాకీవున్న రూపాయలు operators నుంచి వసూలు అవుతాయనేది ఆలోచిస్తున్నామని చెప్పారు. అదే మా డిపార్టుయొక్క view కూడ అని మనవిచేస్తున్నాను. Stay vacate చేస్తారనే ఆశ మాకు వుంది. లేకపోతే revalidation Act చేసుకోవలసి వస్తుందేమో. బాకీలు వసూలు చేసుకోవడానికి అని మనవి చేస్తున్నాను. State Government యొక్క rights మీద Central Government, encroachment చేస్తున్నదని సుందరయ్యగారు చెప్పారు. ఇది encroachnent కాదు. ఆంధ్రప్రదేశ్ కు నాయకత్వము వహిస్తున్న మన ముఖ్యమంత్రిగారు అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులుకూడాను. ఆల్ ఇండియా స్థాయికి చెందినవారు. అటువంటివారు వుండగా encroachments వుండవని మనవిచేస్తున్నాను. ఏమైన adjustments వుంటే అవి మంచివి అనుకొంటే మనము ఒప్పుకోవలసి వస్తుంది. అవి సూచన రూపకముగా వుంటవో, conditions రూపకముగా వుంటవో foresee చేయడానికి వీలులేదు. ఇదివరకు వచ్చిన ఉత్తర్వులుకూడా ఏ విధముగా వున్నవో ఇంకా పరిశీలించలేదు. Consolidated Bill వచ్చినపుడు ఇవి అన్నీ రూపొందించుకొనడానికి ప్రయత్నము చేద్దాము. మిత్రులు మాట్లాడిన విషయాలకు సంబంధించి నేను అర్థం చేసుకొన్నంతవరకూ, నాకు వచ్చిన information మనవి చేశాను. గౌరవ సభ్యులను దీనిని ఆమోదించి first reading pass చేయవలసిందిగా కోరుతున్నాను.

*Mr. Speaker*: The question is:

"That the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Amendment Bill, 1962 be read a first time."

The motion was adopted.

*Mr. Speaker*:— Hon. Sri V. Visweswara Rao has given notice of an amendment that the Bill be circulated for eliciting public opinion.

*Sri P. Sundarayya*:— The motion for second reading is not before the House, Sir.

*Mr. Speuker*:— I will read the relevant rule. It is like this, so far as Motions for eliciting public opinion are concerned:

"After a Bill has been read for the first time the member-in-charge may make one of the following motions in regard to the Bill, namely:—

(*a*) that it be read a second time either at once or on some future day to be then stated; or

(*b*) that it be referred to a Select Committee composed of such members of the Assembly and with instructions to report before such date as may be specified in the motion; or

(*c*) that it be circulated for the purpose of eliciting opinion thereon, within such period as may be specified in the motion."

So, even after it has been read for the first time, a Motion may be made that it be circulated for the purpose of eliciting opinion thereon.

శ్రీ పి. సుందరయ్య:— ఆ rule అట్లాగే వుందనుకోండి. కాని దాని అర్థం ఏమిటంటే:

The member concerned who is responsible for moving that Bill, has to move that Motion, Sir. If hon. Sri V. Visweswara Rao were in charge of the Bill, he would move the Motion certainly after the first reading. The rule is about the 'member in-charge'. But here, a member of the Opposition is moving an amendment that the Bill be circulated for eliciting public opinion. Therefore, the amendment should come only after the Second Reading Motion has been moved.

*Mr. Speaker*:— Yes, I agree with the hon. Leader of the Opposition. Hon. Minister for Transport will move the Motion for Second Reading.

*Sri B.V. Gurumurthy*:— Sir, I beg to move:

"That the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Amendment Bill, 1962 be read a second time".

*Mr. Speaker*:— Motion moved.

(Pause)

*Mr. Speaker*:— Now, Hon. Sri V. Visweswara Rao will move his amendment.

* *Sri V. Visweswara Rao (Mylavaram)*:— I beg to move:

"That the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Amendment Bill, 1962, be circulated for the purpose of eliciting opinion thereon".

*Mr. Speaker*:— Motion moved.

*Sri P. Sundarayya*:— Let discussion take place on the amendment, Sir.

*Mr. Speaker*:— Does the hon. Leader of the Opposition think that discussion is necessary?

* *Sri N. Sanjiva Reddy*:— Yesterday we discussed about the matter, Sir. There is no purpose in having a dissussion on the amendment. If this is accepted, the whole purpose of the Bill will be lost. If the Bill is not passed now the Ordinance also will lapse, because within six weeks we are not meeting again. Why circulate the Bill for public opinion? Therefore, the discussion centered round this point the whole of yesterday. I think it is not good to raise the point again now, because we will not be able to fulfil the purpose with which we have moved this Bill. It is as well that we withdraw the Bill itself.

శ్రీ పి. సుందరయ్య:— సర్క్యులేషన్‌కు పంపించాలా, సెలక్టు కమిటీకి పంపించాలా అనే పాయింట్ మీద discussion జరిగి voting తీసికోవటం వేరే విషయం. అసలు second reading మీద discussion జరుగవలసివుంది.

Before the House there are two things–the Motion by the Government Member that the Bill be read a second-time and the amendment given notice of by Sri Visweswara Rao. Therefore the hon. Members must speak on both the Motion and the amendment.

*Sri V. Visweswara Rao*:— I would like to speak on my amendment, Sir.

అధ్యక్షా, ఈ బిల్లును పాస్ చేసే ముందు మంత్రిగారు కొన్ని విషయాలకు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. మనం దీనిని పాస్ చేసే ముందు ఎలా ఆపరేట్ అవుతుందనేది ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకు తీసుకురాలేదని అడిగితే వారు క్వాంటమ్ ఎలావుండాలి మొదలైన విషయాలను నేషనల్ కౌన్సిలు, ఇక్కడ వున్న డెవలప్‌మెంట్ కౌన్సిలు ఆలోచించాలి అని చెప్పారు. ఆ ఆలోచనలకు ఎంత కాలం పడుతుందని అడుగుతున్నాను. ఇది ప్రధానమైన బిల్లు అయినప్పుడు ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు ముందే తీసుకోవాలి. ఇదివరకు ముఖ్యమంత్రిగా వున్నప్పుడే సంజీవరెడ్డిగారు ఆపరేటర్స్ డబ్బు వసూలు చేస్తున్నారు, అది మనకు రావటంలేదు. అది వసూలు చేయటానికి ఈ బిల్లు తీసుకు వస్తున్నామని చెప్పారు. ఆపరేటర్స్ దగ్గర వున్న డబ్బు ప్రభుత్వానికి రావాలి కనుక బిల్లు పాస్ చేయండి అని ఆనాడు మంత్రిగారు చెప్పారు. కాని ఈ రోజు సంవత్సర కాలం అయినా మునిసిపాలిటీలకు ఎంత ఇవ్వాలి, లోకల్ బోర్డ్సుకు ఎంత ఇవ్వాలి, ప్రభుత్వానికి ఎంత రావాలి అనే

విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోయారు కాబట్టి ఇంకో సంవత్సరం వాయిదా వేయండని అంటున్నారు. ఆనాడు చెప్పిన వాదానికి నేడు చెప్పే వాదం పరస్పర విరుద్ధంగా వున్నది. ఒక నయాపైస పెంచటం వల్ల ప్రభుత్వానికి 60 లక్షల రూపాయలు వస్తుందని ఆనాడు చెప్పారు ఒకటిన్నర నయాపైసలంటే 90 లక్షలు ప్రభుత్వానికి రావలసినది ఆపరేటర్స్ చేతుల్లో వుండిపోతున్నదంటే ఎంత వృథాగా పోతున్నదో ప్రభుత్వం ఆలోచించకుండా వున్నట్లు కన్పిస్తున్నది. ప్రభుత్వం ఇప్పటికే ఎంతో ఆలస్యం చేసిందని చెప్పటానికి ఎలాంటి సందేహము లేదు. వెంటనే ఒక నిర్ణయం చేయాలని నా మొదటికోరిక.

బస్సులను నేషనలైజ్ చేశారు. మొత్తం స్వాధీనం చేసుకొంటామని కృష్ణాజిల్లాలో నోటీసు ఇచ్చిన తరువాత ఎందుకు స్వాధీనం చేసుకోలేదని అడుగుతున్నాను. సిటీ బసెస్‌కు, ప్రైవేటు ఓనర్స్ చేతులలో వున్న బస్‌లకు నోటీసు ఇచ్చిన తరువాత ఎందుకు స్వాధీనం చేసుకోకుండా మానేశారు? ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఆపారా? ఆపటానికి గల కారణాలు ఏమిటి? సిటీ బస్ సర్వీసు వుంది. ఉయ్యూరు-తేలప్రోలు ప్రైవేటు బస్ సర్వీసు వుంది. వీటికి నోటీసు ఇచ్చి కూడా ఎందుకు స్వాధీనం చేసుకోకుండా ఆపివేయవలసి వచ్చిందో చెప్పాలని కోరుతున్నాను.

ఇక మూడవ విషయం, స్వాధీనం చేసుకొన్న బస్సులు వున్నాయి. వాటిని సకాలంలో నడపటానికి ఎందుకు ప్రయత్నం చేయరు? దానిని కార్పొరేషన్‌వారు నిర్వహిస్తుంటే, వారు ఎట్లా నడుపుతున్నారో మేము ఏమి చేయగలమని మంత్రిగారు చెప్పారు. ఏమైనప్పటికీ ఆర్. టి. సి. బస్సులు చాల అధ్వాన్నంగా వున్నాయి. ముఖ్య మంత్రిగారు ఒక్క బెజవాడలోనే ప్రారంభోత్సవం చేశారు. మళ్లీ 8, 9 తేదీలలో బెజవాడ వెడుతున్నట్లు పత్రికలలో చూశాము. వారు అక్కడకు వెళ్లినప్పుడు బస్ స్టాండ్‌కు వెళ్లి పాసెంజర్స్ ఎన్ని అవస్థలు పడుతున్నారో వారే స్వయంగా చూడవలసినదని కోరుతున్నాను. రెండు మూడు గంటలకొలదీ బస్సులు ఆలస్యమైన సంఘటనలు వుంటున్నాయి. బెజవాడ నుండి తిరువూరు, బెజవాడ నుండి జగ్గయ్యపేట, బెజవాడనుండి సూర్యాపేట వెళ్లే ప్యాసెంజర్లు గంటలకొలది పిల్లల్తో కాచుకొని వుంటున్నారు. ఏవో కొన్ని షెడ్స్ వేశారు, వేయలేదని నేను అనటం లేదు. కాని విపరీతంగా ఆలస్యం కావటం వల్ల ప్రజలు అసలు జాతీయత అనేదానినే అసహ్యించుకొనటానికి ప్రభుత్వం చేత నిర్వహింపబడుతున్న సంస్థ అంటేనే ఏవగింపు ఏర్పడటానికి ఇది పునాది వేస్తుందేమోనని నా అభిప్రాయం. దానిని సరిదిద్దటానికి గట్టిగా ప్రయత్నించాలని, అది కార్పొరేషన్ నిర్వహించే సంస్థ కాబట్టి మేము సలహా ఇస్తాం అని చెప్పటంతో తమ బాధ్యత తీరిపోదని మనవి చేస్తున్నాను.

ఇక నాల్గవ విషయము. **Bus routes లో passengers కు amenities,** సదుపాయాలు, sheds సౌకర్యాలు మొదలైనటువంటివి చేయడానికి ప్రభుత్వము పూనుకోవాలని, మైలుకు 1½ నయాపైసా చొప్పున అదే రూపాయకు ప్రభుత్వానికి కొత్తగా ఆదాయము వస్తుందని అనేక పర్యాయాలు చెప్పుతూనే ఉన్నారు. ఈ వేసేటటువంటి 5 నయాపైసాలలో 4 నయాపైసలు ప్రభుత్వ operators కు పోతుందని, ఒక నయాపైసా ప్రభుత్వానికి వస్తుందని చెప్పారు. ఇది గాక కేంద్ర ప్రభుత్వము కూడా పన్ను వేస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో పోల్చి చూచినప్పుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ఎక్కువ పన్ను ఉన్నదని చెప్పుతున్నారు. ఇంత ఎక్కువగా పన్ను ఉన్నప్పటికీ కూడా, goods విషయంలో ఎక్కడైన సరే ఒక amenity చేశారాఅని అడుగుతున్నాను. బెజవాడ-తిరువూరు లైన్‌లోగాని, బెజవాడ-జగ్గయ్యపేట న్‌లైలో గాని, బందరు లైన్‌లో గాని ఈ lines లో ఏలాటి సదుపాయాలు కలుగ జేయలేదు. ఇప్పటికపుడే జాతీయం చేసి మూడు సంవత్సరాలు అయింది. అయినప్పటికీ ఎక్కడైన సరే passengers కు ఏలాంటి సౌకర్యాలు కలుగ జేయలేదు. మరుగు దొడ్ల సౌకర్యాలు లేవు. passengers బస్సులో నుంచి దిగగానే ఎక్కడికి వెళ్లాలో అలాంటి సౌకర్యం ఏమైనా చేశారా అంటే, ఇంతవరకు ఏమి చేయలేదు. ఇవన్నీ చేయకపోగా ఒక ప్రక్కన పన్నులు పెరగడం జరుగుతూ ఉన్నది. ఇంత ఎక్కువగా పన్నులు పెరిగినా, ప్రజలకు సౌకర్యాలు ఏమీలేవంటే, వాటి ఫలితాలు ప్రజలపైన ఏవిధంగా ఉన్నాయో ఆలోచించుకోండని చెప్పుతున్నాను. ఇక ఆఖరు విషయము. చాలా buses సర్వీసులో లేకుండ depots లో ఉంటున్నాయి. వాటికి spare parts లేవంటున్నారు. అసలు spare parts position improve అవుతుందా లేదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. spare parts position improve చేయకపోతె buses అన్నీ కూడా మూలపడిపోయి అసలు వాటి వల్ల వచ్చే ఆదాయం కోరడానికి అవకాశము ఏవిధంగా ఉంటుందని అడుగుతున్నాను. దాని వల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. వీటన్నింటిని కూడా ప్రభుత్వము ఆలోచించవలసిన అవసరమున్నది. ఈ బిల్లు తీసుకువచ్చే ముందు, జాతీయం అయినటువంటి బస్సులు సక్రమంగా నడచేందుకు ప్రభుత్వము ఒక కమిటినైనా వేసి ఆలోచిస్తారని ఈ విషయము వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ పరిస్థితిలో ఒక వైపు private bus operators ఎక్కువ డబ్బు వసూలు చేసుకొంటున్నారు అనే దానికి అవకాశం అగుపడుతుంది. రెండవ వైపు, ప్రభుత్వము నిర్వహించేటటువంటి సంస్థలలో డబ్బు దుబారా కావడం, అవి ప్రజలకు ఉపయోగపడకపోవడం, ప్రజలు ఆ నాటి కానాడు కష్టాలకు గురికావడమే గాని సుఖపడడం లేదు. ప్రజలకు సౌకర్యాలు కలుగకపోగ, డబ్బు మాత్రము వృధా అయిపోతున్నది. ప్రభుత్వ బస్సుల నడక ఎంత అద్వాన్నంగా ఉన్నదో అనే దానికి ఒక ఉదాహరణ చెప్పాలంటె, బెజవాడ నుండి బయలుదేరే private vans ఎన్ని తిరుగుతున్నాయో ఒకసారి ఆలోచించండి. ప్రభుత్వ బస్సులలో పనిచేసే వారికి ఉద్యోగస్థులకు ఎక్కువ జీతాలుగాని బోనసు గాని కావాలంటె ప్రభుత్వము మాటి మాటికి

buses లో నష్టం వస్తుందని చెపుతున్నారు. నిజమే buses ఆ విధంగా నడిస్తే, నష్టము రాక ఏమవుతుంది. ప్రతి రోజు ప్రతి లారీలో కూడా ఎంతోమంది passengers travel చేస్తున్నారు. Vans లో కూడా ఎంతోమంది travel చేస్తున్నారు. ఈ విధంగా ప్రభుత్వ బస్సుల ముందు వెనకల ఎన్ని లారీలు, ఎన్ని vans పోతూ ఉంటాయో చూడండి. అసలు ఆ vans తిరగకపోతే ప్రజలు ప్రయాణం చేయడానికే అవకాశం లేదని నా అభిప్రాయము. Passengers ఒక్కొక్కసారి రోడ్ల మీద బస్సు కొరకు 4, 5 గంటలు కాచుకొని పడగావులు పడి, లారీనో వానో ఏదివస్తె దాంట్లో పోదాము అనే పరిస్థితిలో ఉంటుంది. లేకపోతే, ఆ రోజు అంతా అక్కడే ఉండిపోవలసి యుంటుంది. ప్రభుత్వ బస్సులను నమ్మకొంటె లాభము లేదు అనే నిర్ణయానికి వారు వచ్చి, ఏదివస్తే దాంట్లో వెళ్లుతు ఉంటారు. అందువల్లనే అనేక vans తిరుగుతున్నాయి. ఈ vans మీదను లారీల మీదను passengers పోతున్నారు. ఈ విధంగా చాలా మంది passengers vans లోను, lorries లోను ప్రయాణం చేస్తుఉంటె ప్రభుత్వానికి ఆదాయం ఏవిధంగా లభిస్తుంది? కనుకనే ప్రభుత్వ బస్సుల నుంచి ఆదాయం రాదనే విషయం మనందరికి తెలుసును. ప్రభుత్వమునకు బాధ్యత ఉంది కూడా. ఆలోపాన్ని సరిచేయక పోవడం విచారకరము. ఆనాటి కానాడు అధ్వాన్న పరిస్థితులే వస్తున్నాయి గాని మంచి పరిస్థితులు రావడం లేదు. కనీసం ఇంత ఆదాయం వచ్చేటటు వంటి Services ను జాతీయం చేసిన తరువాత వాటికి సక్రమమైన పద్ధతిలో ఉపయోగించ వలసి యుంటుంది. ఆఖరున ఒక విషయము చెప్పదలచుకొన్నాను. ఈ private వ్యాపారస్థుల వద్ద లక్షల కొలది డబ్బువున్నది. 90 లక్షలు ఉన్నవని వింటున్నాను. High court లో stay వల్ల రెండు సంవత్సరాలుగా అది ఆగిపోయింది. మరి ప్రభుత్వము ఆ విషయం ఏమైన పట్టించు కొంటున్నారా. High Court కు గాని, Supreme Court కు గాని వెళ్లడానికి ప్రయత్నం చేశారా? అసలు Consolidated Bill కొరకు ప్రయత్నం చేయడానికి time దొరికిన ప్రభుత్వానికి High court కు గాని, Supreme court కు గాని వెళ్లడానికి ఆలోచించేందుకు time దొరక లేదా అని ఆశ్చర్యపడు చున్నాను. అందువల్ల బిల్లు చేయడమే కాదు బిల్లు యొక్క ఫలితాలను ప్రజానీకం పొందేటట్లు చూడలని చెప్పతూ విరమిస్తున్నాను.

*శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు (నందిగామ):—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు బిల్లు urgent గా ఇప్పుడే ఎందుకు pass చేయాలో ఆ విషయం చెప్పారు. దాంట్లో రెండవ అభిప్రాయంలేదు. ఎందువల్లనంటె, ఇది చేయకపోతే అసలు బిల్లే లేకుండా పోతుంది. అయితే మనముందు ఉన్నటువంటిది ఒక సమగ్రమైనటువంటి legislation గా లేదనేది సమస్య. బస్సులు nationalise చేసిన తరువాత వచ్చిన పరిస్థితులేమిటి, అనేది కూడ పరిశీలనచేసి ప్రభుత్వము ఒక నిర్ణయానికి వచ్చిందా లేదా అనే విషయంకూడా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. Road Transport Corporation అనేది ఏర్పాటుచేశాము. గత 5 సంవత్సరముల నుంచి, సంజీవరెడ్డిగారు ఈ nationalization ప్రారంభించిన తరువాత,

ముఖ్యమంత్రి పదవిని విరమించి అఖిలభారత అధ్యక్ష పదవిని స్వీకరించినప్పటి నుంచి మొన్న elections జరిగే వరకు ఆ corporation autonomous body, దానిలో మేము జోక్యము కలుగజేసుకోము అనేటటువంటి మాటలు తప్ప ఏమీ వినపడడంలేదు. ఇది autonomous body, దేంట్లో జోక్యము కలుగజేసుకోమంటే శాసనసభకు దానిపైన ఏమి హక్కులేదు అనేటటువంటి ఒక అర్థం స్ఫురిస్తుంది. లేకపోతే మంత్రులకు తీరుబడిలేక దాంట్లో మేము వేలు పెట్టదలచుకోలేదో నాకు అర్థంకావడంలేదు. కాని ఒక విషయం మాత్రం స్పష్టంగాఉన్నది. ప్రభుత్వము యొక్క డబ్బు ఎక్కడెక్కడైతే పోతుందో,దాని మీద అసెంబ్లీకి పూర్తి అధికారము ఉన్నది. ప్రభుత్వము డబ్బు ఒక దమ్మిడి దానిమీద పెట్టినప్పటికి కూడా, అది సరిగా వినియోగింపబడుతున్నదా లేదా అని నిర్ణయించుకొనే అధికారము ప్రభుత్వానికి, శాసనసభకు ఉన్నది. అందువల్ల, ఇది autonomous body, మేము ఏదో సలహాలు ఇస్తూఉంటాము. అక్కడ కూర్చొని ఉన్న Chief Secretary గారో లేక Vice-Chairman గారో, లేక Executive officer గారో, ఈ show అంతా నడుపుతూ ఉంటారు అనేటటువంటి వాదన ఏవిధంగాను సరి అయినది కాదు అనే వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇది సరి అయినటువంటి పద్ధతికాదు. మనము కొన్ని కోట్ల రూపాయలు దాంట్లో ఖర్చుపెట్టినప్పుడు ఎవరినో ఇద్దరు ముగ్గురిని నియమించి, మీరు ఇది చూడండి, మాకు తోచిన సలహాలు మేము ఇస్తూఉంటాము అని చెప్పినట్లయితే, ఆ సంస్థ సక్రమంగా నడవదు. అది చాలా బడ్జెటు కాబోతున్నది, మన రాష్ట్రమంతటా motor transport nationalise చేసినట్లయితే, ఇప్పుడు మనకు revenue మీద ఎంత ఆదాయం వస్తున్నదో దాదాపు అంత ఆదాయము అన్ని కోట్ల రూపాయలు మనకు దానివల్ల వస్తుందేమోననిపిస్తూంది. మన State అంతా nationalise చేస్తే దాదాపు 30, 40 కోట్లు ఆ సంస్థక్రింద ఉంటుంది. ఇంతపెద్ద బడ్జెటు ఉన్నటువంటి దానిని ఏ ఇద్దరి ముగ్గురికో వదలివేసి, ఆ directors, వాళ్లకు తోచినట్లు, వారికి ఇష్టం వచ్చినట్లు చేస్తారంటే, ఇది శాసనసభ తమ కర్తవ్యాన్ని నిర్వహించినట్లు కాదని చెప్పుతున్నాను. ఇది autonomous body అయినప్పటికీ కూడా ఊరికే functioning సౌలభ్యకోసం పెట్టుకొన్నదే తప్ప, it is directly subordinate to the Legislature. అందువల్ల మంత్రిగారు ఇదేదో autonomous body, మేము ఏదో సలహాలు మాత్రం ఇస్తుఉంటాము అని చెప్పేదికాకుండా, తప్పకుండా దానిపైన మాకు హక్కుఉన్నది, వెనువెంటనే దీనిని విచారణ చేయించి, వారు ఇష్టంవచ్చినట్లు చేయనివ్వకుండా దానిని సక్రమముగా నడిపిస్తాము అనేటటువంటి assurance శాసనసభకు ఇవ్వవలసిన అవసరమున్నది. ఇక Road Transport Corporationలో ఈనాడు జరుగుతూఉండేటటువంటి పద్ధతి గురించి మిత్రులు విశ్వేశ్వరరావు గారు చెప్పారు. సంజీవరెడ్డిగారు దీనిని nationalise చేసినపుడు మేము చాల సంతోషించాము, బలపరచాము. Private operators ముఖ్యంగా కాంగ్రెస్ M. L. As ఇది పనికిరాదు అని చెప్పినప్పటికినీ దానిని వ్యతిరేకించినప్పటికినీ, తప్పకుండా ఇది జరిగితీరవలసిందే ముఖ్యంగా మన రాష్ట్రము పురోగమించ

డానికి తీసుకోవలసిన చర్యలలో ఇది ఒకటి అని ఆ నాడు దీనిని సమర్థించాము. కాని ఈ నాడు దీనిని గురించి ప్రజల దగ్గర చెప్పుకోవడం చాల కష్టంగా ఉన్నది. ఇది నిర్వహింపబడుతున్న పద్ధతి సక్రమంగా, సంతృప్తికరంగా లేదు. Buses operation విషయం చూచినప్పటికినీ, amenities విషయం చూచినప్పటికినీ, conductors మొదలగునవి జీతాలు విషయం చూచినప్పటికినీ, ఏ angle లో చూచుకొన్నప్పటికినీ, తీవ్రమైనటువంటి అసంతృప్తి మనము ఈ రోజున చూస్తున్నాము. ఇందాక కృష్ణా జిల్లాలో ఉన్నటువంటి routes విషయం చెప్పారు. Spare parts లేకపోవడం వల్ల అయితేనేమి, ఆ department లో ఉండేటటువంటి inefficiency వల్ల అయితేనేమి, buses cancel చేయడం జరుగుతూ ఉంది. బెజవాడ నుంచి జగ్గయ్యపేటకు 8, 9 బస్సులు ఉంటే, కొన్ని కొన్ని రోజులలో మూడుకంటె ఎక్కువ నడవడంలేదు. ఇంత అధ్వాన్న పరిస్థితులలో ఈ R. T. C. నడుస్తూ ఉంది. అందువల్ల దీనిని ఎవరైనా సరే చూచి సంతోషించే పరిస్థితులేవు. ఈనాడు ఈ R. T. C. ని బలపరచడమంటే, చాలా చిక్కుతో కూడినటు వంటి విషయంగా ఉన్నది అనే విషయం ముఖ్యంగా మంత్రివర్గం దృష్టికి తీసుకొని వస్తున్నాను. దీనికి ఈనాడు ప్రభుత్వము సమాధానము చెప్పుకొనలేక పోవడమే గాక, దీనిని బలపరచినటువంటి మేము కూడా ప్రజలకు సమాధానము చెప్పుకోలేని స్థితిలో ఉన్నామనేది ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

*(Smt. Roda Mistry in the Chair)*

మన మిత్రులు స్వతంత్ర పార్టీవారు అనుకొంటున్నారు. మేము చెప్పుట లేదా, జాతీయం చేయుట పనికిరాదని- అయితే వారు చెబుతున్నదానిని బలపరచేటట్లుగా మన ప్రభుత్వం నిర్వహిస్తోంది. Efficiency ని ఎక్కువచేసి, కరప్షన్ తొలగించటానికి మంచి ఆఫీసర్సును వేసి నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. R. T. C. కి చీఫ్ సెక్రెటరిని ఛైర్‌మన్‌గా పెట్టారు. మొత్తంమీద స్టేటు పరిపాలనను నిర్వహించవలసిన వారిని తీసుకువెళ్లి R. T. C. కి ఛైర్‌మన్‌గా వేస్తే ప్రత్యేకించి ఆ సంస్థకు ఎక్కువ కాలం వినియోగించలేరు. Full time వినియోగించగలిగిన వారిని వేస్తే ఎక్కువ జోక్యం కలిగించుకొని బాధ్యతతో ఆ పనులు నిర్వహించగలరు. చీఫ్ సెక్రెటరీని వేసి, వారు ఒక ఆభరణంలో ఆ సంస్థకు ఉంటే చాలదు. బస్సులు జాతీయం చేసిన తరువాత పోలీసువారితో కొన్ని చిక్కులు వస్తున్నవి. బస్సులను ఆపి over-loading చేసినారని కండక్టర్సుకు రూ. 25, 30 జరిమానాలు విధిస్తున్నారు. అసలే ప్యాసింజర్సుకు బస్సులు దొరుకుటలేదు. కావలసిన బస్సులు తగినన్ని వేసినప్పుడు over-loading కు అవసరం ఉండదు. ఇప్పుడున్న పరిస్థితులలో సరిగా బస్సులు దొరకనప్పుడు over-loading చేస్తున్నారని కండక్టరు, డ్రైవరుమీద కేలుసు పెట్టితే వారు జరిమానాలకు గురిఅవుతున్నారు. ఆ జరిమానాలు వారి జీతాలలోనుంచే కట్టుకోవాలిగాని తమకు బాధ్యత లేదని డిపార్టుమెంటువారు చెబుతున్నారు. ఆ ప్యాసింజర్సయినా ఎక్కువ మంది ఎక్కి మైళ్ల తరబడి 40, 50, మైళ్లు నిలుచొని

టకు కాదు, ఒకటి రెండు స్టేజీలవరకు నిల్చుంటే సరిపోతుంది. ఆ బస్సులు పెద్దవి కూడ. ఎక్కువ load లాగే H. P. గల ఇంజను గలిగినటువంటివి. అలాంటప్పుడు over-load చేస్తున్నారని కండక్టర్సుమీద కేసులు పెట్టుట న్యాయం కాదు. పోలీసు డిపార్టుమెంటువారు జాతీయం చేయబడిన బస్ సర్వీసు జోలికి రాకుండ చేయాలి. కొత్తగా బస్సులను ఎక్కువ చేయాలంటే ట్రాన్స్‌పోర్టు కమిషనర్ పర్మిషన్ కావాలి. పోలీసు డిపార్టుమెంటు ఒప్పుకోవాలి. దానికి దీనికి లంకె ఉన్నది. జాతీయం చేసినప్పుడు ఒకటి రెండు బస్సులు ఎక్కువ చేయాలంటే కార్పొరేషన్‌ను అవకాశంలేదు, రూట్సు పెంచటానికి అధికారం లేదు. అందువల్ల జాతీయం చేయబడిన బస్సులపైన పోలీసు జోక్యం చేసుకోకుండ చూడాలి. ప్రైవేటు వెహికిల్స్ అయితే ఏదో పావలో, అర్థో యిచ్చి, నిర్వహిస్తుంటారు. R. T. C. బస్సుల కండక్టర్సు ఇవ్వలేరు. వారిమీద కేసులు పెట్టకుండ చూడాలి. ఒక్కొక్కప్పుడు లారీమీద పోవలసివస్తుందని విశ్వేశ్వర రావుగారు చెప్పారు. సాధారణంగా జగ్గయ్యపేటనుంచి బెజవాడకు పోవాలంటే బస్‌కోసం చాలసేపు ఎదురుచూడవలసి వుంటుంది. హైదరాబాదుకు రావటం తేలిక గాని బెజవాడకు పోవాలంటే చాలా కష్టముగా ఉంటుంది. ఇవాళ బెజవాడకు వెళ్లాలనుకుంటే, నిన్ననే ప్రోగ్రాం వేసుకొని బయలుదేరవలసి వస్తోంది. అంత చక్కగా జాతీయం చేయబడిన సర్వీసు ఉంది. కొన్ని చోట్ల రోడ్లు బాగుండ లేదని రూట్సు తీసుకొనికూడ ఆపివేస్తున్నారు. బెజవాడ నుండి పెదవరం తీసుకొన్నారు. ఆ బస్సు మధ్యన జుజ్జూరు వరకు పోతుంది. అక్కడనుంచి రోడ్డు బాగుండలేదని వెనక్కు తిరిగుతుంది. కాని ప్రైవేటు ఆపరేటర్సు పోతుంటారు. లారీలు విపరీతంగా ఆ రూటులో తిరుగుతుంటాయి. ఎక్కడైనా రోడ్డు సరిగా లేనిచోట ఒకరిద్దరు కూలీలను పెట్టి ఒక్కరోజులో బాగుచేయించ వచ్చును. ఈ విషయం అనేక తడవలు నేను represent చేశాను. అక్కడ, మధ్యన జుజ్జూరు వరకుపోయి యింకొక అయిదారు మైళ్లు పోకుండా ఉంటే యిబ్బందిగా ఉన్నది. అసలు ఆ బస్ స్టేజివరకు ప్రయాణీకులు రావటమే అయిదారు మైళ్లనుంచి వస్తారు. అందువలన R. T. C. అక్కడనడపటం చేతకాకపోతే ప్రైవేటు సెక్టర్‌కు వదిలివేయ కూడదా? అక్కడ మట్టిరోడ్డు ఉందని ప్రైవేటుసెక్టరుకు యిస్తే బాగుంటుంది కదా! జాతీయంచేసినప్పుడు ఆరూట్సుమీద ఖచ్చితంగా నడపాలి. ప్యాసింజర్సును యిబ్బందులు పెట్టకూడదు అనే ధ్యేయం లేకుండా ఉంది. తరువాత, చిన్న రోడ్సుమీద పెద్ద పెద్ద బస్సులను వేస్తారు. చిన్నరోడ్సుమీద చిన్న బస్సులను వేయాలనే ఆలోచన R. T. C. కి తట్టదు. ఆ చిన్న రోడ్లమీద కూడ పెద్ద బస్సులనే నడుపుతారు. అవసరాన్నిబట్టి మార్చరు. ప్రజలను నానా యిబ్బందులకు గురిచేస్తుంది. జాతీయం చేయుట ఎంత మంచి విధానమైనా ప్రజల వ్యతిరేకతకు దారి తీస్తుంది. R. T. C. నిర్వహణ పద్ధతి యిందుకు దారితీస్తుంది.

బస్ కండక్టర్సు ఉన్నారు, వారిలో కరప్షన్ పట్టుకోవాలని కొందరిని వేశారు. అనంతరామన్ కమిటీ 80 % కరప్షన్ ఉందని అన్నారు. అంత

విపరీతంగా లేదు. నేను చూస్తే 3% కూడ లేకుండ ఉన్నది. దీనికోసం staffను విపరీతంగా పెంచటం జరిగింది కాని, లంచం యిచ్చిన వారిని పట్టుకోరు. లంచం యివ్వని వారిని పట్టుకొనటం జరుగుతోంది. తప్పు లేకపోయినా పట్టుకొంటు న్నారని కండక్టర్సు గోలపెడుతున్నారు. వాళ్లకు సర్వీసు కాండక్ట్ రూల్సు ఏమీ లేవు. వెంటనే dismissal అంటారు. కండక్టర్సు యాంగిల్ నుంచి చూసినా, ప్యాసెంజర్సు యాంగిల్ నుంచి చూసినా, ఏయాంగిల్ నుంచి చూసినా, చెప్పినా nationalisation sector సంతృప్తికరంగా లేదని స్పష్టంగా కనబడుతోంది.

R. T. C. బస్ రేట్సుకూడ ఎక్కువగా ఉన్నాయి. బెజవాడ నుంచి తిరుపతికి దేవస్థానం బస్సులు చక్కగా తక్కువ రేటుకు తీసుకపోతున్నాయి. మద్రాసులోకూడ మనకంటె తక్కువ రేట్సుతో ఎక్కువ సౌకర్యాలతో punctual గా నడిపించగలుగుతున్నారు. ఆ విధంగా మనవారు చేయలేక పోతున్నారు. ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించి పరిశీలించాలి. ఇది autonomous body అని తప్పించుకుంటే ప్రయోజనం శూన్యంగా ఉంటుంది. ఇది అసంతృప్తికి దారి తీస్తోంది.

ఈ రోజున R. T. C. ని యింకా decentralise చేయాలి. జోనల్స్‌గా చేసినప్పుడు యింకా ఎక్కువ అధికారాలు అక్కడ ఉన్నవారికి యివ్వాలి. డివిజనల్ కంట్రోలర్సు ఉన్నారు. వీరు spare parts కొనుటకు అధికారం లేదు. ఈ మధ్యన కొద్ది అమౌంటు వరకు యిచ్చారు. ఏది కావాలన్నా ఇక్కడనుంచి పంపాలంటే transport దండుగ, delay అవుతోంది. ఇక్కడ Head ను nominal గా చేసి ఎక్కువ అధికారాలు అక్కడ డివిజనల్ కంట్రోలర్సుకు యివ్వాలి. లేక పోతే యీ పద్ధతులను మెరుగు పరచటానికి వీలుండదు. ఎక్కువ కరప్షను encourage చేయటం జరుగుతోంది. పెద్ద పెద్ద ఆఫీసర్సుకు సంబంధించి కరప్షన్ నోటీసుకు, వచ్చినప్పుడు వారిని punish చేయుట లేదు. కృష్ణా జిల్లాకు సంబంధించి కొన్ని కేసులు సాదృష్టికి వచ్చినవి. పెద్ద పెద్ద ఆఫీసర్సును హెడ్డాఫీసు వారు రక్షించటం జరుగుతోంది గాని, punish చేయటం లేదు. కండక్టర్ మీద గనక వస్తే డిస్మిస్ చేయటం జరుగుతోంది. ఇట్లాంటి వన్నీ check చేయవలసిన అవసరం ఉన్నదని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. ఈ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపాలని మిత్రులు సూచించారు. ఈ విషయాలన్నీ పరిశీలించాల్సిన అవసరం ఉన్నదని మంత్రి గారి దృష్టికి తెస్తూ సెలవు తీసుకొంటున్నాను.

* శ్రీ వి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) :— అధ్యక్షా, గవర్నమెంట్ బస్సుర్యూట్స్ నేషనలైజ్ చేసినతర్వాత, ట్రాన్స్‌పోర్ట్ నిర్వహణ ఎలాజరుగుతున్నదో, చాలామంది గౌరవసభ్యులు చెప్పినారు. ఈ నేషనలైజేషన్ ఎక్కడ చేసినా, ఇనెఫిషియన్సీ ఎక్కువ అవుతున్నట్లు సర్వేసర్వత్రా కనుబడుతున్నది. ఈ నేషనలైజేషన్ ఆఫ్ బస్‌సర్వీసువల్ల ప్రతిస్టేటులోను ఇట్లాగే జరుగుతున్నది. గౌరవసభ్యులు ఎంత విమర్శచేసినా, ప్రభుత్వం యీ ఇనెఫిషియన్సీ తీసివేయ

టానికి వీల్లేకుండా పోతున్నది. స్వతంత్రపార్టీ తరఫున ఒక సూచన నేను ప్రభుత్వానికి చేయదలచుకొన్నాను. గవర్నమెంట్ కార్పొరేషన్ మొనాపలైజ్ చేయకుండా, ఆ రూట్స్‌లో బస్సులు నడపటానికి ప్రయివేట్ బస్సు ఓనర్స్‌కు కూడ అవకాశంఇచ్చి, ప్రయివేట్ ఓనర్స్‌తో కాంపిటీషన్ పెట్టుకొంటే, సక్రమంగా నడుస్తుందేమో ఒక పరిశోధన చేయాలని గవర్నమెంట్‌ను కోరుతున్నాను. ఒక రూట్‌లో మూడు నాలుగు గవర్నమెంట్ బస్సుల్ను నడపటంతోపాటు మూడు, నాలుగు బస్సులు ప్రయివేట్ ఓనర్స్‌కు కూడ ఇస్తే అప్పుడు కాంపిటీషన్ ఉంటుంది. అప్పుడు కార్పొరేషన్ నిర్లక్ష్యం చేయటానికి వీలుండదు. చాలా ఎఫిషియంట్‌గా పనిచేయటానికి అవకాశం ఉంటుంది. ప్రయివేట్ బస్సుఓనర్స్ చాలా ఎఫిషియంట్‌గా, తక్కువ చార్జెస్‌తో బస్సులు నడుపుతున్నప్పుడు, గవర్నమెంట్ తన ఇష్టం వచ్చినట్లు బస్సులు నడపటానికి వీలుండదు. వ్యక్తులు మొనాపలీచేసినా, గవర్నమెంట్ మొనాపలీచేసినా — అసలు యీ మొనాపలీలో ఉన్న దుర్గుణం ఏమిటంటే—ప్రజలను నిర్లక్ష్యం చేయటం జరుగుతుంది; ప్రజల కష్టాలను తీర్చటానికి పూనుకోక పోవటం జరుగుతుంది. కనుకు మొనాపలీఉన్నది; తమను కదలించేవారు లేరు అనుకొన్నప్పుడు—ప్రయివేట్ ఓనర్స్‌ను కదపటానికి గవర్నమెంట్‌కు అధికారం ఉన్నది. కాని గవర్నమెంట్‌యే తనకు మొనాపలీఉన్నది, తనను కదలించేవారు లేరు అనుకొన్నప్పుడు—దానిని కదపటము చాలా కష్టము. అందుకు చాలా హెచ్చు ఆందోళన అవసరము. ఒక్కొక్కప్పుడు ఫయిట్ కూడ అవసరంకావచ్చు. కాబట్టి ఇందులో కాంపిటీషన్‌కు అవకాశం కల్పిస్తే, కార్పొరేషన్‌కూడ సక్రమంగా ట్రాన్స్‌పోర్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రజలకు సౌకర్యాలు కలుగుతాయి. లేబరర్స్‌కు కూడ సౌకర్యాలు కలుగుతాయి. ప్రయివేట్ ఓనర్స్‌కూడ తమ లేబరర్స్‌కు హెచ్చు జీతాలు ఇవ్వటానికి వీలుంటుంది. కాబట్టి ప్రభుత్వం తీసుకొన్నరూట్స్‌లో ప్రయివేట్ బస్సు ఓనర్స్‌కుకూడ బస్సులు నడుపుకోటానికి అనుమతిఇస్తే, కాంపిటీషన్ ఏర్పడి బస్సులు సక్రమంగా నడిచి, ట్రాన్స్‌పోర్ట్ వ్యవహారాలు చాలా ఎఫిషియంట్‌గా నిర్వహించబడటమేగాక, ప్రజలకు లేబరర్స్‌కు కూడ సౌకర్యాలు కలగటానికి వీలుంటుంది. ప్రభుత్వం ఒక ఎక్స్‌పెరిమెంట్‌గా యీ పద్ధతిని ఒక జిల్లాలో అయినా ప్రవేశపెట్టాలని నేను కోరుతున్నాను. నేషనలైజ్డ్ బస్సురూట్స్‌లో ప్రజలు పడుతున్న కష్టాలుగురించి, వారికి కావలసిన సౌకర్యాలుగురించి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పారు. ప్రభుత్వం పాసింజర్స్‌నుండి కోటి రూపాయలు వసూలు చేస్తున్నారు. నేషనలైజ్డ్ బస్సురూట్స్ ఉన్నచోట్లనుండేకాదు; ప్రయివేట్ బస్సుఓనర్స్ నడుపుతున్న బస్సురూట్స్‌లో గూడ పాసింజర్స్‌నుండి కోటి రూపాయలు వసూలుచేస్తున్నారు. కాని పాసింజర్స్‌కు కావలసిన సౌకర్యాలు కలుగజేయటంలేదు. మే నెలవస్తోంది. వంక ఎండలు ఎక్కువవుతాయి. రోడ్లప్రక్క పెద్దపెద్ద వృక్షాలు ఉండటానికి ఇది అశోకుని పరిపాలన కాదు. రోడ్లప్రక్క పెద్దపెద్ద వృక్షాలులేవు. ఈ ప్రభుత్వం ఇచ్చినతర్వాత, ఆ చెట్లన్నీ కొట్టివేస్తున్నారు. రైతులు, ఆడవారు, చిన్నపిల్లలు బస్సులకోసం ఎండలో నిలబడవలసివస్తోంది. కొందరికి వడదెబ్బకూడ తగలటం

సంభవిస్తున్నది. కాబట్టి ప్రభుత్వం అక్కడ షెడ్స్ ఏర్పాటుచేయ పోతే పాసింజర్స్‌కు కష్టంగా ఉంటుంది. ఎవరిదగ్గరనుండి పన్నులు వసూలుచేస్తున్నారో వారికి సౌకర్యాలు కలుగజేయాలని కోరుతున్నాను ప్రభుత్వం తీసుకొన్న రూట్స్‌లోనే కాకుండా, అన్ని రూట్స్‌లోకూడ పాసింజర్స్‌కు సౌకర్యాలు కలిగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, నేను విరమిస్తున్నాను.

*శ్రీ జి. చినవెంకన్న (పెనుకొండ):— ప్రభుత్వం బస్సురూట్స్ జాతీయం చేసినందువల్ల, అక్కడి ప్రజలకు చాలా ఇబ్బందులేర్పడటమేగాక, ప్రభుత్వానికి కూడ చాలా నష్టంవస్తున్నదని, పదేపదే చెబుతుండటమువలన,—నేషనలైజేషన్ వల్ల హెచ్చు ప్రయోజనాలు ఉన్నప్పటికీ, సదుద్దేశంతో జాతీయం చేయబడుతున్నప్పటికీ—జాతీయం చేయటం మంచిదికాదనే భావం ప్రజలలో తీసుకువచ్చే దానికి అవకాశం ఏర్పడుతున్నది. అందుకు ప్రభుత్వంకూడ కొంత కారణం అవుతున్నది. ప్రభుత్వం ఒకవైపున జాతీయం చేయాలని చెబుతూనే, మరొకవైపున జాతీయంచేయటంవల్ల నష్టంచూపిస్తూ, జాతీయంచేయటం మంచిదికాదు, అది తీసివేయటం మంచిదనే భావం ప్రజలలో కలిగిస్తున్నది. ప్రయివేట్ ఓనర్స్‌నడిపే బస్సులు కండెమ్డ్ స్థితిలో ఉన్నవి. బ్రేక్ ఇన్స్‌పెక్టర్స్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇస్తున్నప్పటికీ, అవి సరైన కండిషన్‌లో ఉంటున్నవని మనం చెప్పగలమా? ఆ బస్సులలో ప్రయాణంచేసే ప్రయాణీకులకు ఎంత సౌకర్యంగా ఉన్నది? అనంతపురంజిల్లాలో బస్సులు నడుపుతుంటే, స్టీరింగ్ వీల్స్ చేతుల్లోకి వస్తున్నవి. ఎక్కడ చూసినా, యాక్సిడెంట్సే జరుగుతున్నవి. అరచేతిలో ప్రాణాలుపెట్టుకొని, ప్రయాణీకులు ప్రయాణం చేయవలసిన స్థితిలో ఆ బస్సులు ఉన్నవి. ప్రయివేట్ బస్సు ఓనర్స్, బ్రేక్ ఇన్స్‌పెక్టర్స్‌కు, ఆర్. టి. ఓ లకు లంచాలు ఇచ్చి, ఎటువంటి బస్సునైనా రన్‌చేస్తూంటే—వాళ్లకు లాభాలు రాక నష్టాలు ఎందుకు వస్తాయి? ప్రమాదాలు ఏర్పడి ప్రజలు చచ్చినా, ప్రయివేటు బస్సుఓనర్స్ ఆ బస్సులే నడుపుతారు. బ్రేక్ ఇన్స్‌పెక్టర్స్ ఎవరిక్రింద ఉన్నారు? బస్సు ఓనర్స్‌క్రింద ఉన్నారా? ప్రభుత్వంక్రింద ఉన్నారా? అని నేను ప్రశ్నిస్తున్నాను. బ్రేక్ ఇన్స్‌పెక్టర్స్‌కు, ఆర్. టి. ఓలకు లంచంఇస్తూ, ప్రయివేట్ బస్సుఓనర్స్ అక్కడ బస్సులు రన్ చేస్తున్నారు. జాతీయంచేసిన బస్సురూట్స్‌లో గవర్నమెంట్ బస్సుల్లో ఏకించిత్ తప్పుఉన్నా, వాటిని ఆపివేయటం, డ్రయివర్, కండక్టర్స్‌పై చర్యలు తీసుకోవటం జరుగుతున్నది.

*(Mr. Speaker in the Chair)*

జాతీయంచేసిన బస్సుల మాదిరిగానే బస్ యజమానులు నడుతుపూవుండే బస్సులుసరైన **condition** లోనే ఉన్నాయా, లేదా, సక్రమంగా నడుస్తున్నాయా, లేదా, సకాలంలో నడుస్తున్నాయా లేదా అని ప్రభుత్వం అజమాయిషీ చేయించి, **Brake Inspectors** చేత **fitness certificate** యిప్పించినట్లయితే అవన్నీ పనికి మాలినవని **condemn** చేయవలసివస్తుంది. అలా **condemn** చేసినట్లయితే ప్రభుత్వ బస్సులకు వచ్చే ఆదాయంతో సరిసమానంగా జాతీయం చేయకున్న

బస్ ఓనర్లకు కూడ ఆదాయం వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. అలా చేయకుండా అన్ని సదుపాయములు జాతీయం చేయకున్న బస్ ఓనరులకు కలుగజేస్తూ, జాతీయంచేసిన బస్సులకు ప్రభుత్వం యిబ్బందులు కలుగజేస్తూ ఉంటే జాతీయంచేస్తే ప్రజలకు లాభంవస్తుంది. ప్రజల ఆదాయం పొందుతారు అనే భావన ప్రజలలో లేకుండాపోతుంది. అనంతపురం - బళ్ళారి, బళ్లారి - కళ్యాణ దుర్గం పోయే బస్సులలో ఎక్కితే ప్రాణాలు ఉంటాయా, లేదా అనే భయం వేస్తుంది. సక్రమంగా చేరుతామా లేదా అనే అనుమానం వస్తుంది. బస్ ఓనర్స్ యిటువంటి బస్సులు 100 కి 80 run చేస్తూ చార్జీలు ఎక్కువగా వసూలుచేస్తూ ఉండేటప్పుడు జాతీయంచేసిన బస్సులకంటె తక్కువ ఆదాయం ఎలా వస్తుంది ? Bus owners నడుపుతూఉండే బస్సులు కండిషన్‌లో ఉన్నాయో, లేదో చూసి, condition లో లేకుండాపోయేటట్లయితే వెంటనే condemn చేయించినట్లయితే వాళ్లు యింత ఆదాయం పొందడానికి వీలులేదు. ఇటువంటి పరిస్థితులలో బస్ ఓనర్స్ నడుపుతూఉండే దానికంటె జాతీయంచేస్తే నష్టం వస్తుందని ప్రచారం చేసుకొనేదానికి అవకాశం వస్తుంది. Condition లో లేనటువంటి బస్సులకు Brake Inspectors, R.T.O లు విపరీతంగా లంచాలు తీసుకుంటూ fitness certificates యివ్వడంవల్ల యింత ఎక్కువ ఆదాయం వస్తున్నది. బస్ ఓనర్స్ బ్రహ్మాండమైన overloads వేస్తున్నారు. Nationalise చేసిన బస్సులలో ఒక్క passengers ను ఎక్కించుకోవాలంటే చట్టం ఒప్పుకోదు. చట్టం ప్రకారం నడపవలసిన అవసరం వస్తున్నది కాబట్టి Bus owners కూడ overload వేయడానికి వీలులేని పరిస్థితులు తీసుకువచ్చి ఈ కండిషన్లన్నీ సక్రమంగా అమలుపరిస్తేగాని జాతీయం చేసినందువల్ల లాభం ఉండదు. కనుక ప్రభుత్వం ఈ Brake Inspectors, R. T. O. లు ఈ కమిటీలలో ఉండే విధానాలు వీటన్నిటినీ సరైన పద్ధతిలోకి మార్చకుండాపోతే, లంచగొండితనం నిర్మూలించలేకుండాపోతే బస్ ఓనర్స్ మేము ఎక్కువ ఆదాయం తెస్తున్నాం జాతీయం చేసుకుంటే, నష్టం వస్తున్నది కాబట్టి ప్రభుత్వం చేస్తున్నది తప్పు అని ప్రజలలో ప్రచారం తీసుకువచ్చేదానికి అవకాశాలు ఉంటాయి. కాబట్టి Brake Inspectors, R.T.O. లు తీసుకొనే లంచగొండి విధానాన్ని వెంటనే ఆపడానికి ప్రయత్నంచేసి, condition లేని బస్సులన్నీ వెంటనే తనిఖీచేయించి condemn చేసి ప్రయాణీకులకు సౌకర్యాలు కలుగచేసి, ప్రాణ నష్టాలు కలుగకుండా చేయవలెనని ప్రభుత్వానికి మనవిచేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

* శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య:—అధ్యక్షా, Bus transport మీద డబ్బు వసూలు చేసే విషయం బాగా ఆలోచిస్తున్నాము గాని వాటి నిర్వహణ విషయంలో మాత్రం ప్రభుత్వానికి ఏమి శ్రద్ధ లేదు. డబ్బు ఎంతవరకు వస్తుందనేదే సమస్య, Nationalisation of Transport చేసినప్పుడు, యిది చాలా అధ్వాన్నంగా ఉన్నది కనుక యిది మార్పు చేస్తే బాగా ఉంటుందని కొందరు తెలవిచ్చారు. పల్లెటూళ్ళకు పోతే అప్పుడప్పుడు అడుగుతూ ఉంటారు,

కాంగ్రెసు రాజ్యం వచ్చింది అంతా తప్పులే వస్తున్నాయి. స్వరాజ్యం వచ్చింది. అధ్వాన్నంగా ఉన్నది. ఇంగ్లీషువాళ్ళను తెచ్చుకుంటే బాగా ఉంటుంది అంటున్నారు. దానికి మనం ఎవ్వరమూ ఎన్నడూ అంగీకరించము. ఇంగ్లీషు వాళ్ళను మళ్లా రానియ్యము. కాంగ్రెసు రాజ్యం గాని, మరే రాజ్యం గాని Democracy లో తప్పును దిద్దుకోడానికి ప్రయత్నిస్తాము తప్పితే మళ్ళీ ఇంగ్లీషు వాళ్లను India లోకి అడుగు పెట్టనివ్వకుండా ఉండడానికి ప్రతి ఒక్కడు ఆఖరి నిముషం వరకు తన ప్రాణాన్ని అర్పిస్తాడు. Nationalisation of Transport పథకము ఉన్నవాటిల్లోకల్లా ఉన్నతమైనటువంటిది. దానిని అమలు జరపడం కోసం మనం ప్రయత్నం చేయాలి. Inefficient Administration ఉండడంవల్ల యిది ఈ విధంగా జరుగుతోంది. బంధుప్రీతి ఉండడంవల్ల, లంచగొండితనం విపరీతంగా ఉండడంవల్ల ఈ విధంగా జరుగుతున్నది. వాటిని అరికట్టడానికి ప్రయత్నించాల్సిన అవసరంఉన్నది. Nationalisation of Transport విషయంలో అవి autonomous bodies అనే వంకతో తప్పించుకోడానికి ప్రయత్నంచేస్తున్నారు. ఈ యిబ్బంది వస్తుందని మాకు మొట్టమొదటే తెలుసు. ఎప్పుడైతే కేంద్ర ప్రభుత్వం Autonomous Corporation పెట్టమన్నారో అప్పుడే యిది చాల ప్రమాదస్థితికి తీసుకువస్తుంది; డబ్బు యివ్వడం తప్పితే దీనిమీద పెత్తనం లేనటువంటి నిస్సహాయస్థితిలో ప్రభుత్వం ఉండాల్సి వస్తుంది అనుకున్నాము. అయితే మాటలలో మాత్రం నిస్సహాయస్థితిలో ఉన్నదిగాని ఏ చిన్న మార్పు చేయాలన్నా, ఏ అధికారిని మార్చాలన్నా, ఎవరిని dismiss చేయాలన్నా, ఏది చేయాలన్నా నోటితోటి లేకపోతే కాగితంతోటి పూర్తిగా interference జరుగుతూనే ఉన్నది. దానికి ఎక్కడా చిక్కు రాలేదు. ఇట్లాంటి ఉదాహరణలు కుప్పలు కుప్పలుగా Estimates Committee Report లో చూపించి ఉన్నాము. Madras Government "మేము Nationalisation of Transport ను Corporation ద్వారా అమలు జరపము. Departmental గానే అమలు జరుపుతాము" అని ఖచ్చితంగా చెప్పింది. అందుచేత వాళ్ళు Transport ను Departmental గానే అమలు జరుపుతున్నారు. అయితే వాళ్లు Madras City మాత్రమే తీసుకున్నారు. అయితే ఉన్నంతవరకు efficient గా నడుస్తున్నదనే గౌరవం వాళ్ళకు ఉన్నది. Nationalisation of Transport చేసినప్పటినుంచి drivers అందరిని తీసుకుంటు న్నారు. క్రొత్త పద్ధతి ఒకటి పెట్టినారు. నిన్న వెళ్లిన driver యివ్వాళ వెళ్ళ కూడదు. Driver ను Conductor ను యిద్దరిని route తెలియనివాళ్ళనుపంపిస్తారు. వాళ్ళకు ఎక్కడ బండి ఆపాలో తెలియదు. ఏ line కు ఏ road వెడుతుందో తెలియదు. ఏ cross రోడ్డువస్తే, ఆరోడ్డున పడిపోతూఉంటాడు. ఒక్కొక్కసారి దారితప్పి పోతూఉంటే, మా ఊరు యిటుకాదు, అటు ఉన్నదని Passengers చెపుతూఉంటే- మీరు అట్లాగే చెపుతూనే ఉంటారని వాళ్ళు చెప్పినది ఒప్పుకో కుండా 25 మైళ్ళు, 30 మైళ్ళు పోయి మళ్ళీ వెనక్కు వచ్చినవికూడ ఉన్నాయి. నాగార్జునసాగర్ డీలక్సు express గుంటూరు పోయేది దారితప్పి నల్లగొండ దారి పట్టింది కొన్నాళ్ళు మార్చడం మంచిదేగాని ఒక్కడికైనా continuity లేకపోతే

ఎట్లా నడుస్తుంది? Route తెలిసిన వాడిని పంపకుండా క్రొత్తవాళ్ళను పంపిస్తారు. Conductor డబ్బు లెక్క చూసుకుంటూ ఉంటాడు. వాడికి తెలియదు. అందులో సరాసరి టిక్కెట్ యివ్వడానికి వీలులేదు. Support ticket ఉండాలి. అది checking కు పనికి వస్తుంది.

ఆ support ticket యిచ్చేస్తే యింక అతనిని అడగడానికి ఉండదు. అటువంటి స్థితిలో ఉన్నది. మొన్న తమకు Rule 74 క్రింద ఒక notice యిచ్చాను. పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం డిపోనుంచి వెడుతున్న 45 బస్సులలో నడుస్తున్నవి 5 బస్సులు మాత్రమే. Estimates sub committee అక్కడికి వెళ్ళింది. అక్కడ ఒక యింజనీర్ ఉన్నాడు. అతనికి అదృష్టం పండంది గాని దురదృష్టవశాత్తు అతనికి యింజనీరింగ్ తెలియదు. Driver వచ్చి ఈ బస్సు నడవనండి అంటే—నేను చెప్పాను కనుక నడుస్తుంది వెళ్ళమంటాడు. ఈ సందర్భంలో నా చిన్నతనంలో జరిగిన సంఘటన జ్ఞాపకం వస్తుంది. యుద్ధ ప్రచార రోజులలో మాకు చెపుతూ ఉండేవారు. యుద్ధంలోకి జనం వెడుతారు. అతడు చచ్చిపోడు దెబ్బలు తగిలి పడిపోతాడు. డాక్టరు వచ్చి వాడి మీద he is dead అని వ్రాస్తాడు. ఆ తరువాత వాడిని తీసుకుపోయి గుట్టలో పారేస్తూ ఉంటాడు. బాబూ నేను బ్రతికి ఉన్నానండి చచ్చిపోలేదు అంటే— No, No, you are dead. Doctor says you are dead అని చెపుతూ ఉంటారు అట్లాగే ఈ ఇంజనీర్ గారు కూడా చెప్తున్నారు. మేము విచారణ చేశాము. విచారణ చేసినప్పుడు ఆ పొరపాట్లు బైటపడ్డాయి. చెడిపోయిన బస్సులను పంపినందు వల్ల కూడ యిబ్బందులు వస్తున్నాయి. Depots arrange చేశారు. గుంటూరుకు వచ్చే బస్సు బెజవాడలో చెడిపోయింది. గుంటూర్ లో 250 బస్సులు reserve లో ఉన్నాయి. Estimates Committee meeting ఉన్నది. మమ్మల్ని train కు అందించాలంటే—అయ్యా నేను ఏమి చెయ్యను. నిస్సహాయ స్థితిలో ఉన్నాను. నేను చెయ్యగలిగిందల్లా బెజవాడకు phone చేయడమే. ఫోన్ చేస్తాను. ఆ డిపోనుండి బస్సు రావాలి. గుంటూరు బెజవాడకు నడిచే బస్సులు బెజవాడ బస్సులు కనుక ఆ బస్సు వచ్చినట్లయితే దానిని పంపించాలి లేకపోతే లేదు అన్నారు. ఇట్లాంటి lapse వచ్చినందువల్ల చిన్న చిన్న కార్లు అన్నీ జోరుగా సాగుతున్నాయి. Permission తీసికోని Vans కూడ సాగి పోతున్నాయి అదే ఉద్యోగం క్రింద జరుగుతున్నది. లారీలన్నీ విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. ఎప్పుడు ఏ accident జరుగుతుందో తెలియదు. ఈ Nationl Transport లో ఉన్న ఉద్యోగులు అంతా చాల బ్యూరోక్రాటిక్ గా, జమీందారీ పద్ధతులలో వ్యవహారం నడుపుతున్నారు. ప్రభుత్వం యిస్తున్న డబ్బు ఉపయోగం లేకుండా పోతున్నది. ఇదివరకు police వారికి free transport ఉండేది. ఇప్పుడు ఎవరూ ఎక్కించరు. అందువల్ల వాళ్ళకు చేతనైనది ప్రతివాళ్ళమీద కేసులు పెట్టడం R. T. C. వాళ్ళుగాని మమ్మల్ని ఏమి చేయమంటారు అని వాళ్ళ difficulties చెబుతారు. అందుచేత యిప్పటికైనా కేంద్ర ప్రభుత్వం direct గా ఉండే పద్ధతిని తీసివేయకపోయి

నట్లయితే చాల ప్రమాద స్థితిలో పడతాము. ఎప్పుడూ Autonomous body అని నెట్టేస్తున్నారు. మనకు ఉండే సర్వాధికారాలు దానికి యిచ్చి మాట్లాడ వద్దంటున్నారు. Autonomous body అన్నారు బాగానే ఉన్నది కాని దానిలో officers గా I. A. S వాళ్ళను తప్ప యింకొకరిని వేయడం లేదు. Chief Secretary దానికి అధికారి. Chief Secretary అటానమసా? ఆయన గవర్నమెంటు పార్టీ. ఆయన దానికి అధికారి. మంత్రి అడగటానికి అధికారం లేదు గాని Chief Secretary కి మాత్రం Conrol చేయడానికి అధికారం ఉన్నదా! అందువల్ల ఈ పద్ధతిని మార్చాల్సినటువంటి అవసరం ఉన్నది. బస్సు లన్నీ చెడిపోయె స్థితిలో వున్నాయి. క్షమించండి, బస్సులన్నీ అంటు న్నందుకు. పరిస్థితి మాత్రం అదేవిధంగా వుంది. దీనికి కారణం కూడా చెబుతాను. స్పేర్ పార్ట్సు ఎక్కడ అవసరమైతే అక్కడ కొనడానికి వీల్లేదు. ఈ సమయంలో నాకొక విషయం గుర్తుకు వస్తున్నది. అది పట్టాభి సీతారామయ్యగారు కాంగ్రెసు అధ్యక్షులుగా వుంటున్న సమయం. నంద్యాలలో మంచి ఖద్దరు తయారవుతూ వుండేది. దానిపై ధర చీటీ కట్టేందుకై బందరు పంపించేవారు. దానిని తిరిగి నంద్యాలకు తీసుకువచ్చి అమ్మేవారు రైలు ఖర్చులు, యితర ఖర్చులన్నీ కలిసి ఆ వూళ్ళో గజం రూపాయికి దొరికేదల్లా రెండు రూపాయలై పోయేది. అదే పద్ధతిలో నడుస్తున్నది నేడు పరిపాలన కూడా. ఏదైనా సామాను కావాలంటే హైదరాబాదు నుండి రావాలంటారు; లేకపోతే కుదరదు. అక్కడనుండి వచ్చేవరకూ ఆ బండి ఆగిపోవలసిందే. హారన్ లేకుండా కూడా బండ్లు నడిచి పోతున్నాయి. అంత మోతతో బండ్లు రోడ్లమీద నడుస్తున్నాయన్న మాట. ఎంతో దూరంగా వుండగానే ఆ మోతకు హారన్ లేకపోయినా జనం తప్పు కుంటున్నారు. పరిపాలన చాలా విషాదకరమైన పరిస్థితిలో వుంది. నేషనలైజేషన్ ఆశయాన్ని వమ్ముచేసే ఆలోచనగల అధికార్లు వున్నారని మనవి జేస్తున్నాను. ఇది చాలా ప్రమాదకరమైన విషయం. దీనిని వెంటనే అరికట్టాలి. ఇంక చెక్ యిన్స్పెక్టర్లు ఏ విధంగా వున్నారో మనవి జేస్తాను. కుమారప్పన్‌గారు కాబోలు, ఒకసారి మేమంతా కలిసి బస్సులో వెడుతుంటే అన్నారు. ఒక దున్నపోతు రోడ్డుమీద వస్తుంటే 'అదిగో చెక్ యినస్పెక్టర్ వస్తున్నాడు' అన్నారు. దున్నపోతులు అడ్డంవస్తే తప్ప బస్సులు ఆగవన్నమాట. వంద రూపాయలనోటు గనుక యిస్తే కారువున్నా లేకపోయినాసరే చెక్ చేసినట్లు వ్రాసేస్తారు. ఈ విధంగా వుంది పరిస్థితి. మనకు ఆదాయం తక్కువగా వస్తున్నది, బస్సులు ఖాళీగా వెడుతున్నాయేమో అందువలన ఆదాయం తక్కువ వస్తుంది అనుకునేరు. బస్సులు ఓవర్ లోడ్‌తో వెడుతున్నాయి. ఇంక ప్రయాణీకులకు ఎంతో అసౌకర్యంగా యీ బస్సులు నడుస్తున్నాయి. పదో ప్రొసెషన్‌కు బయలుదేరినట్లు అయిదారు బస్సులొకేసారి బయలుదేరుతై, లేకపోతే ఒక్కటి వుండదు. ఇదేపరిస్థితి ఏ వూళ్ళో చూసినా. ముందు బండిలో ఎక్కబోతే టైము లేదు, వెనకబండిలో ఎక్కండి అంటారు. ఎప్పుడు,

ఎక్కడనుండి బయలుదేరుతాయో తెలీదు. ఎక్కడ ఆగిపోయయో తెలీదు. ఆగిపోతే అక్కడనుండి తిరిగి డబ్బు యివ్వరు. దీనికొక చిన్న ఉదాహరణ చెబుతాను. బ్రతకడానికి బయలు దేరాడు ఒకాయన. దారిలో బస్సు ఆగిపోయింది. అతనికి తిరిగి వెళ్ళడానికి గాని, తినడానికి గాని దగ్గరేమీ డబ్బు లేదు. మిగిలిన డబ్బు యిస్తే యింకో బస్సులో ఎక్కి వెడతానన్నాడు. 'నాకు ఆ విధంగా యిచ్చే అధికారం లేదు, వుంటే వుండు లేకపోతే లేదు' అన్నాడు కండక్టర్. అతనింకొక ప్రైవేటు బస్సులో ఎక్కి, వాళ్ళకి వెళ్ళే చోట డబ్బు యిస్తానని బ్రతిమలాడి వెళ్ళినాడు. ఈ విధంగా ఎంతో అసమర్థంగా యీ బస్సులు నడుస్తున్నాయి. దీనిని ప్రభుత్వం వెంటనే గమనించాలి, effency ని పెంచడానికి ప్రయత్నించాలి. బస్సు మధ్య దారిలో ఆగిపోతే అక్కడనుండి ప్రయాణీకులు ఎల్లా వెడతారు? వారికి అక్కడనుండి ఛార్జీలు యిచ్చి వెయ్యాలి. లేకపోతే ఆ నష్టాన్ని ఎవరు భరిస్తారు? ఈ విషయాలన్ని ప్రభుత్వం ఆలోచించాలని మరొకసారి కోరుతూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ కె. అప్పారావు (కైకలూరు):—అధ్యక్షా, ఈ బిల్లును బలపరుస్తూ యీ సందర్భంలో బస్సు ప్రయాణంలో కలుగుతున్న కొన్ని యిబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకుంటున్నాను.

కాలం చాలా విలువైందని, కొన్ని సక్రమంగా వినియోగించుకోవాలని అందరం అనుకుంటాము. బస్సులు starting point వద్దనే time ను గమనించడం లేదు. ఎక్కడనో మధ్యదారిలో, ఏ కారణం చేతనో బస్సు సరియైన సమయానికి బయలుదేరలేదనుకుంటే అది వేరే విషయం. కాని, బయలుదేరేటప్పుడే సరియైన సమయాన్ని పాటించడంలేదు. బయలుదేరేచోట చూసినప్పటికీ, బస్సులు దుమ్ముతో, పరిశుభ్రం చేయకుండా బయలుదేరుతున్నాయి. దీనికి కారణం బస్సులో క్లీనర్లు ఎవరూలేకపోవడం. ప్రైవేటు బస్సుయజమానులు యిదివరకు రాత్రికిరాత్రి ఏ చెరువువద్దనో కారునుకడిగి, శుభ్రంచేసి తెల్లవారేసరికి లైనులో పెట్టేవారు. ఆ విధంగా గాకుండా బురదతో, దుమ్ముతో ఎల్లప్పుడూ వుండడం చేత అవి బస్సులను తినివెయ్యడం పదిఏండ్లు పనిచేసే బస్సులు రెండు మూడేళ్లలో చెడిపోవడం జరుగుతున్నది. బస్సు కొంతదూరం వెళ్లినతరువాత అందులో చెత్త పడిందంటే అందులో అర్థంవుంది. అలాగాక, బయలుదేరేటప్పుడే వేరుసెనగ చెత్తతో, అరటితొక్కలతో శుభ్రముచేయకుండా బయలుదేరుతున్నాయి. బస్సులలో క్లీనర్‌గా ఒక boy ని నియమించడం ఎంతయినా అవసరమని చెబుతున్నాను. దీనివలన ఎంతోలాభం చేకూరుతుందని మనవిచేస్తున్నాను. ఇంక బస్సు ఎక్కేటప్పుడు రష్ సంగతి చెప్పనే అక్కరలేదు. 10 బస్సులలో పట్టేవారు 5 బస్సులలో వెళ్లాలంటే ఎలావుంటుందో మీరు వూహించుకోవచ్చు. లోపలవున్న వారికి డబ్బుయిచ్చి, వారితో టిక్కెట్లు కొనిపించుకుని, ముందే టిక్కెట్లు కొనుక్కున్నామంటూ త్రోసుకువెళ్లడం చూస్తున్నాం. మగవాళ్ల

పరిస్థితి యిలావుంటే యింక ఆడవాళ్ల పరిస్థితి ఏవిధంగా వుంటుందో మీరే ఆలోచించవచ్చు. త్రోసుకుని ఎక్కలేక పూటలకు పూటలు అక్కడనేవుండి పోతున్నారు. మగవాళ్లయితే ఏచిన్న కారునో, లారీనో, ప్రైవేటు బస్సులనో మాట్లాడుకొని బెజవాడనుండి హైదరాబదుకు యింత అని వెళిపోతుంటారు. ఆడవారిసంగతి అలాంటిది కాదు. వారు అనేక యిబ్బందులకు గురికావలసి వస్తున్నది. ప్రభుత్వం యీ విషయాలను వెంటనే గమనించి వీటిని సరిదిద్దడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమం అమలు జరుపవలసిందే; అందుకు సందేహంలేదు. అమలు జరపడంలో కొద్ది ఇబ్బందులకు గురి అవుతున్నారు. సంజీవరెడ్డి గారు ఇదివరలో ముఖ్యమంత్రిగా వున్నపుడు బస్సులజాతీయకరణ చేశారు. ఎందుచేతనో కాని ఈ బస్సులను ఆ ప్రాంతంలోని ప్రజలు సంజీవరెడ్డి ఏనుగులు వస్తున్నాయి అంటూంటారు. మంచి over speed లో వస్తూంటాయి. 40, 50 మైళ్లస్పీడులో కూడా వస్తూంటాయి. లేకపోతే brake down అయిపోయి 10, 15 మైళ్ల స్పీడుకూడా లేకుండా పోతూంటుంది. బ్రేక్సు సరిగాలేవనో, ఆయిల్ కారి పోతోందనో ఎదో ఇబ్బంది చెబుతూంటారు. విపరీతమైన స్పీడ్ పోవడమో, ఎదో brake down వచ్చిసరిగా గమ్యస్థానం చేరకపోవడమో—అతివృష్టి, అనావృష్టి గా ఉంటున్నది. జాతీయకరణ చేసిన సంజీవరెడ్డిగారే ఇపుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. కాబట్టి ఈ విషయాలు వారిదృష్టికి తీసుకురావలసి ఉంది. ఈ ఇబ్బందులను వారిదృష్టికి తీసుకురావడం నావిధిగాభావిస్తూ ముగిస్తున్నాను.

* శ్రీ వి సత్యనారాయణ (పెనుగొండ):—అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో రెండు సంవత్సరాల క్రితం బస్సులు జాతీయం అయినాయి. అప్పట్లో ప్రజానీకం చాలా సంతోషించారు. Over load ఉండదని Free గా కూర్చో వచ్చునని అనుకున్నారు. సీటు దొరికితే మాత్రం సుఖంగానే ఉంటోంది, కాని ప్రధానమైన ఇబ్బందులు కొన్ని ఏర్పాడ్డాయి. బస్సులు డిపోలనుంచి ఆలస్యంగా బయలుదేరుతున్నాయి. స్టార్ట్ అయిన తరువాత మరల డిపోకు వచ్చేవరకు ఇంజనును ఆపుచేయడమంటూ ఉండదు. అలా కాలుతూనే ఉంటుందన్నమాట. పెట్రోలు కాలిపోతోంది కదా, ఎందుకు ఆపు చేయరు అంటే self starter లేనందువల్ల ఆపు చేస్తే కష్టం వస్తుంది, తోయవలసి వస్తుంది, డిపోలలో మెజార్టీ బస్సులకు self starter లేదు అంటూంటారు. ఇందువల్ల ఆయిల్ ఎక్కువగా ఖర్చై ఆదాయం నష్టం అవుతుంది. గోపాల కృష్ణయ్యగారు చెప్పినట్లుగా, భీమవరం డిపోలో చూస్తే మొత్తం బస్సులలో 10% మాత్రమే తిరుగుతుంటాయి, 90% ఆగిపోతుంటాయి; ఏదోకారణం, దానికి సమాధానం ఏమి చెబుతున్నారంటే ఇదివరకు మెకానిక్సు మంచివాళ్ళు ఉండేవారు; ఇపుడు వారు లేరు; క్లీనర్లనే ఆపోస్టులలో వేసారు; బాగుచేయడానికి చాలా time తీసుకుంటోంది; జీతాలు తక్కువగా ఇవ్వడంవల్ల efficient people రావడంలేదు అంటున్నారు. మెకానిక్సును వేయడంలో ప్రభుత్వం లోటుచేస్తోంది కాబట్టే ఈ నష్టం కలుగుతోంది, ఇక ప్రయాణీకుల ఇబ్బందులున్నాయి. ముందుగా

టికెట్లు ఇవ్వక పోవడం మూలంగా అందరూ త్రోసుకుంటూంటారు. తెలంగాణాలో కండక్టరు ముందుగాదిగి అడ్వాన్సుగా టికెట్లు ఇస్తూంటాడు. ఆ పద్ధతి ఏర్పాటు చేయాలి. పండుగ రోజులలో బస్సులను ఎక్కువ చేయడంకూడా అవసరమైఉంది. సంక్రాంతి వచ్చిందంటే క్రొత్త అల్లుళ్లు అత్తవారింటికి వెడుతారు; పుట్టింటికి ఆడబడుచులు వెడుతుంటారు. సరిగ్గా అదేసమయంలో ఎక్కువ బస్సులు ఆగిపోతుంటాయి. ప్రయాణం వచ్చేసరికి ఆడవాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. తీర్థాలటయిమ్‌లో వేలాది జనం వెడుతుంటారు. తీర్థాల సమయంలో అధికంగా కావాలని అప్లికేషన్లు పెట్టుకుని ఆందోళన చేస్తేనే కాని వేయరు, రెండుమూడు రోజులుగానే జనం బయలు దేరుతారు, జనం వెళ్లిపోయిన తరువాత ప్రభుత్వ బస్సువస్తుంది! తీర్థం అయిపోగానే తీసివేస్తారు, ఇంతకు చెప్పేది ఏమిటంటే ప్రజలకు అవసరమైనప్పుడు బస్సులను సప్లైచేయలేక పోతున్నాము. కొన్ని సబ్‌స్టేషన్లు ఉంటాయి. తణుకులో ప్రతిరోజు 12 బస్సులు night halt వుంటూంటాయి. అక్కడ ఒక సబ్‌డిపో కాని night halt చేసిన బస్సులను clean చేసే ఏర్పాటు కాని ఉండదు, వర్కర్లుకూడా night అంతా అక్కడ ఉండి పోవలసి వస్తుంది. వారివద్ద డబ్బు ఉంటుంది, దానిని దాచుకోడానికి మార్గం ఉండదు. తెల్లవారులూ మెళకువగా ఉండాలి; చాలా ఇబ్బందిగా ఉంటోంది, జాతీయకరణం చేసేటపుడు గతంలో experience వున్న టెక్నికల్ people ను తీసుకోవాలి. వారి డిమాండ్సు meet కావాలి జాతీయం చేసిన తరువాతకూడా ప్రజల ఇబ్బందులను తెలుసుకోవాలి, జాతీయం చేసినపుడు ప్రజలు సంతోషించారు, జాతీయం చేసిన తరువాత ఇన్ని ఇబ్బందులు వున్నాయి ఏమిటని అనుకుంటున్నారు. జాతీయకరణపై అభిమానంలేని ఆఫీసర్లవల్ల ప్రజలకు ఈ పద్ధతిపై అభిమానం పోతున్నది. ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నపుడే ప్రజల support కూడా ఎక్కువగా ఉంటుంది. ఇందులో partiality కూడా కనిపిస్తోంది. ఏలూరు నుంచి తాడేపల్లిగూడెం వెళ్లే కాలువగట్టు మీదుగా ఒక అర్ధరోడ్డు ఉంది. దానికి విపరీతంగా రద్దీ వుంటుంది: విపరీతమైన రాబడి వస్తుంది. కాని గత కాంగ్రెసు మంత్రివర్గంలో మంత్రులకు ఇష్టులైన కొంత మందికి ప్రభుత్వ బస్సులున్నా ప్రవేటు బస్సులు నడుపుకోడానికి పర్మిషన్ ఇచ్చారు. అక్కడ మళ్లీ పాత రోజుల్లు జ్ఞాపకం వస్తాయి. జనం వ్రేలాడి పోతుంటారు. ఆలైన్‌లో ప్రభుత్వ డీలక్సు బస్సు పోతుంటుంది. కాబట్టి ఇబ్బంది ఉండదు. ప్రభుత్వ ఆదాయం, ఎనికలు దృష్టిలో పెట్టుకొని ప్రవేటు వ్యక్తులకు ఆక్కడ అవకాశం ఇచ్చారు. జన సమ్మర్దం ఉన్న చోట్ల ఎక్కువ ఆదాయం వచ్చేచోట ఇటువంటి ఏర్పాటు కనబడుతోంది. ప్రభుత్వ బస్సులు వుండేచోట ప్రయివేటు ఆపరేటర్లను ఎందుకు వేయవలసవచ్చింది? ఆ విషయం మంత్రిగారు ఆలోచించాలి, ప్రజలు జాతీయం చేయడానికి అనుకూలురే. ప్రభుత్వం అనుసరించే కొన్ని తప్పు పద్ధతులవల్ల, technical people మంచి వాళ్లు లేక పోవడంవల్ల, టికెట్లు ముందుగా ఇవ్వక పోవడంవల్ల, ఫ్యూసిస్టమ్‌కు షెడ్లు లేక పోవడంవల్ల, బస్సులో defects వల్ల కొన్ని ఇబ్బందులు కలుగుతున్నాయి.

అవి లేకుండా వుంటే తప్పకుండా జాతీయకరణ చేయడంలో ప్రజానీకం హార్షించే విషయాలు చాలా వున్నాయి. కొన్ని చోట్ల time కు వచ్చి కొన్ని చోట్ల టైముకు రాకపోవడం జరుగుతున్నది. అన్ని చోట్ల టైముకు వచ్చేటట్లు చూడాలి. తణుకు-మార్టేరు ఏరియాలో ఒకసారి అయిదు నిముషాల ఇన్‌టర్వెల్ లో మూడు బస్సులు వస్తాయి; మరల గంటన్నర వరకు బస్సురాదు. బస్సులన్నీ ఒకేసారి dump కాకుండా time table ను arrange చేయడం అవసరం. జిల్లాలలో వర్కర్లు, ప్రభుత్వం, శాసన సభ్యులు, ప్రయాణీకులతో local advisory committees ను ఏర్పాటుచేసి ప్రతి డిపోవద్ద సలహాలను తీసుకోడం వల్ల ప్రజలకు వచ్చే difficulties solve చేయడానికి ప్రయత్నం చేస్తే తప్పనిసరిగా జాతీయ కరణ ప్రయోజనం ప్రజలకు అందుతుంది. ఆ కార్యక్రమం కూడా విజయ వంతం అవుతుందని ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాను.

*మోటారు రవాణా శాఖా మంత్రి (శ్రీ బి. వి. గురుమూర్తి):—అధ్యక్షా, ఈ బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు గౌరవ సభ్యులు చాలా మంది అనేక విషయాలపై మాట్లాడారు. ఎక్కువగా బిల్లుపై చర్చించడానికి బదులు general discussion on the running and working of R. T. C. అనే ధోరణిలో మొత్తం చర్చ జరిగిందని మనవిచేస్తున్నాను. ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతూ— why routes notified not taken by R. T. C.—notify చేసిన తరువాత R. T. C. వారు జాతీయం చేయడానికి ఎందుకు ఆలస్యం చేసారని అడిగారు. ఆ వివరాలు ఏమిటో నాకు తెలియదు. ఆ విధంగా ఎందుకు జరిగిందో కనుగొని ఏ విధంగా improve చేయాలో ఆలోచించి ప్రభుత్వం చర్య తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. బస్సు స్టాపులలో water taps, latrines, sheds లేని కారణంచేత ప్రజలకు ఇబ్బంది అవుతోందని వాటిని కలుగ చేయాలని అన్నారు. spare parts లేనందువల్ల బస్సులు సక్రమంగా నడవడంలేదని సరియైన సమయంలో spare parts ఇవ్వాలని అన్నారు. ప్రయివేటు ఆపరేటర్లనుండివచ్చే బాకీలను ఏవిధముగా వసూలు చేసుకోవాలో ఆలోచించాలన్నారు. పర్మిట్ల కొరకు ప్రభుత్వం దగ్గరకు వస్తారు. డిసిషన్ ఒకసారి మాకు అనుకూలం అయితే వారిదగ్గరనుంచి వసూలు చేయడానికి వీలుందనే విషయాన్ని మనవి చేసుకుంటున్నాను. శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు మాటలాడుతూ చాల అమూల్యమైన సలహాలు యిచ్చినారు. ఇప్పుడు ఇది కనుక పాసు చేయకపోతే ఇక చట్టం అనేది ఉండదు, తప్పకుండా దానిని వెంటనే పాసు చేయవలసిన అవసరం ఉందని వారు చెప్పినారు, అందుకు నేను కృతజ్ఞత చెబుతున్నాను. సమగ్రమైన బిల్లును కూడా తొందరలోనే తీసుకు రావాలని వారు చెప్పినారు. అది ప్రభుత్వ దృష్టిలో ఉంది. హామీలుకూడా యివ్వబడ్డాయి. వీలయినంత తొందరలో అన్ని Taxes తో సమగ్రమైన బిల్లు ప్రతిపాదించ బడుతుందని మనవి చేసుకుంటున్నాను. Autonomous body అని పదే పదే చెబుతున్నారు. 30-40 కోట్ల రూపాయల ఇన్వెస్టిమెంటుతో కూడుకొన్న కార్పొరేషనును కంట్రోలు చేయవలసిన అవసరం ఉన్నది. డైరెక్టుగా కంట్రోలు చేయాలి, ఇంటర్‌ఫియర్ కావాలి అని వారు చెప్పినారు. కార్పొ

రేషనులో ఉన్న లోపాలను తొలగించాలని వారు చెప్పినారు. ఆ సలహాకూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది. చీఫ్ సెక్రెటరీ చైర్మన్‌గా ఉన్నట్టి ఇంకా మిగతా వారందరు full times గా ఉన్న ఆఫీసర్లతో కూడుకున్న ఒక కమిటీని వేసి ఇంకా efficient గా function చేయడం కోసం ఏవిధముగా వారిపైన అజమాయిషీ చేస్తారో ఆలోచించవలసిందని అన్నారు. అది కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను. పోలీసువారు చాలసార్లు R. T. C. staff తో interfere అవుతున్నారు, ఒకరిద్దరిని ఓవర్‌లోడ్ చేసినా అవుతున్నారు, ప్రయివేటు అపరేటర్లు ఉన్నప్పుడు ఇద్దరు ముగ్గురు ఎక్కువగా ఉన్నా డబ్బు యిస్తున్నారు కనుక తీసుకొని పోతారు, వారు మాత్రం తీసుకుపోరు. పోలీసువారు యింటర్ ఫియర్ కాకుండా చూడాలన్నారు. అది ఎంతవరకు సాధ్యమో ఆలోచిస్తాం. మంచి రోడ్లు లేనందున రూట్సు జాతీయం చేయడానికి ప్లానుకొని కూడా మధ్య వదులుకున్నారు అన్నారు, కాని ఇది ఎక్కడ జరిగిందో ఏమో అది కూడా మేము ఆలోచిస్తాం. Decentralization of R. T. C. చేస్తే efficient గా function చేయడానికి వీలుంటుందని చెప్పినారు. తరువాత శ్రీ రాజ గోపాలరావు నాయుడుగారు మాటలాడుతూ Nationalization of Routes వల్ల Inefficiency వచ్చిందన్నారు. వారు ఒక ప్రత్యేకమైన రాజకీయ దృక్పథం కలవారు కనుక ఆ విధముగా చెప్పడంలో చోద్యం ఏమీలేదు. వారికి నేషనలై జేషను పట్ల అభిమానం కాని గౌరవం కాని లేదు. ఏదో కొంచెం inefficiency కనబడుతున్నదని అదంతా నేషనలైజేషన్ వల్లనే వస్తుంది కాబట్టి నేషనలైజేషన్ పనికి రాదని ఛాలెంజి చేస్తూ ఏదైనా ఒక రూటుపైన నేషనలైజు బస్సు ప్రయి వేటు బస్సు వేసి ఏది ఎఫిషియంట్‌గా పనిచేస్తుందో చూడాలని చెప్పినారు. ఇది ఒక connection తో కూడుకున్న అంశం. కాంగ్రెసు వారికి నేషనలైజేషన్ మీద పూర్తి connection, నమ్మకం ఉంది. వారు చెప్పిన దృక్పథం కాంగ్రెసు వారి దృక్పథం వేరు కనుక అటువంటి ఛాలెంజ్ తీసుకోడానికి వీలు లేదు. ఎఫిషియంటుగా లేనిచోట్ల ప్రయివేటు అపరేటర్ల బస్సులకంటే నేషనలైజ్డు బస్సులు బాగుంటవి అనేటట్లుగా మేము దాని ఎఫిషియన్సీ గురించి ప్రయత్నం చేసి ఋజువు చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. చెడు బస్సులు ఉన్నప్పటికీ కూడా ప్రయివేటు అపరేటర్సు నడుపగలుగుతారు గాని రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ వారు మాత్రం అది చేయడానికి వీలు లేదని చెప్పినారు. దానికి ఇంకొక గౌరవ సభ్యుడు సమాధానం యింతకు మునుపే చెప్పినారు. కొంత కరప్షన్ కొన్ని లెవెల్సులో ఉండడం వల్ల ఆఫీసర్లను కలుసుకొని వారు నడవడం జరుగుతుందని గాని R. T. C. ఆ విధంగా చేయ డానికి condemn చేసిన బస్సులను నడిపించ డానికి వీలు ఉండదని చెప్పినారు. తరువాత శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు మాటలాడుతూ వసూలు చేయడానికి మాత్రం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ efficient running కోసం మాత్రం ఏమాత్రం శ్రద్ధ వహించడం లేదన్నారు. వారి సలహాను తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఇంకొకటి చెప్పినారు. ఆటానమస్

బాడీస్ అని చెప్పి తమ యొక్క బాధ్యతను నిర్వహించకుండా దూరంగా పోవడానికి యింతకు ముందు ప్రభుత్వం ప్రయత్నించింది, యిప్పుడు కూడా ఒక సాకుగా చెప్పినమాత్రం responsibility లేకుండా ఉన్నారన్నారు. ఒక ప్రత్యేకమైన పరిస్థితి వచ్చింది. నేషనలైజేషన్‌పట్ల ప్రజలయొక్క విశ్వాసం సన్నగిల్లుతున్నప్పుడు తప్పకుండా వీలయినంత ఇంటర్‌ఫియర్ కావాలి. శాసన సభకు, ప్రభుత్వానికి అటువంటి అవకాశాలు కలుగజేసుకొని efficient working కోసం తప్పకుండా ఇంటర్‌ఫియర్ కావాలి, అందుకు చర్యతీసుకోవాలని చెప్పారు. అది కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను. ప్రయివేటు ఆపరేటర్సు మాత్రం యిష్టంవచ్చినట్టుగా ఆఫీసర్లను లేదా క్రింది సిబ్బందిని కలుపుకుని హెవీలోడ్సును తీసుకునిపోయి నడువుతూ వుంటారు. రోడ్డు ట్రాన్సుపోర్టువారు మాత్రం ఆవిధముగాచేయడానికి వీలులేదన్నారు. ఇది కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది. కృష్ణాజిల్లా గురించి మాటలాడుతూ— reservation of seats for ladies సక్రమంగా లేదని ఒక గౌరవ సభ్యుడు చెప్పారు. ఇవి minute వివరాలు. వాటిగురించి ఏమిచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. పశ్చిమగోదావరి గురించి మాటలాడుతూ శ్రీ సత్యనారాయణ గారు నేషనలైజేషను రాగానే ప్రజలు సంతృప్తిచెందినారు కాని సౌకర్యాలు సరిగా లేనందువల్ల రాను రాను విశ్వాసం పోతుందనీ చెప్పినారు. నూటికి పది బస్సులు మాత్రం రోడ్లపైన నడుస్తున్నాయి. 90 బస్సులు డిపోలో పడి వుంటాయి. ఆ అధ్వాన్న పరిస్థితిని చక్కబెట్టాలని చెప్పినారు. దానిని కూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఇంకొక విషయం. టెక్నికల్ స్టాఫ్‌ను రిక్రూట్ చేసే సందర్భంలో సరియైన టెక్నికల్ నాలెడ్జి, ఎక్స్‌పీరియన్సు ఉన్నవారిని వేయకపోవడంవల్ల inefficiency చాలా వస్తున్నదని అది గమనించాలని వారు చెప్పినారు. అదికూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది. స్థానికంగా అడ్వయిజరీ కమిటీలను వేస్తే అప్పుడప్పుడు ఉద్యోగస్థులను కలుసుకుని సలహాలు యిచ్చి సక్రమంగా నడపడానికి తోడ్పడతారని చెప్పినారు. ఇంతకూ గౌరవసభ్యు లందరూ చెప్పినదేమంటే R. T. C. సక్రమంగా నడవలేదనీ, నేషనలైజేషను పట్ల ప్రజల విశ్వాసం సడలకుండా పనిచేయించాలన్నారు. గౌరవసభ్యులు చెప్పినమాటలను దృష్టిలో పెట్టుకొని బాగా ఎఫిషియంటుగా రన్ అయేటట్లు ప్రయత్నం చేయాలన్నారు. వారు చేసిన విమర్శలు, యిచ్చిన సలహాలు ప్రభుత్వం తప్పకుండా తీవ్రంగా ఆలోచించి efficient గా run చేయడానికి ప్రభుత్వం యత్నిస్తుందని మనవిచేసుకొంటున్నాను.

*Sri V. Visweswara Rao*:—Sir, I beg leave of the House to withdraw my amendment.

The amendment was, by leave of the House, withdrawn.

*Mr. Speaker*:— The question is ;

"That the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Amendment Bill, 1962, be read a second time".

The motion was adopted.

CLAUSES 2 and 3

*Sri Vavilala Gopalakrishnayya*:—Clause 1 of the Madras Act of 1952 reads as follows:

1. Short title, extent and commencement:

(1) This Act may be called the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952.

(2) It extends to the whole State of Madras.

(3) This Section will come into force at once and the rest of this Act shall come into force on such date as the Government may, by notification, appoint.

*Sri K. Brahmananda Reddy*:— Is the amendment moved or not, Sir?

*Sri Vavilala Gopalakrishnayya*:— Before moving my amendment, I am questioning the Bill itself. Please refer to the Madras Code. In that code, the 1952 Act Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 was there. According to that Act, no date was fixed. When there is no date fixed at all, where does the question of amending the clause arise?

*Mr. Speaker*:—I do not think there is much force in the contention raised by Sri Vavilala Gopalakrishnayya.

*Sri Vavilala Gopalakrishnayya*:— Clause 2 of the present Bill before us reads as:

"In sub-section (3) of Section 1 of the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 (Act XVI of 1952), for the expression "1st April, 1962", the expression "1st April, 1963" shall be substituted".

That was an adaptation Act and as the Madras Act was adapted, it was called the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952.

*Mr. Speaker*:— In 1961, that Act was further amended. It was called the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) (Amendment and Validation) Act, 1961. Its object was to further amend the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 and to validate the action taken under Andhra Pradesh Acts XXI and XXII of 1959. You are forgetting about that. Under Section 2 of that Act, it was stated:

"(i) for sub-section (3), the following sub-section shall be substituted, namely:—

"(3) This Act shall cease to have effect on the 1st April, 1962; and Section 8 of the Andhra Pradesh General Clauses Act, 1891 (Act I of 1891) shall apply upon such cessor of operation as if this Act had then been repealed by an Andhra Pradesh Act'.".

*Sri Vavilala Gopalakrishnayya*:—If it was so, it was only an amendment to the Madras Act,—sub-section (3) of Section 1.

*Mr. Speaker*:— Let me know whether you are moving your amendment or not.

*Sri Vavilala Gopalakrishnayya*:— I am moving my amendment, Sir. I beg to move:

"In Clause 2 for the figures and words "1st April 1963" substitute the figures and words "1st October, 1963".

*Mr. Speaker*:— Amendment moved.

(Pause)

*Mr. Speaker*:— The question is:

"In Clause 2 for the figures and words '1st April, 1963', substitute the figures and words '1st October, 1963'.".

The amendment was negatived.

*Sri Vavilala Gopalakrishnayya* :— My submission is this: Clause 3 of the present Bill reads as follows:

"3. In sub-section (3) of Section 1 of the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 (Madras Act XVI of 1952), as in force in the territories specified in the First Schedule to the Andhra Pradesh and Madras (Alteration of Boundaries) Act, 1959 (Central Act 56 of 1959) for the expression, "1st April, 1962", the expression "1st April, 1963" shall be substituted."

*Amendment of Section 1, Madras Act XVI of 1952.*

The Madras Act, as it was, was adapted. In the Andhra Pradesh and Madras (Alteration of Boundaries) Act, 1959....

*Mr. Speaker* :— What was intended was that in Section 1 of the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 (Madras Act XVI of 1952), as in force in the territories specified in the First Schedule to the Andhra Pradesh and Madras (Alteration of Boundaries) Act, for sub-section (3), some other sub-section (as therein indicated) should be substituted. You please refer to Section 9 of 1961 Act. Under that Section, more territories have been transferred.

*Sri Vavilala Gopalakrishnayya*:— The territory was extended. In the Schedule referred to nothing is mentioned except the transferred territory.

*Mr. Speaker*:— Are you moving the amendment now?

*Sri Vavilala Gopalakrishnayya*:—I am rising on a point of order, Sir. Where is the amendment now? I doubt whether an amendment (as proposed in the Bill) is warranted, because there is no time fixed under the Act itself. If the Act stands asit is without any amendment, there is no amendment at all now to be moved. It is not adapted. It is not the adaptation Act.

*Mr. Speaker*:— According to Section 9 of the 1961 Act,

"In Section 1 of the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 (Madras Act XVI. of 1952), as in force in the territories specified in the First Schedule to the Andhra Pradesh and Madras (Alteration of Boundaries) Act, 1959 (Central Act 56 of 1959),—

(*i*) for sub-section (3) the following sub-section shall be substituted, namely:—

"(3). This Act shall cease to have effect on the 1st April, 1962; and Section 8 of the Andhra Pradesh General Clauses Act, 1891 (Act I of 1891) shall apply upon such cessor of operation as if this Act had then been repealed by an Andhra Pradesh Act".

(*ii*) In the marginal note to the said section, for the word 'commencement', the word 'duration' shall be substituted".

*Sri Vavilala Gopalakrishnayya*:— Is that in the Adaptation Act or the Boundaries Act? We are not supplied with copies of that Act?

*Mr. Speaker*:— I am reading from Act XXXIV of 1961. The Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) (Amendment and Validation Act, 1961),—an Act further to amend the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 and to validate the action taken under Andhra Pradesh Acts XXI and XXII of 1959.

*Sri Vavilala Gopalakrishnayya*:—Was Act XXI of 1959 amended by Act XXXIV of 1961?

*Sri P. Sundarayya*:— Would it not have been better for the drafting Department to say: 'In Act XXXIV of 1961, substitute this for such and such a clause'? If that was done like that, we could have a better reference. But here, as it now stands, the reference is to the Madras Act XVI of 1952 [The Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952]. When we have got Act XXXIV of 1961 [The Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) (Amendment and Validation) Act, 1961), reference could have been made in the Present Bill only to that Act, for an easy understanding.

*Mr. Speaker*:— They could have mentioned so and given reference only to the 1961 Act of the Andhra Pradesh State, instead of making reference to the Madras Act XVI of 1952.

*Sri P. Sundarayya*:— In fact, Sir, as far as I remember, in the Adaptation Act, all the laws which were previously in the name of Madras have been shown as Andhra Pradesh Acts (Change in Titles), applying them to the Andhra area and the Telangana area. Act XXXIV of 1961 is styled as the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) (Amendment and Validation) Act, 1961. Legally, probably the Department might be justified— I do not know— in referring to the original Madras Act XVI of 1952. But the simpler form would be to make reference to the 1961 Act of the Andhra Pradesh State, and to say that in Clause No. so and so of the 1961 Act, for the words "1st April, 1962", substitute the words "1st April, 1963".I would like to know from the Minister concerned whether this could not be so drafted and reference given only to the Andhra Pradesh Act of 1961. Even legally also, I have got a doubt, because Clause 3 of the present Bil says:

"In sub-section (3) of Section 1 of the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952....".

Where is the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act of 1952, so far as the Andhra Pradesh State is concerned? Have we got a right to amend the Madras Motor Vehicles Act?

*Mr. Speaker*:— Of course, in Clause 3 it could have been stated "....Madras Act XVI of 1952 as amended by Act XXXIV of 1961..". That could have been done. But because the territories have since been transferred, now there is no further necessity, and I do not think....

*Sri P. Sundarayya*:— I am not raising any constitutional point In the Act that we have passed relating to Adaptation of Titles in the several Madras Acts, was this Act also included in the schedule or excluded. Under that Act, we were making all the Madras Acts. applicable to Andhra Pradesh State, changing the titles of the several enactments and making them as Andhra Pradesh Acts. I would like to know whether this particular Act (Act XVI of 1952) still continues to be called Madras Motor Vehicles Act as applied to the territories transferred by the Boundaries Act of 1959. Whether that Bill still continues in vogue or if it does not find place in the list or schedule and if it was changed as Andhra Pradesh Act, then that might create more legal complications. If the name of that Act is not in the schedule, naturally the Madras Act would be there to which reference should be given. Last time I remember that the Law Minister, while bringing in the Change of Titles Bill before the House, requested the Speaker to waive the rule regarding introduction of the Bill, brought the Bill before the House five minutes or so before adjournment and requested the House to pass it, saying that they were printing Andhra Pradesh Code and that by oversight some of the Acts applicable to our State still remained under the name of the Madras Acts. Accordingly he requested that the names of those Acts standing as Madras Acts should be changed into Andhra Pradesh Acts. We sanctioned that request and passed that Bill. I thought that there were no more Madras Acts applicable so far as Andhra Pradesh State was concerned. But now I find there is one more Madras Act that applies to certain parts of our State, still going

on in the name of the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act. If that were so, legally it is valid. My point is doubtful.

*Mr. Speaker*:—My information is that so far as this Act is concerned, it still continues to be called Madras Act. It is not included in the Schedule that the hon. Leader of Opposition refers to.

*Sri P. Sundarayya*:—That means that all the arguments and the fervour with which it was argued that in printing the Andhra Pradesh Code, the word 'Madras' shall not be there has been nullified because certain Acts still continue to be called Madras Acts.

*Mr. Speaker*:— This Act is an exception.

*Sri P. Sundarayya*:— I do not know, Sir. This is not the only Act, but there are a number of Acts which still continue under the same name, and which are not included in the Andhra Pradesh Code. So, that means for this Act we have to refer to the Madras Code to find out which laws apply there.

*Mr. Speaker*:— Now that doubt is cleared. I wish to know whether you are still moving your amendment.

*Sri Vavilala GoPalakrishnayya*:— May I know what is the final position, Sir?

*Mr. Speaker*:— The final position is this: that so far as this Act is concerned, it still continues to be called the Madras Act; it is not included in the Schedule referred to by the hon. Leader of the Opposition.

*Sri Vavilala Gopalakrishnayya*:—I agree, Sir. The Madras Act was there. It has been amended since; and we are amending the Madras Act as amended. So, it must be clearly stated that the Madras Act, as amended by a certain Act is being amended now. I think that will be the correct form.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— కాని, అది రెండు క్లాజులలో కూడా add చేయాలి "As amended by—అని Clause 2, Clause 3 లో కూడా add చేయాలి.

*Mr. Speaker*:—That is what I am suggesting. It should have been done. But even now I think there is no objection and it can be done.

*Sri Tenneti Viswanatham*:— So, I may be permitted to move the following amendments, to clause (2) Sir. I beg to move :

In line 3, between the figure '1952),' and the word 'for', insert the following:-

"as amended by the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) (Amendment and Validation) Act, 1961 (Andhra Pradesh Act XXXIV of 1961)."

*Mr. Speaker*:— Amendment moved. I think Government have absolutely no objection to the amendment. They have proceeded like that according to the original Madras Act and the other Act was not brought to their notice. I suppose the Government have no objection to agreeing to the amendment.

*Sri K. Brahmananda Reddy*:— If it is necessary, Sir, we can agree.

*Sri Tenneti Viswanatham*:— I originally thought that it was not necessary. But after the discussion I feel that this amendment is necessary and as there is no legal objection or constitutional objection, let us be very clear.

*Mr. Speaker*:— I do not think there is any harm in agreeing to the amendment. The question is :

"In line 3, between the figure '1952),' and the word 'for', insert the following:—

'As amended by the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) (Amendment and Validation) Act, 1961 (Andhra Pradesh Act XXXIV of 1961),'

The amendment was adopted.

*Mr. Speaker*:—The question is:

"That Clause 2, as amended, do stand part of the Bill"

The motion was adopted.

Clause 2, as amended, was added to the Bill.

Clause 3.

*Sri Tenneti Viswanatham*:— Similarly in clause 3, I move the following amendment, Sir:

"In line 3, between the figure '1952),' and the word 'as', insert the following:—

'as amended by the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) (Amendment and Validation) Act, 1961 (Andhra Pradesh Act XXXIV of 1961),'."

*Mr. Speaker*:—Amendment moved. (pause)

*Mr. Speaker*:—The question is:

"In line 3, between the figure '1952,' and the word 'as', insert the following:—

'as amended by the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) (Amendment and Validation) Act, 1961 (Andhra Pradesh Act XXXIV of 1961),'."

The amendment was adopted.

*Mr. Speaker*:—The question is:

"That Clause 3, as amended, do stand part of the Bill"

The motion was adopted.

Clause 3, as amended was added to the Bill.

Clause 4.

*Mr. Speaker*:—The question is:

"That Clause 4 do stand part of the Bill"

The motion was adopted.

Clause 4 was added to the Bill.

Clause 1 and Preamble.

*Mr. Speaker*:—The question is:

"That Clause 1 and Preamble do stand part of the Bill"

Lbe motion was adopted.

Clause 1 and Preamble were added to the Bill.

*Sri B. V. Gurumurthy*:— Sir, I beg to move:

"That the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) Amendment Bill 1962, be read a third time and passed"

*Mr. Speaker* :— Motion moved.

* శ్రీ వి. సుందరయ్య:—అధ్యక్షా, ఈ మూడవ రీడింగు సందర్భంలో మరల ప్రభుత్వ దృష్టికి నేను మొదట పర్యాయము తెచ్చిన విషయాలే, మళ్లీ తీసుకరావలెనని అనుకుంటున్నాను. ఎందుకంటే దానికి మంత్రిగారినుంచి సంతృప్తికరంగా సమాధానం రాలేదు. Road Transport Corporation అనేది ఒక independent body, మేము దాని విషయములో చేయగల అధికారాలు ఏమీ మాకులేవు అనేటటువంటి మాట సరియైనది కాదు. అది నిజమే అయినట్లయితే, ఈ Act ను ఈ Corporation ను త్వరగా రద్దుచేసి తిరిగి ఆ వ్యవహారమంతా Road Transport Department క్రింద పెట్టడం అనేది చాలా ఉచితమని ప్రభుత్వానికి చెప్పవలసిన అవసరమున్నది. దీనివల్ల ప్రజలకు కలిగేటటువంటి inconvniences మాత్రమే కాకుండా incometax అనే పేరుతో ఈ Corporation పైన కూడ incometax వేయవచ్చునని, Road Transport Corporation ద్వారా మనకు వచ్చేటటువంటి డబ్బులో ఎక్కువ భాగము income-tax క్రింద కేంద్రప్రభుత్వానికి కట్టవలసిన దుస్థితికూడా మనకు రాబోతున్నది. అందువల్ల, ఈ Corporation త్వరగా రద్దుచేసి Road Transport Department క్రిందనే ఆ వ్యవహారం పెట్టుకోవడం మంచిదని, దీనికి వెనుకంజ వేయకూడదని వారికి చెప్పదలచుకున్నాను. రెండవది, ఈ Taxation Bill కు

సంబంధించినంతవరకు High Court deposit పెట్టుకుంటున్నారు. ఈ bus-owners ప్రభుత్వానికి కట్టవలసిన డబ్బు deposit చేయమంటే అర్థం అవుతుందిగాని ప్రజలనుంచి వసూలుచేసి deposit చేసినతరువాత, High Court ఈ Act ను గనుక *ultra veires* అని declare చేసినప్పుడు, ఆ మొత్తము ప్రభుత్వానికి కట్టవలసిన అవసరం లేదని ఎప్పుడైతే తీర్పుచేస్తుందో, అప్పుడు అది ప్రజలకు కట్టాలని కోర్టు తీర్పు చేస్తేతప్ప, అవి ప్రజలకు ఇవ్వవలసిన అవసరంలేదు, ఆ డబ్బు ఏమో private bus owners కు పోతుంది అందుచేత High Court ద్వారా ఈ డబ్బును deposit చేయండని చెప్పినంత మాత్రాన ప్రయోజనం లేదు. ఈ Act ultra veires అయినప్పుడు, ప్రజలకు ఈ డబ్బు ఇచ్చేదాని కోసం కోర్టుకూడా అదేరీతిగా తీర్పు చెప్పితేతప్ప, అది bus owners నుంచి ఇప్పించ్చేదానికి వీలులేదు. కోర్టుకూడా ఎట్లా తీర్పు ఇస్తుందో నాకేమీ అర్థం కావడం లేదు. ఎందుకంటే ఇంతకన్నా ఎక్కువ వసూలు చేయకూడదని ఏ Act కూడా లేదు. అందుచేత ఈ Act ఏమో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని చేశాము, కాని చివరకు అది bus owners కు పోతుంది. ఈ చట్టం Constitution హద్దులో ఉన్నదని చెప్పి నప్పుడు మాత్రమే ఆ deposit మన చేతుల్లోకి వస్తుందిగాని, ఈ Act ultra-vires అన్నప్పుడు ఆ డబ్బు అంతా కూడా bus owners కు పోతుంది. Bus owners ప్రజల దగ్గరనుంచి ఈ Act చొప్పున డబ్బు వసూలు చేసుకొని తమ జేబులో వేసు కొనే దానికి ఈ Act ఉపయోగపడుతుంది. కాబట్టి దీనిని గురించి ఏమిచేస్తారో ప్రభుత్వం ఏమీ చెప్పలేదు. తరువాత ఎంత డబ్బు దీనిలో involve అయింది? Court లో ఇది settle అయ్యేదాకా ఎంతవస్తుంది. కోటి రూపా యలు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. కాని ఇప్పుడు ఎంత కడుతున్నారు, ఎంత వస్తుంది, ఆ వివరాలు చెప్పలేదు. తరువాత మూడవ point, కేంద్ర ప్రభుత్వము యొక్క interference గురించి వాళ్ల సలహాలను గురించి material అంతా కూడా సభముందు పెట్టవలసిందని మేము అడిగాము. కాని ఏవో మూడు షరతులు వారు పెట్టారని, అవి సూచిస్తూ ఒక చిన్న కాగితము మాత్రము ఇచ్చారు. దాని మీద చాలా correspondence జరిగి ఉంటుంది. ఆ మొత్తము controversial points ఏమిటి, వాళ్ల suggestions ఏమిటి, దానికి మన ప్రభుత్వము యొక్క reply ఏమిటి, ఈ రోజు stand ఏమిటి ఈ comprehensive Act చేసేటప్పుడు వారి సూచనలు ప్రభుత్వము ఎంతవరకు ఆమోదిస్తుంది, ఆ వివరాలు ఏమీ ఇవ్వలేదు. రెండేళ్లనుంచీ correspondence జరుగుతున్నది. 1962 మార్చి కంటె ఎక్కువ దీనిని ఆలస్యంచేయకూడదు అని 61 లోనే సూచన చేసినప్పుడు; దానిమీద 5, 6 నెలలు correspondence జరిగి ఉండాలి. దానిమీద ఈ ప్రభుత్వము ఒక stand తీసుకొని ఉండాలి. అది యింకా continue అవుతోంది కాబట్టి కరప్షాండెన్సు సారాంశం ప్రభుత్వం యొక్క దృక్పథం చెప్పకుండా ఉండటం సరైనది కాదు. లాభం, వస్తుందని ఇది extend చేస్తామని అంటున్నారు. కాని ప్రభుత్వానికి డబ్బు వచ్చేటట్లు కనబడుటలేదు. బస్ ఓనర్సు డబ్బుచేసుకొనుటకు యింకొక సంవత్సరం చట్ట

ఉపయోగపడుతుందనేది ఎక్కువగా కనబడుతోంది. ప్రభుత్వం జాగ్రత్తగా ఉంటామని అంటున్నారు. ఏరీతిగా ఉంటారోచెప్పలేదు. ఇది చాలా అఘం తృప్తిగా ఉన్నది (Interruption ). తృప్తిగా ఉన్నదనిఅంటున్నారు. అయితే జూన్‌లో Finance Bill తెచ్చేటప్పుడు ఎంత సంతృప్తికరంగా ఉంటుందో చూద్దాము. పన్నులువేసేటప్పుడు బస్ ఓనర్సుకు బాగాలాభరకంగా పన్నులు వేసే చట్టం తెచ్చారని చెప్పవలసి వస్తుంది. అదిముందు వస్తుంది. దానిమీద చాలగందరగోళం ఉన్నది. ఈ రీతిగా తేవటం న్యాయంకాదు. శాసనసభను పూర్తిగా confidence లోకి తీసుకొని ఉన్నచిక్కులు చెప్పకుండ, వివరాలు యివ్వకుండ చేయటం లాభంగా ఉండదు. ప్రభుత్వం దానినిగురించి మరలా బిల్లువచ్చే సెషన్‌లో ఆగస్టు 15కు అయినప్పటికి తీసుకురావాలి. సెషన్‌ను ప్రొరోగ్ చేసి గవర్నరుగారిచేత ఆర్డినెన్సుజారీ చేయించటం, అటువంటిది చేయకుండ ప్రజాతంత్రం దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని కోరుతూముగిస్తున్నాను.

* *మోటారు రవాణా, కార్మికశాఖ మంత్రి (శ్రీ బి. వి. గురుమూర్తి)*:— అధ్యక్షా, ఈ third reading జరుగుతున్నప్పుడు సుందరయ్యగారు కొన్నిసూచనలు చేశారు. R. T. C. సక్రమంగా తమపనులు నిర్వహించని యెడల, ఒక డిపార్టుమెంటులా, R. T. D. లా చేయాలని చెప్పారు. అదికూడ ప్రభుత్వం పరిశీలిస్తుంది. సమగ్రమైన చట్టం తెచ్చినప్పుడు వారు raise చేసినపాయింట్ చర్చిస్తారని మనవిచేస్తున్నాను—వసూలుచేసినటువంటి డబ్బు అంతా ఈ చట్టం క్రింద బస్ ఓనర్సు క్రింద మిగిలుతోంది, High Court Ultra Vires అనె declare చేస్తే అదిప్రజలకు ఏవిదంగాపోతుందో తెలియదు అనివారుచెప్పారు. Ultra Vires కాదు, ఇప్పుడు stay stage లో ఉన్నది కనుక మనకు అనుకూలంగా డెసిషన్‌రావచ్చునని అనుకొంటున్నాము. వారుచెప్పినట్లు జడ్జిమెంటు వస్తే అది ఏవిధంగా ప్రజలకు చెందేట్లు చేయాలో, ఏమిచేయాలో 'లా' డిపార్టుమెంటును మా డిపార్టుమెంటును సంప్రదించి చర్యతీసుకొంటామని మనవిచేస్తున్నాను. Central Government interference గురించి ఏవిధంగా కరెస్పాండెన్సు జరిగింది, ఏమి షరతులు విధించారు, అనేదానిసారాంశము తెలిపితే బాగుంటుందని అన్నారు. Consolidated Bill ను జూన్ నెలలో తప్పకుండ తేవాలని వారుచెప్పారు. ప్రభుత్వ ధ్యేయంకూడ జూన్ నెలలో తేవలనే ఉన్నది. అప్పుడు మావద్ద ఉన్న మెటీరియల్ ఎంతవరకు యివ్వగలమో అంతవరకుయిచ్చి వారిసలహా కూడ తీసుకొని Consolidated Bill ఈ శాసనసభ ఎదుట తెస్తామని మనవిచేస్తున్నాను.

*Mr. Speaker*:— The question is:

"That the Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and goods) Amendment Bill, 1962, be read a third time" and passed"

The motion was adopted.

## THE ANDHRA PRADESH (ANDHRA AREA) TENANCY (AMENDMENT) BILL, 1962

*The Minister for Revenue* (*Sri N. Ramchandra Reddy*): I beg to move:—

"That the Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1962 be read a first time."

*Mr. Speaker*:—Motion moved.

* శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, ఆంధ్ర ప్రాంతంలోని కౌలుదారి చట్టం యిదివరకు అమలులోయున్నది 31-5-62 కు expire అవుతుంది కాబట్టి కౌలుదార్లకు రక్షణకలిగించుటకు ఒక సంవత్సరం extension యివ్వాలని యీ బిల్లు ప్రవేశపెట్టబడినది. Extension యివ్వకపోతే కౌలుదార్ల బేదఖల్ ఆంధ్ర ప్రాంతంలో జరిగే అవకాశం ఉన్నది, రక్షణకల్పించటానికి అవకాశం ఉండదు. ఒక సంవత్సరం extension యిస్తే unified comprehensive legislation — తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలో ఉన్నవి రెండూ కలిపి తీసుకురావటానికి వీలుంటుంది. గత శాసనసభముందు అటువంటి బిల్లు ప్రవేశపెట్టారు. దానిని జాయింట్ సెలెక్టు కమిటీకి refer చేయటం జరిగింది. వారు కొన్ని క్లాజులుకూడ ఆలోచనచేసిన తరువాత ఎన్నికలు రావటం, శాసనసభ రద్దు కావటం జరిగి, దానిని పూర్తిగా పరిశీలించుటకు అవకాశం చిక్కలేదు. తిరిగి శాసనసభ పునారాలోచించవలసి యున్నది. ఇప్పుడున్న చట్టం 31-5-62 వరకు అమలులో ఉంటుంది. దానికి ఒక సంవత్సరం extension యిస్తే యీలోగా unified comprehensive legislation తీసుకురావటానికి అవకాశం ఉంటుంది. తెలంగాణాలోని కౌలుదారీ చట్టం, ఆంధ్ర ప్రాంతంలోని కౌలుదారీ చట్టం, రెండింటి వత్యాసాన్ని సమన్వయం చేయవలసి యున్నది. తెలంగాణా చట్టం comprehensive గా ఉన్నది. ఆంధ్ర ప్రాంతం చట్టంలో fixity of tenure, fixity of rent యీ రెండు విషయాలు అమలులో ఉన్నవి. తరువాత సీలింగ్ చట్టంకూడ వచ్చింది. అవన్నీ ఆలోచించి comprehensive legislation తేవటానికి అవకాశం ఉన్నది. ఇప్పుడు దీనికి అమెండ్‌మెంట్స్ యిచ్చిన వాటిలో భేదం కన్పించుట లేదు. ఆరు నెలల టైము యిస్తే సరిపోతుందని అన్నారు. లేక ఇది వరకు ఉన్నది రిపీల్ అయి కొత్త చట్టం అమలోకి వచ్చే వరకు టైము యివ్వాలన్నారు. అంతేగాని extension యివ్వాలనే దానిలో భేదాభిప్రాయం లేదు. ఒక సంవత్సరం లోగా తప్పకుండా చేస్తామని వాగ్దానం చేస్తున్నాను. అందువల్ల అపోజిషన్ వారు కాంగ్రెసు వారు అందరూ సహకారం యిస్తే 1 సంవత్సరం unified legislation తీసుకు రావటానికి వచ్చే సమావేశంలో re-introduce చేసి జాయింట్ సెలెక్టు కమిటీని వేసి త్వరగా ముగించుకోవచ్చును. 1 సంవత్సరం లోగా ఈ లెజిస్లేషన్ చేస్తామని అనుకొంటున్నాము గనుక 1 సంవత్సరం extension యివ్వాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:-ఈ రోజున యీ బిల్లు ఒక్కటే ఉంది. ఇప్పుడు ఉన్న రెండు గంటలలో పూర్తి చేసుకుంటే తిరిగి సాయంత్రం సమావేశం కానక్కర లేదు. కాబట్టి టైము adjust చేసుకొని మాట్లాడితే బాగుంటుంది.

* శ్రీ వి. విశ్వేశ్వర రావు (మైలవరం)—అధ్యక్షా, ఇదివరకు రెవిన్యూమంత్రి గారు కూడ "వచ్చే శాసనసభలో ఇంటిగ్రేటెడ్ బిల్లు పరిశీలనకు తీసుకువస్తామని" లోగడ వాగ్దానం చేశారు. ఆ వాగ్దనాన్ని వారు అమలు జరుపకుండానే, ఎన్నికలు వస్తున్నాయనే కారణం చెప్పి, దాని పరిశీలనను వాయిదా వేశారు. ఈ రెవిన్యూ మంత్రి గారు కూడ ఒక సంవత్సరములో ఇంటిగ్రేటెడ్ బిల్లు సుకు వస్తామని వాగ్దనం చేస్తున్నారు. వారు తమ వాగ్దానం నిలబెట్టు కొంటారని ఆశిస్తున్నాను. ఒక ఇంటిగ్రేటెడ్ బిల్లు తీసుకువచ్చి గత శాసన సభ ముందు పెట్టారు. ఆ బిల్లును జాయింట్ సెలక్టు కమిటీకి రిఫర్ చేశారు. జాయింట్ సెలక్టు కమిటీ స్టేజ్‌లో అది అనేక రూపాంతరాలు పొందింది. ఎన్నో చర్చలు జరిగాయి. ప్రభుత్వం కూడ అనేక విషయాల్లో నిర్ణయానికి రాలేక మీటింగ్‌లను వాయిదా వేస్తూవచ్చింది. కొన్ని కొన్ని రోజులు ఒక గంట మాత్రమే కూర్చుని లేచిపోయిన సెలక్టు కమిటీ మీటింగ్‌లు ఉన్నవి. కౌలు రేటు ఎంత ఉండాలి ? కౌలుదార్లు ఎవరు ? ప్రొటెక్టెడ్ టెనంట్స్ ఎవరు ? అనే విషయాల్లో స్పష్టమైన అభిప్రాయాలు ప్రభుత్వానికి లేకపోవడం వల్ల చాలా సార్లు మీటింగ్‌లు వాయిదా వేయటం జరుగుతూ వచ్చింది. అసలు మొదట తెలంగాణాలో ఇంతకు పూర్వం ఉన్న చట్టాన్ని ఆంధ్ర ప్రాంతానికి కూడ విస్తరింపజేస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం, తన వాగ్దానాన్ని నిలుపు కోకుండా, చివరకు ప్రొటెక్టెడ్ టెనెంట్ అన్న పదాన్ని కూడ తీసివేయాలని సెలక్టు కమిటీలో పట్టుపట్టటం వల్ల అనేక చర్చలు జరిగి, చివరకు ప్రభుత్వం కాలయాపనచేస్తూ, ఎలక్షన్స్ వస్తున్నాయనే పేరుతో, యీ బిల్లుకు నీళ్లు కార్చటం జరిగింది. ఈ రెవిన్యూ మంత్రి గారైన, తాను చేసిన వాగ్దానాన్ని పాటించి, ఒక సంవత్సరంలో ఆ ఇంటిగ్రేటెడ్ బిల్లు తీసుకవచ్చి పాస్ చేస్తారని ఆశిస్తూ, తిరిగి మరొకసారి ఆ విధంగా పునరుద్ఘాటించవలసిందిగా వారిని కోరుతున్నాను. ఇప్పుడు ఆరు సంవత్సరాలనుండి ఏడు సంవత్సరాలకు ఎక్స్టెన్షన్ కోరుతున్నారు.

*(Sri K. Punnayya in the Chair)*

"అసలు ఆంధ్రప్రాంతంలో ఎంతమంది కౌలుదార్లు ఉన్నారు? ఈ బిల్లు వచ్చినతర్వాత ఎంతమంది కౌలుదార్లకు రక్షణ కల్పించారు? ఎంతమంది భూములనుండి వెళ్ళకొట్టబడ్డారు?" అనేది కూడా మంత్రిగారు చెబితే బాగుండేది. ఈనాడు కౌలుదార్లు అసలు లేరు. అందరూ భూములనుండి వెళ్ళగొట్ట బడ్డారు. ఈ నాడు కౌలుదార్లకు రక్షణ లేకుండా పోయింది. ఈ చట్టం నామకః కాగితంమీద ఉన్నది తప్ప అమలు జరపటానికి ఏ ప్రయత్నమూ ప్రభుత్వము చేయలేదు. డిప్యూటీ తహశీల్‌దార్లను తహశీల్‌దార్లుగా ప్రమోట్

చేసి, వారికి యీ కేసులు పరిష్కారముచేసే అధికారం ఇచ్చినపుడు వారు భూస్వాములకు అనుకూలంగానే జడ్జిమెంట్సు ఇచ్చారేగాని, ఒక్క కేసుకూడా కౌలుదార్లకు రక్షణ కలిగించినది లేదు. ఎన్ని కేసులు కోర్టులకు వచ్చాయి? కౌలుదార్ల పక్షాన ఎన్ని కేసులు తీర్పులు చెప్పబడ్డాయి? ఎంతమంది కౌలుదార్లు భూములనుండి వెళ్ళగొట్టబడ్డారు? ఎంతమంది కౌలుదార్లకు భూమి అప్పగించ బడింది?— అన్నది మంత్రిగారు తెలుపవలసి ఉన్నది. ఆంధ్ర కౌలుదారీ రక్షణ చట్టం కేవలం "స్టేట్యూట్" లో ఉన్నదే తప్ప, దాని ఫలితం పొందిన కౌలుదార్లు లేరని చెబితే అతిశయోక్తి కాదు. ఒక సంవత్సరం తర్వాత ఒక సంవత్సరం యీ రకంగా యీ చట్టాన్ని పొడిగించుకు పోవడంవల్ల రైతులకు ఉపయోగం కలగటం లేదు. ఈ విధంగా పొడిగింపు చేయటం న్యాయం కాదు. కాబట్టి తప్పక ఈ ఇంటిగ్రేటెడ్ బిల్లు వచ్చే శాసనసభ సమావేశంలో మంత్రిగారు ప్రవేశపెట్టి నవంబరు మీటింగ్ లో పాస్ చేస్తారా అని అడుగుతున్నాను. ఆ చట్టంలోని అనేక అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్రప్రభుత్వానికి మధ్య చాలా చర్చలు జరిగాయి. కౌలు రేటు ఎంత ఉండాలి?— ప్రొటెక్టెడ్ టెనెంట్స్‌కు ఏ రైట్స్ ఉండాలి? కౌలుదారు— అంటే ఎవరు? అనే విషయంలో ప్రభుత్వానికి ఖచ్చితమైన అభిప్రాయాలు లేవు. దేవదాయ ధర్మదాయ సంస్థలకు చెందిన భూములను యీ కౌలుదారీ చట్టం నుండి మినహాయించటానికి ఆ కొత్త బిల్లులో ప్రయత్నించటం జరిగింది. అది సరైంది కాదు. ఈ నాడు కొద్దో గొప్పో కౌలుదార్లు ఉన్నారంటే—వారు దేవాదాయ ధర్మదాయ భూములను చేసుకొంటున్నవారేనని మనవి చేస్తున్నాను. మిగతా భూములలో ఉంటున్న కౌలుదార్లందర్నీ భూస్వాములు తొలగించారు. కృష్ణం రాజబహద్దూర్ గారు కూడా—తాను కౌలుదార్లను వెళ్ళగొట్టినట్లు ఒప్పుకొంటారను కొంటాను. ఇంటిగ్రేటెడ్ బిల్లు సెలక్టు కమిటీ సమావేశము లలో చాలా చర్చలు జరిగినవి. కౌలుదార్లకు అన్యాయాలు జరిగే రీతిగా ఆ బిల్లును పూర్తిగా మార్చటానికి ఆ నాడు ప్రయత్నాలు జరిగాయి. కాబట్టి కేవలం ప్రజల కళ్ళనీళ్లు తుడవటం కోసమని కాకుండా—వెంటనే ఇంటిగ్రేటెడ్ బిల్లు తీసుకువచ్చి యీ సంవత్సరంలోనే శాసనం చేసి కౌలుదార్లకు రక్షణ కల్పిస్తారని ఆశిస్తూ, యీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ రాజా వి. వి. కృష్ణం రాజబహద్దూర్ (తుని) :—అధ్యక్షా, ఆంధ్ర ప్రాంత కౌలుదార్లను రక్షించటం కోసం తిరిగి ఒక సంవత్సరం యీ చట్టాన్ని పొడిగించటం కోసం ప్రభుత్వం యీ బిల్లును తీసుకువచ్చింది. కౌలుదార్ల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొనే ప్రభుత్వం యీ బిల్లు తెచ్చిందని చెప్పటానికి సంతోషిస్తున్నాను—"ఈ బిల్లు ఇదివరకు చాలాసార్లు తీసుకువచ్చారు. ప్రభుత్వం ఏదో రకంగా కాలయాపన చేస్తున్నారు. ఈ కాలయాపనవల్ల చాలామంది భూస్వాములు కౌలుదార్లను తొలగిస్తున్నారు; అటువంటి పరిస్థితులు జరక్కుండా చూడాలి; తొందరగా ఇంటిగ్రేటెడ్ బిల్లు తెచ్చి పాస్ చేయాలి; లేకపోతే

కౌలుదార్లకు నష్టం వస్తుంది"-అని ఇప్పుడు మాట్లాడిన సోదర సభ్యులు తెల్పారు. ప్రభుత్వం తేబోయే ఇంటిగ్రేటెడ్ బిల్లు చాలా విప్లవాత్మకమైన బిల్లు. ప్రజాస్వామ్యాన్ని రక్షించటానికి-కౌలుదార్లను; రైతులను కూడా రక్షించి-ఎవరికి నష్టం లేకుండా చేయటానికి-అన్ని విషయాలు చాలా శ్రద్ధగా ఆలోచించి ఆ ఇంటిగ్రేటెడ్ బిల్లు తేవలసి ఉంటుంది-అందుకుగాను కొంత కాలయాపన జరిగితే జరగవచ్చు. అంతేగాని రైతులను రక్షించటానికే కాలయాపన చేస్తున్నారనటం సరైంది కాదు. ఆ ఇంటిగ్రేటెడ్ బిల్లు మొట్ట మొదట శాసనసభలో ప్రవేశపెట్టబడినపుడు చాలా చర్చ జరిగింది. ఆ బిల్లును జాయింట్ సెలక్టు కమిటీకి నివేదించటం జరిగింది-ఆ కమిటీవారు కొన్ని ప్రాంతాలు టూర్ చేసి, ఆ ప్రాంతాల కౌలుదార్లయొక్క రైతులయొక్క పరిస్థితులు తెలుసుకోవటం జరిగింది-ఆ కమిటీలో మన అపోజిషన్ లీడర్ సుందరయ్యగారు కూడా మెంబరుగా ఉండటం, శ్రద్ధ వహించటం జరిగింది. కౌలుదారీ రక్షణ అంటే రైతు భక్షణ అని చెప్పవలసి ఉన్నది. దేశంలో కొన్ని వందల తరాలనుండి రైతులు భూములు బాగుచేసుకొని మెస్యూర్సు వేసుకొని, ఎంతో డబ్బు వెచ్చించి సాగుచేస్తూ వచ్చారు. కాని మేము; మా పార్టీ ప్రభుత్వము కౌలుదార్లకు ప్రత్యేక రక్షణ కల్పించాలనే ఆశయం పెట్టు కొని పని చేస్తున్నాము; ఆంధ్రదేశంలో అన్ని జిల్లాలలో కూడా కౌలుదార్లు వేలాది కుటుంబాలు ఉన్నాయి. 1947 లో జమీందారీ ఎబాలిషన్ చట్టం వచ్చినప్పటినుండే—నేటివరకూ కౌలుదార్లు రైతులదగ్గర భూములు కొనుక్కొని సుస్థిరంగా జీవించే పరిణామాలు వచ్చాయని చెబుతున్నాను. రైతులకు, కౌలుదారులకు ఉండే అవినాభావ సంబంధంతోటే చిరకాలంగా కొన్ని వందల కౌలుదారుల కుటుంబాలు సుఖజీవనం చేస్తున్నాయి. అటువంటప్పుడు రైతులుకదా అని ద్వేషభావం లేకుండా, కౌలుదారులకు ఎలాంటి విపరీత పరిస్థితి కలుగకుండా ఉండేందు కోసం సమన్వయం చేసుకొని ఉభయ తారకంగా ఉండే బిల్లు తీసుకురావాలి. అప్పుడే దేశంలో Agricultural Sector బాగుపడుతుంది. ఉత్పత్తి కూడ బాగా పెరుగుతుందనే ఉద్దేశ్యంతోనే ఈ బిల్లు మీద చర్చను కొనసాగించడం, విమర్శలు చేయడం, విమర్శలు వినడం జరిగింది తప్ప మరొక ఉద్దేశ్యంతో కాదు. ప్రభుత్వం భూస్వాములకు అండగా ఉండి కౌలుదారులను తొలగించుకోడానికి కాలాన్ని పొడిగించింది అని చెప్పడం చాల శోచనీయమైన విషయం అని చెపుతున్నాను. సాధారణంగా ఏదైన శాసనం చేసేటప్పుడు ఆ శాసనం యొక్క పరిస్థితులు, పరిణామాలు తెలుసుకొని "సర్వేజనాః సుఖినో భవంతు" అనే సిద్ధాంతరీత్యా సర్వ మానవ కోటికి ప్రభుత్వంయొక్క పరిరక్షణ ఉంటూ, తద్రూపేణ అన్ని వర్గాల వారికి అన్ని సౌకర్యాలు కలుగజేయడమే ప్రభుత్వం యొక్క ఆశయం, ప్రజలయొక్క దృక్పథం అని సభ్యులకు తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఏదైనా శాసనం చేసేముందు ప్రభుత్వం యొక్క బాధ్యత ఏమిటంటే—ప్రజలయొక్క పరిస్థితులు గమనించి కాలానుగుణంగా వెడుతూ వుండాలి. ఇప్పుడు అది ఎక్కువగా చర్చించడం సమంజసం కాదు. మన దేశం ప్రాచీనంగా కూడ వ్యవసాయక

దేశం. వ్యవసాయక దేశం అగుటచేత మొట్టమొదట నుంచి దీనికే అగ్రస్థానం వహించడం. దీనిమీద అనేక పరిణామాలు రావడం జరిగింది. మన రైతుల యొక్క కృషిఫలితంగానే ఈరోజున మనం ఈ పరిస్థితికి వచ్చామని చెప్పక తప్పదు. ఇలాంటి శాసనం వచ్చినప్పుడు ప్రభుత్వపక్ష సభ్యులే కాదు, ప్రతిపక్ష సభ్యులే కాదు, ప్రజలు ప్రభుత్వము అందరూ విశాలదృష్టితో మనయొక్క పరిస్థితులు ఏమిటో తెలుసుకొని బిల్లు తయారుచేయాలి. అందుకోసమే యింతవరకు చర్చ జరుగుతూ వస్తున్నది. వీటన్నిటికీ మనకు ఒక authority ఉన్నది. వ్యావసాయకంగా చూసినా, రాజకీయంగా చూసినా అన్నిరంగాలలో కూడ భారతంలో ఉన్నటువంటి అన్ని సూచనలు సక్రమమైనవని చెప్పవచ్చు. అందులోనిది ఒక్క విషయం మాత్రం మనవిచేస్తాను. భారతంలో ఉద్యోగ పర్వంలో 39 వ అధ్యాయంలో విదురుడు ధృతరాష్ట్రునితో ఒక సందర్భంలో చెప్పాడు. ప్రభుత్వం అనండి, ప్రభువు అనండి ఒక శాసనం చేసేటప్పుడు ఏవిధంగా చూడాలి అనే ప్రశ్న వచ్చినప్పుడు ఈవిధంగా చెప్పాడు—తుమ్మెద పువ్వుకు ఆపాటం రాకుండా మకరందాన్ని గ్రోలేటట్లుగానే ప్రభుత్వం శాసనం చేసేటప్పుడు సర్వమానవకోటికి సౌకర్యం కలిగే ఆశయాలతోనే చేయాలి. అప్పుడే ఆ ప్రభుత్వాన్ని ప్రజలు హర్షిస్తారు అని చెప్పారు. ఇంకొకటి కూడ చెప్పారు. ఒక తోటమాలి ఉన్నాడు అంటే—చెట్లు పెంచడం, పుష్పాలు కోయించడం ఆ శ్రద్ధ, ఆ ప్రేమ వానికే ఉంటుంది. పైవారి నెవరినైనా వచ్చి పూలు కోసుకోమంటే మొక్కలు, ఆకులు కూడ తెంపేస్తారు. తోటమాలి పువ్వులు కోసేటప్పుడు చెట్టుకు ఆ పాటం రాకుండా ఏవిధంగా చేస్తాడో అదేవిధంగా ప్రభుత్వం ప్రజలదగ్గర డబ్బును సేకరించినప్పుడు అలాంటి ఉదారమైన ఆశయంతోనే చేయాలి అన్నారు. ఏదైన ఒకానొక కార్యం చేసేటప్పుడు దానిలో ఉండే ప్రయోజనాలు, అప్రయోజనాలు కూడ స్థూలంగా చర్చించుకొని, దానివల్ల దేశానికి ప్రజానీకానికి ఎలా సౌకర్యం కలుగుతుందో అలాచేయాలని విదురుడు దృతరాష్ట్రునితో చెప్పాడు. మనంకూడ ఏదైన శాసనం చేసినప్పుడు ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకొని పూర్వాపరాలు సాకల్యంగాచర్చించిన మీదటే సర్వమానవకోటికి సౌకర్యంగా ఉంటుందా లేదా అని ఆలోచించుకొని శాసనం చేయాలి. సర్వమానవకోటిని పరిరక్షించడమే కాంగ్రెసు ప్రభుత్వంయొక్క ఆశయం. అందుకోసమే యిదివరకు కూడ భూసంస్కరణలు తీసుకువచ్చారు. అప్పుడుకూడ యిదే చర్చ జరిగింది. 56 వ సంవత్సరంలో కర్నూలులో ఉండగా కౌలుదారు చట్టం తీసుకువచ్చారు. తరువాత ఆంధ్రప్రదేశ్ కు వచ్చినాము. తెలంగాణాకు, ఆంధ్ర area కు సమన్వయం చేసుకొని కౌలుదారు చట్టం తీసుకురావలెననే సమస్య వచ్చినది. అయితే దీనిలో ఉన్న fundamental difference ఏమిటంటే - ఆంధ్ర area లో ఉండే 11 జిల్లాలు యిదివరకు మద్రాసు స్టేట్ లో ఉంటూఉండేవి. భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో వ్యవసాయరంగంలో, land reforms లో అగ్రస్థానం వహిస్తున్నది Madras State. చాల forward State అని చెప్పవచ్చు. 1802 వ సంవత్సరంలో కారన్ వాలీస్ మొట్టమొదటగా Revenue settlement చేయడం జరిగింది. 1872

సంవత్సరంలో కౌలుదారీ Act తీసుకురావడం, Rent Recovery Act పెట్టడం జరిగింది. 1908 సంవత్సరంలో రైతుల రక్షణకోసం, జమీందారీ భూముల కోసం మద్రాసులో శాసనం చేశారు. అప్పటినుంచి జమీందారీలలో ఉండే యావన్మంది రైతాంగానికి హక్కు సిద్ధించింది. బొబ్బిలిరాజావారి ప్రభుత్వం కాలంలో 1933వ సంవత్సరంలో ఈనాముల అగ్రహారాల రైతులకుకూడ పరిరక్షణ జరిగింది. 1942 Act లో చిన్నచిన్న గ్రామాలలో రైతాంగానికి రక్షణయివ్వడం జరిగింది. మొత్తంమీద ఆ 11 జిల్లాలలో ఈ రోజున అంతా రైత్వారీ తప్ప జమీందారీలేదు, జాగీర్ దారీలేదు. ఏనాడో మేము advance స్థితిలో ఉన్నాము. తెలంగాణా పరిస్థితి అదికాదు. ఇంతకాలం యిది నైజాం పరిపాలనలో ఉన్నది. ఇటీవలనే యిక్కడ ప్రజానీకానికి రక్షణ కావాలనే ఉద్దేశ్యంతో జాగీర్ దారీ లేదా జమీందారీ, abolish చేశారు. 1908 వ సంవత్సరంలో రైతులకు రక్షణయిచ్చి మేము ఏ స్థాయిలో ఉన్నామో, ఆ stage లో యిప్పుడు తెలంగాణా area ఉన్నది. 50 వ సంవత్సరంలో రైతులకు రక్షణ అని Act తీసుకువచ్చారు. Protected tenants అని తీసుకువచ్చారు. అట్టిపరిస్థితిలో దానిని దీనిని సమన్వయం చేద్దాము అంటే - యిక్కడ తెలంగాణాలో ఉండే పరిణామాలు వేరు. ఈవేళ వీరు రైతురక్షణ అని ఏర్పాటుచేసిన బిల్లుచూస్తే ఇంకా వీళ్లు ఆంధ్రలో రైతాంగం ఉన్న Stage కి రాలేదు. ఆంధ్ర State లో agricultural sector భూసంస్కరణలు ఏ level లో ఉన్నాయో, ఆ level కి తెలంగాణావారు యింకా చాలదూరంలో ఉన్నారని చెప్పాలి. తెలంగాణాలో ఒకరకమైన విపత్కర పరిస్థితులు వచ్చినాయి. భూస్వాములను తీసివేయాలి. జాగీర్ దారులను తీసివేయాలి, తాలూకాదారులను తీసివేయాలి, దేశముఖ్ లను తీసివేయాలి, రైతులకు పట్టాలు యివ్వాలి, రైతులను రక్షించాలి అనే బ్రహ్మాండమైన విప్లవంవచ్చి, ఈ శాసనం చేయడం, ఈ ఏర్పాట్లు చేయడం జరిగింది. Protected tenants వగైరా జరిగాయి. దీనిని తీసుకువచ్చి ఆంధ్ర area లో పెట్టాలంటే చాల చిక్కులు వస్తాయి. రెండింటియొక్క పరిస్థితులు ఏమిటి ? తెలంగాణాలో land reforms ఏ పరిస్థితిలో ఉన్నవి. దీనికి అది కలపాలా ? లేక దానిని దిగువకు తీసుకురావాలా ? అనే బ్రహ్మాండమైన సమస్య దీనిలో ఉత్పన్నం అయిఉన్నది. దీనికోసమే చర్చలు జరుగుతూ వస్తున్నాయి. ఎంతకాలంనుంచో రైతులకు కౌలుదారులకు అవినాభావ సంబంధం ఉండి వేలాది కుటుంబాలు సుఖజీవనంచేస్తూ ఉండేటప్పుడు యిప్పుడీబిల్లు తీసుకువస్తే కొన్ని వేలాది కుటుంబాలు ఏమైపోతారో వాళ్ళకు ఏగతి పడుతుందోననే భయంతో వారి పరిరక్షణకోసం మేము నిదానం చేస్తున్నాముగాని మరొక కారణం కాదు. మా area లో ఎకరము, రెండెకరాలు కలిగి ఎన్నో వేలాది కుటుంబాలు అదే వృత్తిగా జీవిస్తున్నాయి. ఈ బిల్లు చూసినట్లయితే ఏ రైతుకూడ వాళ్లకు భూమి యివ్వరు. అప్పుడు వాళ్ళగతి ఏమిటి ? వాళ్లకు వృత్తి ఎలా కల్పిస్తారు ? వాళ్ళు ఏవిధంగా బ్రతకాలి ? మా area లో ఒకవర్గం ఉంటే వాళ్ళతాలుకు బీదవాళ్ళే వాళ్ల భూములు దున్నుతూ ఉంటారు. అలాగ ఎక్కడెక్కడైతే భూస్వాములు ఉన్నారో వాళ్లతాలుకు బంధుకోటిలోవాళ్లో, లేదా వాళ్లతాలుకు కులాలవాళ్లో చేస్తూన్నారు, అలా అన్యోన్యంగా జరుగుతూఉన్నది. ఈబిల్లు వచ్చినట్లయితే

రైతులకు రక్షణవస్తుంది అనుకుంటున్నారు. రైతుకు రక్షణ రావడంకంటె కౌలుదారులకు ప్రమాదమైన పరిస్థితులు వస్తాయి. వేలాది లక్షలాది కుటుంబాలు ఉన్నాయి. వాళ్ళయొక్క భవిష్యత్ ఏమిటి? వీళ్ళకు ఏవిధంగా రక్షణ కల్పించాలి? ఏస్థాయిలో తీసుకువచ్చి సమన్వయం చేయాలనే ఉద్దేశ్యంతోనే యింతవరకు చర్చలు జరుగుతూ వస్తున్నాయి. అంతకంటే వేరే తప్పు ఉద్దేశ్యంతో గాని కౌలుదారులను ఏవిధంగానైనా వెళ్ళగొట్టాలని ఉద్దేశ్యంతోగాని చేసినది కాదని తమద్వారా సభ్యులకు చెపుతున్నాను. అందుచేత ప్రభుత్వం ఒక సంవత్సర కాలం గడువుతీసుకుని, ఈ గడువులోపల తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలోని రైతుల సాధకబాధకాలు తెలుసుకుని ఒక సమన్వయ చట్టాన్ని తీసుకువస్తే బాగుంటుంది. ఆ విధంగా చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అనవసరమైన చర్చ లేకుండా, దీనిని ఏకగ్రీవంగా అంగీకరించవలసిందిగా తమద్వారా సభను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

* శ్రీ యస్. జగన్నాథం (నరసన్నపేట):—అధ్యక్షా, 'సక్రమమైన ఆక్టు తీసుకువస్తాం, సక్రమమైన ఆక్టు తీసుకువస్తాం' అని నాలుగు సంవత్సరాలనుండీ ప్రభుత్వం చెబుతూనే వున్నది. కాని, యింకా కాలాన్ని పొడిగిస్తూ పోతున్నారు. దీనికిగల కారణాలేమిటో అర్థంకావడంలేదు. 'టెనెన్సీ ఆక్టు' అని వేరు పేరు పెట్టారు గాని యిది టెనెంట్సుకేమీ వుపయోగకరంగాలేదు. భూస్వామందులకు మాత్రం టెనెంట్సును భూమినుండి తొలిగించడానికి అవకాశం కన్పిస్తున్నదని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. కౌలుదార్లకు రశీదులు యివ్వకుండా ఏవోసాకులతో మభ్యపెట్టి, కౌలుదార్లను తమ చేతిలో కీలుబొమ్మలుగా వుంచుకొనడానికి ప్రయత్నిస్తున్నారు. గట్టిగా రశీదుకొరకు అడిగితే నువ్వు భూమిలోంచి వెళ్లిపో అంటున్నారు. దీనిని పరిష్కరించడానికి పూనుకుంటారా! అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇంక తహసిల్దారు చేతిలో యీ ఎంక్వాయిరీస్ చేసే బాధ్యత యివ్వడం మంచిది కాదు. మునసబు కరణాలకు యిస్తూ సవరణ తీసుకువస్తామన్నారు. ఇంతవరకూ తీసుకురాలేదు. మునసబు కోర్టుగాక తహసిల్దారు కోర్టుకు వెడితే ఎక్కువ ఖర్చు అవుతున్నది టెనెంటుకు. తహసిల్దార్లుకూడా భూస్వామందులకు లోబడిపోతున్న పరిస్థితులున్నాయి. గనుక యీ ఎంక్వాయిరీస్ చేసే బాధ్యత వారినుండి తప్పించాలి. మునసబుచేతిలో దీనిని పెడితే కౌలుదారుకు కొంతవరకు న్యాయం జరుగుతుందని నేను భావిస్తున్నాను. ఆ విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను.

* శ్రీ యల్. లక్ష్మణదాసు (పాతపట్నం):—అధ్యక్షా, కౌలుదారీ చట్టం విషయంలో ప్రభుత్వం వాయిదాలు వేస్తూపోతున్నదని ప్రతిపక్ష సభ్యులు చెప్పడం కొంత విచారంగావుంది. ఇందులో ఆలస్యమేమీలేదు. ప్రభుత్వం ఎంత పట్టుదలతో వ్యవహరిస్తున్నాదో తామందరికీ తెలుసు. జాయింటు సెలక్టు కమిటీలో కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు, అందరుకలసి వున్నారనే విషయంగూడా తమకు తెలుసు. కౌలుదారుకు రక్షణ కలిగించవలయుననే వుదేశంతోనే ఒక్కొక్క శాసనం రూపొందించాలని ప్రభుత్వం మరొక్క

సంవత్సరం గడువును కోరుతున్నది. భూసంస్కరణలు అమలులోనికి తేవాలనే విషయంలో ప్రభుత్వం ఎంతో పట్టుదలగా వ్యవహరిస్తున్నది. ఇందులో ఎవరూ అనుమానపడవలసిన అవసరంలేదు. కేవలం భూమితోనే ఆగకుండా యితర ఆస్తులపైకి కూడా మనం వెళ్లవలసి వున్నది. భూసంస్కరణల అనంతరం ఏ విధంగా యితర ఆస్తులపై పరిమితులు నిర్ణయించాలనే విషయంకూడా ప్రభుత్వం యోచించవలసి వుంటుంది. ప్రభుత్వం ఆ విధమైన నిర్ణయాలు గైకుంటుందని నాకుసంపూర్ణమైన విశ్వాసం వుంది. దీనివలన భూస్వాములందు మేలు కలుగుతున్నది, అన్నారు జగన్నాథంగారు. రైతునుండి భూమితీసుకొనడానికి వీల్లేదని చెప్పారు. కాని, ఆ రైతే దానిని విడిచిపెడితే ఎవరు ఏమి చేయగలరు ?

*శ్రీ జి. బాపనయ్య (నిడుమోలు):— లక్ష్మణదాసుగారి అనుభవంలో ఎంతమంది ఆ విధంగా చేశారో చెబితే సంతోషిస్తాము.

శ్రీ యల్. లక్ష్మణదాసు:— లెక్కలు చెప్పడంవలన ప్రయోజనం లేదు. అయితే గతంలో అటువంటివేమీ జరగలేదని కాదు, జరిగాయి. కాని అటువంటివి చాలా తక్కువ. అయితే శాసనం చేస్తున్నప్పుడు అందులో అనేక అవరోధాలు వస్తాయి. ఈనాములరద్దు శాసనం తీసుకువచ్చినప్పుడు అనేక అవరోధాలు కలిగాయి. సుప్రీంకోర్టు 'కాదు' అంటే ప్రభుత్వం వెంటనే అనుకూలమైన మరొక శాసనాన్ని వేసి రైతాంగానికి రక్షణ కల్పించడానికి ప్రయత్నించిందనే విషయం తమకుతెలుసు. ఈ శాసనాన్ని కూడా త్వరగా చేయాలనే విషయంలో నేనుకూడా ఏకీభవిస్తాను. ఏదో ప్రమాదంవస్తుందని కృష్ణం రాజు బహదూర్ గారు భయపడుతున్నారు. ప్రమాదమేమీ జరగదని చెబుతున్నాను. ప్రతిపక్ష సభ్యులు కూడా యిందులో ఎటువంటి ఆటంకాలు కల్పించకుండా ఈ శాసనాన్ని త్వరగా చేయడానికి ప్రభుత్వంతో సహకరించ వలసిందిగా వారికి సవినయంగా మనవి జేస్తున్నాను. రైతులకు సంబంధించి ప్రతిపక్ష సభ్యులు గట్టిగా మాట్లాడుతూవుంటారు. సంతోషం. అలాగే యితర ఆస్తుల విషయం వచ్చినప్పుడు కూడా వారు అలాగే మాట్లాడితే బాగుంటుంది. ప్రతి పక్షంలోని గౌరవసభ్యులు ఎంతసేపు భూసంబంధమైన ఆస్థులపై పరిమితులను గురించి మాట్లాడుతున్నారేకాని ఇతర సంబంధమైన ఆస్థులను గురించి ఏమి చెప్పకపోవడం విచారకరమైన విషయం.

*శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అలా అనేబదులు వారు ఏ విధమైన శాసనం పట్టణాలలోని ఆస్థులను గురించి రేపు, ఎల్లుండి, అవతల ఎల్లుండి తీసుకురాదలచుకున్నారో చెబితే బాగుంటుంది.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:— సోషలిస్టు సమాజాన్ని స్థాపించుకోవాలంటే భూములపై పరిమితులను పెట్టటమే కాకుండా దేశంలోని ఇతర ఆస్థులపైకూడా పరిమితులను పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశం, భూములపైన పట్టణాలపైన ఆస్థుల

పైన ఎటువంటి పరిమితులను పెట్టాలనే విషయమై పెద్దలైన విశ్వనాథంగారు ఎంతో ముందుకు పోతున్నామనుకునే కమ్యూనిస్టులు ఏమైనా సూచనలు చేస్తే బాగుంటుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—మొన్న నేను ఒకటి మనవి చేసాను. 20, 25 లక్షల రూపాయలు రేటబుల్ కెపాసిటీ ఉన్న ప్రతి ఇన్‌డస్ట్రీని పబ్లిక్ సెక్టరులో పెట్టాలనే విషయాన్ని కాంగ్రెసు పార్టీవారు ఏమైనా అంగీకరిస్తారా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—పరిశ్రమలను జాతీయం చేయాలనేది కాంగ్రెసు సిద్ధాంతం. తాత్కాలికంగా కొంత encourage చేయాలనే ఉద్దేశంతో కొంత వరకు ప్రయివేటు సెక్టరులో ఇనడస్ట్రీస్ ఇస్తున్నారు, ultimate గా 1930 లోని కాంగ్రెసు కరాచీ తీర్మానం ప్రకారం నేషనలైజ్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇతర properties విషయమై సలహాలు ఇవ్వాలని కోరుతూ విరమిస్తున్నాను.

* శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—అధ్యక్షా, ఈ బిల్లు సందర్భంలో ప్రభుత్వ పక్షంలోని అనేకమంది సభ్యులు మాట్లాడుతూ చాలా విలువైన బరువైన అభిప్రాయాలను ఈ సభలో తెలియ జేసారు. నాకంటే చాలా ఎక్కువగా భారత మహా భాగవతాదులతో బాగా పరిచయం కలిగి వేదాంత సారాన్ని బాగా గ్రహించ గలిగిన పెద్దలు తుని రాజాగారు ఐహికాముష్మిక చింతతో చాలాసేపు మాట్లాడి చివరకు ఈ బిల్లు ఒక సంవత్సరం తక్కువ కాకుండా వాయిదా వేయాలని కోరారు, రైతుల తరఫున నిలబడి రైతుపోరాటాలు జరిపిన లక్ష్మణదాసుగారు అనేక మాటలు చెప్పి మిగతా ఆస్తులపై కూడా పరిమితులు పెడితేనేకాని ఆ షరతు అంగీకరిస్తేనేకాని అది జరిగేవరకు దానిని వాయిదావేస్తే బాగుంటుందని అనలేదు. కాని అది జరిగిన తరువాత ఇది జరుపుదాం, దానిని అంగీకరిద్దామనే భావాన్ని కనబరచారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—నేను ఖచ్చితంగా చెప్పాను. దానిని వెంటనే శాసనంచేసి వచ్చే నాలుగు సంవత్సరాలలో ఇతర properties మీదకు వెళ్లాలని, వేగంగా చేయాలని విజ్ఞప్తి చేసాను, దానికి దీనికి link పెట్టలేదు. ఆ అభిప్రాయం మార్చుకోవాలని కోరుతున్నాను.

* శ్రీ కె. గోవిందరావు:—లక్ష్మణదాసుగారు తిరిగి తెలియజేసిన తరువాత మాకు బోధపడింది, వారు ఈ సందర్భంలో తెచ్చే ఎటువంటిబిల్లునైనా కమ్యూనిస్టుపార్టీ బలపరచగలదని మనవిచేస్తున్నాను. లక్ష్మణదాసుగారు కూడా అటువంటి బిల్లులను వేగంగా ఆ టం క ప ర చ కుం డా బలపరుస్తారని ఆశిస్తున్నాను. ఈ సందర్భంలో మే మందరము చాలా కాలంగా సక్రమమైన సవ్యమైన బిల్లు రావాలని ఇపుడున్న చట్టం ప్రయోజనకరంగా లేదని పరిమితమైన ప్రయోజనాలు కలిగి ఉందని కవులు దారుల చాలా స్వల్పసంఖ్యలో ఉన్నారని అందువల్ల తెలంగాణాలోవున్న రక్షిత కవులుదారుల పద్ధతిలోకాని మరొక

పద్ధతిలో కాని అభివృద్ధికరమైన అంశాలుంటే అటువంటివి తీసుకువస్తే జాగ్రత్తగా ఆలోచించి మన ప్రాంతాలకు అనుగుణంగాను మన ప్రాంతంలోని రైతులు, భూస్వాముల సంబంధాలను దృష్టిలో పెట్టుకుని చట్టంగా చేసుకోవాలని అంటూ వచ్చాము. దీనికి తునిరాజాగారు ఎందుకు అభ్యంతరం చెప్పారో అర్థంకావడం లేదు. వారి మనస్సులో ఒక ఉద్దేశం ఉంది, అన్ని వర్గాలకు ఎవ్వరికి దెబ్బ తగలకుండా సర్వమానవ కల్యాణం జరగ్గాలని వారు అంటారు. ఎవరికి నష్టం రాకూడదు, అయితే ఆ రకమైన బిల్లు తయారుచేయడం సాధ్యం కాదేమో అనుకుంటాను. ఒక ఫ్యాక్టరీలో వర్కర్లకు minimum wage నిర్ణయించడం వల్ల మేనేజిమెంటుకు margin of profit తగ్గుతుంది. ఆ కారణంగా వారికి బాధ కలుగవచ్చును, ఎవరికి బాధ కలుగకుండా చట్టం తీసుకువచ్చి ఏ రకంగా సోషలిజం తీసుకురాగలరో నాకు తెలియదు. వచ్చే శాసన సభ సమావేశంలో సక్రమమైన సమగ్రమైన బిల్లును తీసుకువచ్చి రైతులకు ఆ మేరకైనా రక్షణ కలిగించాలని కోరుతున్నాను. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ రోజున వున్న చట్టం వరకట్న నిషేధ చట్టం ఎంత సవ్యంగా అమలు జరుగుతున్నదో అంతే అమలు జరుగుతోందనే విషయం నేను వేరుగా చెప్పవలసిన అవసరంలేదు. వరకట్న నిషేధం గురించి పట్టు పట్టితే వరుడు దొరుకడు. ఈ చట్టంపై పట్టుపట్టితే భూమి దొరుకదు. కారణం ఏమైనప్పటికి మా విశాఖపట్నం జిల్లాకు సంబంధించినంతవరకు అమలు జరిగినతీరు చూస్తే చాలా పరిమితమైన పద్ధతులలో అమలు జరుగుతున్నదని తెలియజేస్తున్నాను. దేవాదాయాలు, absentee land lords, బలహీనులు, ఇలాంటి స్వల్ప సంఖ్యలో వున్న భూస్వాముల వద్దనే రైతులు సాగు చేస్తున్నారు. దారుణమైన పరిస్థితి ఏమిటంటే ఎవరికీ కవుళ్లు కదపాలు లేవు, రేపు పిటిషన్ పెడితే తన చేతుల్లో ఒక్క కాగితం ముక్కకూడా సాగు చేస్తున్నట్లు రైతువద్ద లేదు, సాగుబడి రిజిస్టరులో కూడా అతనిపేరు ఉండదు. ఏమీ లేనప్పుడు రక్షణ ఎలాగ అన్నది ప్రధానమైన సమస్య ఈనాడు చాలామంది తొలగించబడడానికి కారణం ఏమిటి?. ఇంతకు ముందుగా వున్న చట్టంలో రైతు ఒక్క నయాపైస బాకీవున్నా అతనిని తొలగించవచ్చు. ఈసంవత్సరానికే కాకుండా యింతకు ముందు సంవత్సరాలకు సంబంధించి కూడా శిస్తులో నయాపైస కట్టవలసి వున్నా రైతునుంచి ఆ డబ్బు యిప్పించడమే కాక అతనిని తొలగించడానికి కూడా చట్టంలో అవకాశం ఉంది. రైతును తొలగించడానికి కావలసిన ప్రొసీజర్ ఇందులో కట్టుదిట్టంగా పెట్టారు. ప్రధానమైన లోపం ఏమిటంటే- ఏ కవులుదారునకైతే రక్షణ కల్పించడానికి చట్టం తీసుకువచ్చారో ఆ కవులు దారును తొలగించకూడదని మాట వరుసకు కూడా అందులో లేదు. కవులుదారుకు రక్షణ అనేమాట చట్టంలో నిర్దేశం కాలేదు. రైతును అక్రమంగా వెళ్లగొడితే తహసిల్దారు వద్దకుపోయి పిటిషన్ పెట్టడానికి లేదు. నాకు సంబంధం లేదు, నీవు బాకీ వుంటే వసూలు చేసి నిన్ను వెళ్లగొట్టే అధికారమే నాకుఉంది, నిన్ను వెళ్లగొట్టకుండా చేసే పిటిషను తీసుకునే అధికారం నాకు లేదు అంటాడు. క్రిమినల్ కేసు పెట్టుకోవాలన్నా వీలులేదు. శిస్తు చెల్లించక పోవడంవల్ల భూమిలో వుండడానికి వీలులేదు అంటాడు. ఈ

ప్రధానమైన లోపాన్ని రికార్డుకాని అనేక ముూజువాణీ కవుళ్లను దృష్టిలో పెట్టుకొని రాబోయే బిల్లులో ఏర్పాట్లు చేయకపోతే ప్రయోజనం ఉండదని మనవి చేస్తున్నాను.

విశాఖపట్టణం జిల్లాలో మాకు కొన్ని కాంప్లికేషన్సు వస్తున్నాయి. మాకు మొఖాసాలు కొన్ని ఇనాం అగ్రహారాలు ప్రభుత్వం వశపరచుకున్నవి కొన్ని, సర్వే అయినవి కొన్ని, సెటిల్మెంటు పూర్తయినవి కొన్ని ఉన్నాయి. అలాంటప్పుడు 1956 ఇనాముల అబాలిషన్ చట్టం ప్రకారంగా కొన్ని పూర్తి ఇనాం అగ్రహారాలుగా నమోదు కాకపోవడంవల్ల 2/3: 1/3 ఫార్ములా పెట్టి 1956 ఇనాముల రద్దు చట్టం ప్రకారం ఉన్నటువంటివి కొన్ని కేసులు వీటన్నిటిలో జరిగేది ఏమంటే ఒక వైపున రక్షణ కల్పిస్తున్నామని చెప్పినప్పటికి ఆచరణలో రైతును వెళ్లగొడుతూ ఉంటే అడ్డుపడే శక్తి కూడా లేకపోతున్నది. ఇది వాస్తవమైన విషయం. దీనిని గురించి జాగ్రత్తగా ఆలోచించవలసి ఉన్నది. ఇందులో రెండు రకాలుగా ఉన్నాయి. ఏటికొప్పాక దగ్గర చిన్నాపురం తగవులు ఉన్నవి. ఏటికొప్పాక post-36 inam ఎస్టేటు. ఒక వైపు నుంచి అసిస్టెంటు సెటల్మెంటు ఆఫీసరు దగ్గర సెటల్మెంటు ఆపరేషన్సు జరుగుతున్నాయి. అసిస్టెంటు సెటిల్మెంటు ఆఫీసరు దగ్గర సెక్షను 11 క్రింద పట్టాల కోసం రైతులు దరఖాస్తులు పెట్టారు. రైతులు చిరకాలంగా వందల సంవత్సరాల నుంచి సాగుచేస్తున్నారు. అయితే అసిస్టెంటుసెటిల్మెంటు ఆఫీసరు దగ్గర పిటిషన్సు అన్ని ఫైలు కాబడి విచారణ సాగుతున్న కాలంలో అంతకు ముందున్న కేసులను ఆధారం చేసుకొని మొత్తంపైన హైకోర్టు వరకు వెళ్లి భూస్వాములు చాల పలుకుబడి కలిగినవారు రాజకీయంగా అనేక విధాలుగా ముందుకు వచ్చామని చెప్పుకు నేవారు మొత్తంపైన ఏవిధంగా నైతేనేం హైకోర్టులో తమకు అనుకూలమైన డిక్రీలు సంపాదించారు. జరిగింది ఏమిటి? ఒకవైపున అసిస్టెంటు సెటల్మెంటు ఆఫీసరు దగ్గర విచారణ పెండింగులో ఉండగా ఏ సివిలు కోర్టుగాని, హైకోర్టుగాని, సుప్రీంకోర్టుగాని దాని విషయంలో ఒక నిర్ణయం చేయడానికిగాని ఫలానా వారికి పట్టా యివ్వాలి, ఫలానా వారికి యివ్వకూడదనిగాని చెప్పే హక్కు తీసిపారేశాము Estate Abolition Act లో. ఒక వైపున ఈ విధముగా ఉన్నా కూడా మరొక వైపు నుంచి కోర్టులో తీసుకు రావడంలో అసిస్టెంటు సెటల్మెంటు ఆఫీసరు ఏమంటున్నాడంటే "హైకోర్టు ఒక వైపునుంచి తీర్పు యిస్తూంటే నేను ఏమి చెప్పడం" అని చెప్పే అసహాయ పరిస్థితి వచ్చింది. నిజంగా రక్షణ యివ్వదలచుకుంటే ప్రభుత్వము సుప్రీంకోర్టుకి వెళ్లి, దానికి అపీల్ చేసి దానిని కాదనిపించడానికి అందులో లోపాలను ఎత్తి చూపించి సుప్రీంకోర్టులో న్యాయం పొందడానికి రక్షణ కల్పించడానికి అవకాశం ఉన్నది. ఇది ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చాం, సంవత్సరం క్రితం నుంచి యిది జరుగుతున్నది. రెవిన్యూ మినిస్టరుగా శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు ఉన్నప్పుడు పిటిషను యిచ్చాము. ఇవన్నీ జరిగిన తరువాత లా డిపార్టుమెంటు న్యాయంగా ఆలోచించి సుప్రీంకోర్టుకు వెళ్లడానికి అవకాశం ఉన్నప్పటికీ యింత

వరకు అమలు జరగడం లేదు. రైతుకి రక్షణ కల్పించవలసిన సందర్భం వచ్చినప్పుడు మాత్రం తగిన చర్యలు కట్టుదిట్టంగా చేయకపోవడం మూలంగా యీ విధమైన యిబ్బందులు వస్తున్నాయని నేను మనవి చేస్తున్నాను. ఇవి మునుముందు చట్టం తెచ్చేటప్పుడు దృష్టిలో ఉంచుకుని తేవాలని మనవి చేస్తున్నాను. ఇక చిన్న చిన్న విషయాలున్నాయి. ఇందాక సోదర సభ్యులు చెప్పినట్లు తహశీల్దారుకు మొత్తం అప్పచెబితే చాల చిక్కు ఉంది. స్థానికంగా ఉంటారు. బలం ఎవరికి ఉంటే తహశీల్దారు వారిమాట ఒప్పుకోకతప్పదు. డబ్బు అనండి, అధికారం అనండి, పలుకుబడి అనండి, ఏ కారణం అయినప్పటికీ తహశీల్దారు చేతిలో పెట్టడం వల్ల న్యాయం జరగడానికి అవకాశం లేదు. ఇక అమాయకమైన రైతు వందయిస్తే అవతలపార్టీ దానికి రెండంతలు యిచ్చినా పుచ్చుకోడానికి తహశీల్దార్లు సిద్ధంగా ఉన్నారనుకోండి. ఇవ్వడానికి అవకాశం లేని పేద కౌలుదారు ఆరకమైన దానికి సిద్ధపడలేడు. అటువంటి పరిస్థితిలో మొత్తం సివిలు కోర్టుకు యివ్వడం మంచిదని నాకు అనిపిస్తుంది. ఇక Rent విషయం చాల దారుణంగా ఉంది మా ప్రాంతాలలో చెరుకు పండించేచోట్ల ఎకరానికి రూ. 500 ల నుంచి రూ. 700 ల వరకు (అన్నిచోట్లా ఉందని చెప్పను) కమర్షియల్ క్రాప్స్ పండించే ప్రాంతంలో 500 నుంచి 700 వరకు ఉండడం, మొట్టమొదటే అడ్వాన్సుగా చెల్లించే పద్ధతి ఉంది. ఇది చాలా దారుణమైన ఎప్పుడో ఫ్యూడల్ రోజులలో అమలులో ఉన్న పద్ధతి అమలులో ఉంది. రేపు తీసుకు వచ్చే శాసనంలో వీటిని దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత త్వరలో సవరణలు చేయాలని కోరుతున్నాను. అన్ని శాసనాలు వచ్చిన తరువాత తెద్దామని వాయిదా వేయించడానికి అవతల పక్షంలో వారి సన్నిహితులు పట్టు పట్టినప్పటికీ కూడా లెక్కచేయక మంత్రిగారు మొదటి నుంచీ తెలంగాణాలోని రైతులకు పనికి వచ్చే అంశాలను అమలు పరచడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ జి. సి. కొండయ్య (నెల్లూరు):—అధ్యక్షా, కౌలుదారుల రక్షణ చట్టాన్ని సమన్వయం చేసి సంపూర్ణమైన చట్టంగా తయారు చేయడానికి కాల వ్యవధి కోరుతూ ప్రభుత్వం ఒక ప్రతిపాదన మనముందు పెట్టారు. ఈ సందర్భంలో మిత్రులు అటువైపున, ఇటువైపున చట్టంలోని లోపాలను గురించి ఆ లోపాలను అవకాశం చేసుకొని సవరించి ప్రభుత్వం ఉద్దేశించిన ఆశయాన్ని నెరవేర్చడం కోసం చేసే ప్రయత్నాల గురించి వివరించారు. బహుశా ఒక సంఘం పునర్నిర్మాణం సాగుతున్నప్పుడు ఆర్థిక సంబంధాలను సాంఘిక సంబంధాలను తారుమారుచేసి ఒక నవ్య సమాజమును నిర్మించడం కోసం వేసే పునాదులలో ప్రతి చట్టానికి కలిగే యిబ్బందులే కౌలుదారుల రక్షణ చట్టానికి కలుగుతవని నేను అనుకుంటున్నాను. ప్రొహిబిషను చట్టం చేశాము. అదే విధముగా యితర చట్టాలను చేశాము. కాని వేల సంవత్సరాలనుంచి ఒక పద్ధతికి అలవాటు పడ్డ మనుష్యులు ఈ చట్టంలో సూచించబడిన న్యాయాన్నిగాని ధర్మాన్నిగాని అనుసరించడం కోసం అలవాటు పడలేదు. దానిని తిరస్కరించి లాభాలను పొందడానికి

కోసం ఒకవర్గ ప్రజలు అప్పుడే ప్రయత్నం చేస్తూంటారు. అదే విధముగా కౌలుదారుల రక్షణ చట్టంలో కూడా నాకు తెలిసినంతవరకు ప్రభుత్వం నిర్ణయించిన కౌలు రేట్లకంటే యింకా తక్కువ రేట్లు తీసుకునే పద్ధతిని ఎవరు కల్పజేశారని ఆలోచించవలసి వస్తే భూమిమీద ఆధారపడ్డ కౌలుదారులు ఎంతతక్కువ రేట్లయినా తీసుకొనడానికి సిద్ధంగా ఉన్నారు. ఒడంబడిక లేకుండా రాతకోతలు లేకుండా భూస్వాముల దగ్గర భూములను తీసుకొనడానికి కౌలుదారులు సిద్ధంగా ఉన్నారంటే యీ లోపం ప్రభుత్వానిది కాదు; ఈ చట్టాన్ని ఉద్దేశించిన పెద్దలది కాదని మనం గుర్తించవలసి వుంటుంది. సమాజంలోని ఆస్తి సంబంధాలను మార్చుతున్నప్పుడు మార్పులో కలిగే అవస్థలనుసరిగా రెండు వర్గాలు అర్థం చేసుకోక పోవడము, సమన్వయం చేసుకొని కొద్ది కొద్దిగా అలవాటు పడడం సాధ్యం కానప్పుడు తాత్కాలికంగా కలిగే బాధలకు లొంగిపోయిన ప్రజలు యిటువంటి నష్టానికి కూడా గురిఅవుతున్నారు. నా అనుభవంలోకూడా భూస్వాముల ఒత్తిడికన్న కౌలుదారుల బలహీనత, వారిలో అనైకమత్యం, చట్టం వల్ల ప్రయోజనం పొంది రక్షించుకోవాలనే చైతన్యం లేకపోవడం వల్లనే యిటువంటి యిబ్బందులు వస్తున్నాయని చూచాను, అందువల్ల చట్టంలో లోటు వున్నప్పుడు అమలులో ప్రభుత్వ ఉద్దేశం నెరవేరడానికి, చట్టం ప్రయోజనం కౌలుదారులకు అందజేయడానికి ప్రభుత్వము ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నం చేయవలసి వుంటుంది. చట్టంలో లోపాలు లేవాఅంటే చట్టంలో లోపాలు ఉన్నాయని అర్థం చేసుకుంటున్నాను తహసీల్దారుకు వదలిపెట్టడం కౌలుదారులకు అంత క్షేమం కాదని అభిప్రాయపడుతున్నాను. నా అనుభవం కూడా అదే. కారణం ఏమంటే స్థానిక పలుకుబడికిమించి వుండగల తహసిల్దారులు కొద్దిమందేఉన్నారని నాసొంత అభిప్రాయము. తహసీల్దారు అనే ఆయన కొన్ని గ్రామాలున్న తాలూకాకు సంబంధించిన అధికారి. ఆ తాలూకాలో ఉన్న భూస్వాములు అక్కడ సాంఘిక శక్తుల రాజకీయవాదుల పలుకుబడిని ఒత్తిడిని తిరస్కరించి యీ చట్టంయొక్క ఉద్దేశ్యాన్ని అమలు పరచగలిగిన నైతిక బలం, చట్టసమ్మత జ్ఞానం ఉన్న మనుష్యులు చాల తక్కువమంది లభిస్తున్నారని అభిప్రాయ పడుతున్నాను. ఈ కారణం వల్లనే చట్టం ఉద్దేశ్యం నెరవేర్చేశక్తి ఆయనకు లేకుండా చేయడానికి సాంఘిక శక్తులు ప్రయత్నం చేయడంవల్ల చట్టంలో అనేక లాభదాయకమైన అంశాలు అమలు జరగకపోవడం జరుగుతున్నదని అభిప్రాయ పడుతున్నాను, తెలంగాణా ఆంధ్ర కౌలుదారుల హక్కులలో, భూమికి సంబంధించిన సంస్కరణలలో కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయి. వాటిని సమన్వయం చేసి ఒక సర్వతోముఖ చట్టం తీసుకువచ్చినప్పుడు యీ విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది. సివిలు కోర్టుకు వదిలేస్తే అనేక బర్డన్సుతో బాధపడుతున్న సివిలుకోర్టు తహశీల్దారు చాలకొలది కాలంలో పరిష్కరించ గలిగిన సమస్యలను సంవత్సరాల కొలది పొడిగించితే నష్టం వస్తుందనే సమస్య ఉన్నది. ఆ విధంగా రాకుండా చేయడానికి అవసరమైన పరిధులను పెట్టి చట్టం ఉద్దేశించిన సూత్రాలు ఏ పరిస్థితులలోను అధికారులు వమ్ము చేయ వీలులేని నిబంధనలు ప్రవేశపెట్టాలని అభిప్రాయ పడుతున్నాను.

*( Mr. Speaker in the Chair )*

రాతలు కోతలు లేవు కాబట్టి భూమిని సాగుచేసుకోవడానికి వీలు లేదని సాగనంపే పద్ధతి లేకుండా చేయవలసిన అవసరము వున్నది. రైతులు రాత కోతలు అడగలేని పరిస్థితిలో వున్నారు. కౌలుదారుల చట్టాన్ని అవకాశముగా తీసుకొని ఇంకొక వర్గము తలఎత్తు తున్నది. సాంఘిక రంగములోను, ఆర్థిక రంగంలోను మధ్యవర్తులు ఉత్పన్న మవుతున్నారు. 20, 30 ఎకరాలు కలిగిన భూస్వామి కౌలును ఇచ్చినట్లయితే records లో భూస్వామిగా register అయి వుంటుంది. భూసంస్కరణల చట్టము వల్ల ఇతర చట్టాల వల్ల ఆ భూస్వామికి ఇబ్బంది కలుగుతుందని మద్య ఒక దళారిని ఏర్పాటు చేస్తున్నాడు. భూస్వామికి ఈయన నమ్మకస్తుడవుతాడు. ఈ దళారి ఒక పెద్ద రౌడి అయివుంటాడు కొంత మంది మనుష్యులను పోగుచేయ గలిగిన శక్తి కల్గివుంటాడు. ఈయన సబ్ కౌలుదారు అన్నమాట. లోపాయి కారిగా ఏమి చేసుకొంటారో తెలియదు కాని ఆచరణలో ఇటువంటి మధ్య దళారులు తల ఎత్తుతున్నారు. ఈయన అయిదుగురినో, ఆరుగురినో కౌలుదారులను ఉత్పత్తి చెస్తాడు. రాతపోతలుండవు. నాకు తెలిసిన ఒక గ్రామములో మధ్యదళారులు తయారయి కౌలుదారు చట్టమువల్ల వచ్చే లాభాన్ని కౌలుదారులకు అందకుండా చేస్తున్నారు. సమగ్ర మైన చట్టము చేసేటప్పుడు ఇటువంటి వారు తల ఎత్తడానికి వీలు లేకుండా చేయవలసిన అవసరము వున్నది. కాంగ్రెసు పక్షమువారు ప్రతిపక్షమువారు చేసిన సూచనలను వమ్ము చేయాలనే అభిప్రాయముతో వున్నారని అభిప్రాయ పడనక్కర లేదు. కొంత టైము ఇవ్వవలసినదని ప్రభుత్వమువారు అడుగు తున్నారు. ఈ సంవత్సరములోపల చేయ లేమో, ఇంకా వాయిదా కోరతా రేమో అనే ఆరోపణ కొంత మంది చేశారు. అటువంటి అనుమానము ఏమీ అక్కర లేదు. ఒక సంవత్సరము వరకు వాయిదా వేసినా ఒక్క రోజులో చేయకూడదని ఎక్కడ లేదు. ఒక నెల, రెండు నెలలు అనే ప్రశ్న కాదు. భూస్వాములే కాదు కౌలుకు ఇచ్చుకొనేది. వ్యవసాయం మీద గిట్టు బాటు జరగదేమో అని కొంత పట్టణాలకు పోయి పనులు చేసుకొనే వారు కౌలుకు ఇస్తారు. అటువంటి వారి సమస్యలు చూడవలసి వుంటుంది. ఒక సంవత్సరము లోపలనే సమన్వయ చట్టము తీసుకొని రావడానికి ప్రభుత్వము ప్రయత్నము చేయగలుతుందనే ఆశ నాకు వుంది. భూసంస్కరణల చట్టము అమలులోకి రాకుండా ఈ కౌలుదారీ చట్టము జయప్రదమవుతుందనే ఆశ నాకు లేదు. కౌలుదారీ చట్టము రైతులకు ఉపయోగకరముగాను ప్రయోజనకరముగాను వుండేటట్లు తీసుకొని వస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ వి. రాజగోపాల నాయుడు:—అధ్యక్షా, ప్రభుత్వానికి కౌలుదారీ విధానాన్ని గురించి ఒక స్పష్టమైన అభిప్రాయము లేకపోవడము వల్లను, convictions లేక పోవడము వల్లను ఇన్ని దినాలుగా ఈ శాసనం వాయిదా పడవలసి వచ్చినది. బిల్లును Executive draft చేసినప్పటికి దానివి శాశనము చేయాలన్నపుడు ప్రభుత్వానికి చాల ఇబ్బందులు వుంటాయి. ఇంతకు ముందు

తెచ్చిన శాసనములో fundamental issues చాల వున్నవి. ఏ శాసనము చేసినా తాత్కాలికముగా చేస్తున్నాము. Industries గాని, land గాని మొత్తము అంతా ప్రభుత్వముయొక్క చేతులలోకి తీసుకొనడము ప్రభుత్వముయొక్క ఉద్దేశము అన్నట్లుగా లక్ష్మణ్ దాస్ గారు చెప్పిన దానినిబట్టి అర్థముచేసుకోవలసి వస్తున్నది. ఇక్కడున్న పరిస్థితులన్నీ గమనించి సీలింగు బిల్లుతెచ్చినాము అన్నారు. సీలింగు బిల్లు తెచ్చి గరిష్ట పరిమితిని నిర్ణయించారు. ఇక్కడనే సీలింగు నిలుస్తుందని, అంతకంటె క్రింది వారికి భూములు పోవని స్పష్టముగా కనపరిచారు. కాని ఈ బిల్లును బట్టి చూస్తె ఆ సీలింగు నిల్వదు అని ఎవరయితె కౌలుకు ఇచ్చి వుంచారో వారికి గరిష్ట పరిమితి మూడు ఫామిలీ హోల్డింగ్సు మాత్రమే అని, 5 ఫామిలీ హోల్డింగ్సు వుంచుకోడానికి వీలులేదని స్పష్టముగా తెలుస్తున్నది. అంటే 18 ఎకరాలకంటె హెచ్చుగా భూమివుండడానికి వీలులేదన్నమాట. కౌలుదారులకు రక్షణ ఇవ్వాలన్నట్లయితే ఎవరికి అభ్యంతరము వుండనక్కరలేదు. కౌలుదారులకు రక్షణ ఇవ్వదలచుకొన్నరా? లేకపోతే within the ceiling limit కూడ confirment of ownership rights ఇవ్వదలచుకొన్నారా? అనేది స్పష్టముగా తేల్చాలని కోరుతున్నాను. కౌలుదారులకు రక్షణ ఇచ్చేదే ప్రభుత్వ ఉద్దేశ్యమయినట్లయితే వారికి రక్షణ ఇచ్చేదానికి ప్రయత్నము చేయండి అలా చేసినపుడు వెనువెంటనే శాసనము చేసేదానికి వీలుంటుంది. అన్ని పార్టీలు సహకరించేదానికి వీలుంటుంది. Ownership rights తీసివేసి ఇతరులకు transfer చేస్తాము అన్నట్లయితే కొన్ని ఇబ్బందులున్నవని చెప్పదలచుకొన్నాను. ఇది ఎంతవరకు వర్తిస్తున్నది? 18 ఎకరాల పైనవున్న వారికే వర్తిస్తున్నదా? లేదు 2, 3, 4 ఎకరాలు వున్నవారుకూడ వారి భూములను పోగొట్టుకోవలసిన దుస్థితివస్తున్నది. వీరిభూమి వుంటుంది, వీరి భూమి వుండదు అని చెప్పడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతోంది. దేశములో ఒక విధమైన panic create చేశారు. ఎవరి భూమి వుంటుందో, ఎవరి భూమి వుండదో అనే ఒక అనిశ్చితమైన పరిస్థితిని create చేశారు. ఈ అనిశ్చితమైన పరిస్థితి ఎంతవరకు వుంటుందో అంతవరకు దేశాన్ని ఒక సరియైన పద్ధతికి తీసుకొని రాలేరని మనవిచేస్తున్నాను. అంతేకాదు, ఉద్యోగులకు సంబంధించిన దానిలో కూడా డిస్క్రిమినేషన్ తీసుకు వచ్చారు. గవర్నమెంటులో ఎంప్లాయిగావున్నవారు తమ భూమిని కౌలుకు ఇచ్చుకోవచ్చు. తాము ఎప్పుడు వ్యవసాయం చేసుకోవాలనుకొంటారో అప్పుడు దానిని తిరిగి తీసికోవచ్చునన్నారు. మిలిటరి ఎంప్లాయిమెంట్‌లోవున్నా, సివిల్ ఎంప్లాయిమెంటులోవున్నా, కార్పొరేషనులలోకాని, లేదా జాయింట్ స్టాక్ కంపెనీలలో, లోకల్ బాడిస్‌లోకాని, క్వాజి గవర్నమెంట్ ఆర్గనైజేషన్‌లో వున్న కోపరేటివ్ సొసైటీలలో కాని కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో కాని, ఖాది బోర్డులో కాని సర్వీసులోవున్నా, రిక్షావాలాలుగా కాని కూలీలుగా వున్నప్పటికీ చిన్న చిన్న షాప్స్‌లో గుమస్తాలుగా వున్నప్పటికీ వారందరూ తమ భూమిని వుంచుకోలేని స్థితిని కలుగ చేస్తున్నారు. ఇలా ఏన్నో issues దానిలో involve చేశారు. అంతేగాక దానిలో యింకో విషయం వుంది 'a' అనే అతడు 'b' అనే అతని భూమిని కౌలుకు చేస్తుంటే 'C' అనే అతని భూమిమీద

ఈయనకు హక్కు సంక్రమిస్తున్నది. ఈ విధంగా ఎన్నో issues తీసుకువచ్చారు. టెనెంట్స్‌కు సంబంధించి ప్రొటెక్షన్ ఇవ్వదలచుకొంటే దానిమీద మాత్రమే legislation తీసుకు రావలసివుంది. అప్పుడే అది సులభంగా solve కావటానికి వీలు వుంది. అలాకాక అన్ని issues దీనిలో పెట్టి దానినంతా మొత్తంగా తీసుకువస్తామంటే దానిమీద తర్జన భర్జనలు జరగటం, మరల వాయిదా వేయటం, వెనక్కు పోవటం జరుగుతుంది. మరొక విషయం కూడా వుంది. టెనెంట్స్ మీద ఓనర్ షిప్ కన్‌ఫరమ్ చేస్తున్నారు. అక్కడ ఆ ప్రిన్స్‌పల్ కన్సిడర్ చేసినప్పుడు ఇతర ప్రాపర్టీస్ మీద ఎలా చేస్తారు? Houses వున్నాయి, industries వున్నాయి. వాటిని కూడా లీజ్‌కు ఇస్తున్నారు. ఈ లీజ్ సిస్టమ్‌ను ఎబాలిష్ చేయదలచుకొన్నారా? ఎప్పుడైతే టెనన్సీ సిస్టమ్‌ను ఎబాలిష్ చేస్తారో అప్పుడు దానివల్ల వచ్చే చిక్కులు ఏవో చూసుకోవాలి. ఎంతమంది టెనెంట్స్ వెళ్ళిపోవలసి వచ్చిందో చాలామంది సభ్యులు దానిగురించి చెప్పారు. అలాంటి అరక్షితమైన స్థితిని ఈనాడు నెలకొల్పారు. అందువల్ల నిరుద్యోగ సమస్యను పెంచుతున్నారు. అలాంటి పరిస్థితి తీసుకువస్తే వారు భయపడి భూములు ఇవ్వకుండా వున్నప్పుడు ఎంత గట్టిగా శాసనాలు చేసినా వచ్చే results and defects ఏమిటంటే ఎవరికైనా ఉద్యోగం వుంటే అది పోవటం. అలా పోయేవారికి ఏమి రక్షణ కల్పించలేము. కల్పించటానికి సత్తాలేదు సామర్థ్యం లేదు. అలాంటివారికి ప్రొటెక్షన్స్ ఇవ్వటానికి తప్పకుండా పూనుకొని లెజిస్లేషన్ తీసుకురావాలి. ఆరు నెలల్లో శాసనం చేయటానికి వీలుంది. అటువంటి ప్రయత్నం ప్రభుత్వం చేస్తే మంచిది. అలాంటి బిల్లు తీసుకువస్తే దానిని pass చేయటానికి ఎక్కువ కాలం పట్టదని, ఆరు మాసాలలో శాసనంచేయటానికి అవకాశం వుంటుందని మనవి చేస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

* **శ్రీ జి. రామారావు (గుడివాడ)**:—అధ్యక్షా, కౌలుదారీ చట్టం వచ్చే ముందుఆర్డినెన్స్ రావటం, ఆతరువాత చట్టం రావటం జరిగింది. యాక్టులలో ఇది చాలా ప్రధానమైన యాక్టు. భూసంస్కరణలలో ఒక ప్రధానమైన భాగంగా అనుకొంటున్నాము. దానికి సంబంధించిన రూల్స్‌లో అర్జీలు ఎలా పెట్టుకోవాలి. ఎవరెవరు దానిలో అధికారులు, ఎలా కౌలుదార్లను రక్షించాలి అనేవాటిలో టెక్నికల్ గ్రౌండ్సుమీద అనేక ఇబ్బందులు వుండటంవల్ల కౌలుదార్లు పెట్టుకొన్న అర్జీలు మొత్తం తహసిల్దార్లు కొట్టివేయటం జరిగింది. నాకు తెలిసినంతవరకు ఈ చట్టానికి సంబంధించి కృష్ణా జిల్లాలో బెజవాడ తాలూకా, గన్నవరం తాలూకా, గుడివాడ తాలూకా, బందరు తాలూకాలలో మొత్తం నాల్గువేల అప్లికేషనులు టెక్నికల్ గ్రౌండ్స్ మీద కొట్టేశారు.

అందువల్ల చట్టం ఫలితం కౌలుదార్లకు ఏవిధంగా సమకూర్చిందీ తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. చట్టం వచ్చిన తరువాత ఉద్యోగులను, M. L. A. లను. వేసి ఫలానావారు కౌలుదార్లు అని నిర్ణయించవలసిందంటే, అలా చేయటానికి కూడా పూనుకోలేదు. కౌలుదారు అని నిర్ధారణ చేసుకోవాలంటే ఆ కౌలు

దారు అతను ఎంత కౌలు చేసుకొంటున్నాడో దానికి సరైన విలువ డబ్బు గవర్నమెంట్ దగ్గర డిపాజిట్‌గా కట్టి కౌలుదారుగా నిర్ధారణ చేసుకోవాలని చట్టంలో వుంది. రెండు నెలలకు కోతలు జరుగుతాయనగా వచ్చిన చట్టం ఇది. ఆ సమయంలో డిపాజిట్ కట్టాలంటే నిజంగా కౌలుదార్లకు రక్షణ కల్గించే చట్టంగా మాత్రం అదిలేదు. కౌలుదార్లనేవారు లేకుండా చేయటానికి ఏర్పడిన చట్టం మాదిరిగా వుంది. మధ్యపాననిషేధ చట్టంవల్ల ఇబ్బందుల పాలైన టాడిటేపర్స్‌ను ఇతర వృత్తులలోనికి మరల్చాలని అనుకొన్నాము. వారు 2, 3 ఎకరాలు సాగుచేసుకొనటానికి అలవాటు పడ్డారు. ఈ చట్టం రావటంవల్ల వారికి రక్షణ కల్గకపోవటమేగాక వారు రెండు విధాలా నష్టపడ్డారు. ఈ చట్టం కేవలం దిక్కూ మొక్కూలేని దేవుడి భూములమీద అమలు జరుగుతున్నది. యాబ్సెంటి లాండ్ లార్డ్స్ వున్నారు. ఇప్పుడు జమీందారీ మంత్రులు వున్నారు. వారి భూములన్నీ అక్కడ వున్నాయి. వీరు ఇక్కడ వున్నారు. యాబ్సెంటి లాండ్ లార్డ్స్‌లకు సంబంధించిన భూములన్నీ కూడా ఖచ్చితంగా అక్కడ కౌలుచేసుకొనేవారికి ఇచ్చే పద్ధతిగా ఒక చట్టం తీసుకువస్తే రైతాంగానికి న్యాయం కలుగుతుంది. ఆంధ్ర ప్రాంతంలో కూడా ఫలితాలు ఏమీలేవు. ఒక సంవత్సరం పెంచాలి అని రూల్ వుంది కాబట్టి పెంచుతున్నాము కాని అక్కడ ఫలితాలు ఏమీ లేవు. ఇపుడే Ceiling Act కూడా వచ్చింది. మరి Celing Act వచ్చిన తరువాత అదనంగా మిగిలిన భూములు ఉంటాయి. వాటినైనా కౌలుదార్లకు ఇచ్చి కొంత వరకైనా వారిని ఆ విధంగా నిలబెట్టడానికి చేసినట్లయితే కొంత లాభము ఉన్నదన్నమాట. కాని ఈ Ceiling Act వచ్చిన తరువాత భూములు లేవన్నారు. సరే, ఎక్కడైనా దొరికితే, అవైనా ఇస్తారా అంటే, అవికూడా కౌలుదార్లకు ఇవ్వడానికి వీలులేదన్నారు. Absentee landlords కు సంబంధించిన భూములుకూడా కౌలుదార్లకు దక్కకుండా పోయినాయి. ఈ విధంగా కౌలుదార్లకు ఏ రీతిగాను ఉపయోగము లేని, ఫలితము లేని ఈ కౌలుదార్ల రక్షణ చట్టము ఈ రోజు అమలులో ఉన్నదని చెప్పుకోవడంతప్ప ఇంకొక పరిస్థితి ఈ రోజులేదు. దీనికి సంబంధించి ఒక సమగ్రమైన చట్టము తీసుకురావలెనని కోరడం ఇప్పటికి 5, 6 ఏళ్లనుంచి జరుగుతూఉంది. ప్రధానంగా ఇది భూసంస్కరణల చట్టము అయినప్పుడు చాలా సమగ్రంగా ఉండవలసిన అవసరమున్నది. మాదికూడా Socialism, Socialism తీసుకురావడానికి మేముకూడా పూనుకొంటాము దానికి అందరు సహాయము చేయండి, కృషిచేయండి అని చెపుతున్న కాంగ్రెసు ప్రభుత్వమువారు, నిజంగా Socialism తీసుకురావలెనని కోరుతూ ఉంటే, మన రాష్ట్రములో ప్రధానంగా గల వ్యవసాయానికి సంబంధించిన భూసంస్కరణలు ఒక సమగ్రమైన చట్టముద్వారా తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దానికి పూనుకోకుండ ఏదో ఇంకా ఇతర ఆస్తులుకూడా పంచాంలి, అదనో, ఇదనో ఈ విధంగా దారితప్పే మాటలు చెప్పుతున్నారన్నమాట. ఈ దేశములో ఈవేళ మూడు వంతుల ప్రజానీకము వ్యవసాయం మీద జీవిస్తున్నారు. కూలీలు, పేదరైతులు లక్షలాదిగా ఉన్నారు. వీరు ఈ వేళ తిండిలేక, గుడ్డ

లేక భూములులేక చాలా బాధలు, అవస్థలు పడుచున్నారు. వీరిని ఆ బాధనుండి తప్పించి కాస్త సహాయము, జీవనోపాధి కలిగించాలంటే, ఏ ప్రభుత్వమైనా, కాస్తా తెలివిగల ప్రభుత్వము భూములమీద సంస్కరణలు తీసుకవచ్చేవరకు ఇదిగో పలానాభూమి నీవు చేసుకో, దానిమీద సంపాదించుకొనితిను అని ఆ విధంగా ఏర్పాటు చేయవలసి వుంటుంది, కాని మన ప్రభుత్వము ఈ వేళ వాళ్లందరిని లేవగొట్టే పద్ధతిలో ఆలోచిస్తున్నదే తప్ప వాళ్లకు అవస్థలుపెట్టే పద్ధతి ఆలోచిస్తుందే తప్ప వాళ్లకు భూవసతి కల్పించే ప్రయత్నం, చేయడం లేదు, అందువలననే ఈ నాడు ఈ చట్టముయొక్క ఫలితము లేకుండా పోయింది, అందువలన నేను ప్రభుత్వాన్ని కోరేది, Ceiling Act కూడా వచ్చింది కాబట్టి, ఇప్పుడు absentee landlords చాలామంది ఉన్నారు గనుక, ఒక compuslory Tenancy Act తీసుకొనివచ్చి ఆ భూములను స్వాధీనము చేసుకొని, తప్పకుండా కౌలుదార్లకు ఆ భూములు ఇచ్చి, మీరు ఇవి చేసుకోండి అనేవిధంగా enforce చేయవలెనని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి వందనములు అర్పిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

* శ్రీ బి. శ్రీరామమూర్తి:—అధ్యక్షా, ప్రభుత్వము ప్రవేశపెట్టినటువంటి ఈ చట్టము చాలా ముఖ్యమైనది, చాలా అవసరమైందికూడాను, ఇందులో ఉన్నటువంటి ఆశయాలు, ఆదేశాలు అందరు అంగీకరించినవే, వెంటనే అమలు చేయవలసినవి కూడాను, అందుచేత దాన్ని గురించి వాగ్వాదము జరగవలసిన అవసరంలేదు, భేదాభిప్రాయాలు ఉండవలసిన అవసరంలేదు. ఏమైనప్పటికిని ఎవరైనా తాను స్వంతంగా, దున్నుతున్నటువంటి, చేస్తున్నటువంటి భూమినుంచి తనను తప్పించే దానికి, వీలులేదని, ఆ విధంగా తొలగించేహక్కు అవకాశము కలిగించేందుకు వీలులేదని ఈ చట్టము నిర్ణయము చేస్తున్నది. అందుచేత రైతుకు రక్షణ కల్పించి కౌలుదార్లను భూసంపదనుంచి తొలగించకుండా చేస్తున్నది, ఆ విధంగా చేయవలసిన అవసరం చాలాఉన్నదని మాత్రమునేను మనవి చేస్తున్నాను. అయితే ఈ చట్టము ఉన్నప్పటికీ, కౌలుదార్లకు అటువంటి రక్షణ కల్పించే అవకాశాలు కల్పించారా అటువంటి పరిస్థితులు ఉన్నవా, అదనంగా భూమి దున్నుతున్నటువంటి రైతును ఆ భూమి నుంచి తొలగించే పరిస్థితి ఉన్నదా అనేటటువంటి విషయం నాకు అట్టే తెలియదు. గాని ఈ భూసంస్కరణలు గురించి అన్ని విషయాలు బాగా తెలిసినటువంటి expert అయిన వ్యక్తి, బుల్లిబాబుగారికి బాగా తెలుసు. వారు చాలా చక్కగా సవిస్తారంగా ఆ విషయం చెప్పడం జరిగింది. వారు మాట్లాడుతూ రెండు వర్గాల వారికి న్యాయము కల్పించవలెననే ఉద్దేశాన్ని వెలిబుచ్చారు' కాని వారికి ఒకే వర్గము తాలూకు అభిప్రాయాలు హెచ్చుగా తెలుసునేమో నాకు తెలియదు. ఏమైనప్పటికీ, వారు, నేను కలిసి ఒక Select Committee లో ఉండే సావకాశము కలిగింది. అదే రకంగా, నాముందు మాట్లాడిన మిత్రులు విశ్వేశ్వరరావు గారు ఒక విధంగా చెప్పారు. మొత్తంమీద అందులో గమనించవలసిన విషయం ఒకటి కప్పడు

తున్నది. ఈ చట్టము కావలెననేవారు ఎంతమంది ఉన్నారో, ఇది పనికిరాదు, అక్కరలేదని చెప్పేవారు కూడా అదేరకంగా ఉన్నారు. ఏమైనప్పటికిని ఈ విషయములో ఒక నిర్ణయానికి రావడం మంచిది; ఆ అభిప్రాయం కూడా సర్వత్రా ఉన్నది; లేకపోలేదు. విశ్వేశ్వరరావుగారు మాట్లాడుతూ, Select Committee లో జరిగిన చర్చలో దాని ధోరణి, దాని రూపము, దాన్నంతా వివరించి చెప్పడం జరిగింది. ఇది సబబుకాదు వేరుగావేసుకొన్న Select Commtttee జరిగినటువంటి చర్చలగురించి ప్రత్యేకంగా శాసనసభలో ప్రసంగించడం సరియైనది కాదు, నాకు తోచినమేరకు ఏమైనప్పటికినీ ఒకటి మాత్రము నిజము. ఒక stage దాటిన తరువాత, కేవలం కాంగ్రెసులో ఉన్నటువంటి కొంతమంది మాత్రమేకాదు, ప్రతిపక్షంలో ఉన్నటువంటి కొందరుకూడా ఈ చట్టము వెంటనే రావాలనేటటువంటి కోరికను విరమించుకొన్నారు అని అనిపించింది నాకు మాత్రము. ఎందుకంటె, దీనివల్ల మనము అనుకొన్నటువంటి మనకు కావలసినటువంటి లక్షణాలులేవు. కనుక దీనిమీద ఎందుకు మనము పట్టుదల చూపించాలి అని కొందరు, తరువాత అసలు మనకు వ్యతిరేకంగా ఉన్నటువంటి లక్షణాలు ఉన్నవి. ఇది మనకెందుకు అని కొందరు ఈ విధంగా అనుకొనడం వల్ల అది వాయిదా పడుతూ అనుకొన్న చట్టము ఏమో అనుకొన్నంత తొందరలో రాలేకపోయింది. అందుచేత మనలను ఎదుర్కొంటున్న సమస్య ఇది. చట్టము ఏమో చేయాలి మనకు ఉన్న అభిప్రాయాలకు ఒక రూపము అంటూ ఇవ్వాలి. అభిప్రాయాలు ఏమైనప్పటికి "ఆ అభిప్రాయాల నిజరూపము ప్రజలు చూడడం మంచిది. కనుక ఈ చట్టము మాత్రము చేయక విధిలేదు. దీనిని సాధ్యమైనంత తొందరలో చేయడం మంచిది". అందుచేత దీనికి పూనుకొంటామని ప్రభుత్వము తరఫున మంత్రిగారు చెప్పారు. ఇది చాలా సబబు అయినది, సరియైనది. ఈ సందర్భంలో నేను ఒక విషయం మాత్రము మనవిచేస్తున్నాను. రాజగోపాలనాయుడుగారు మాట్లాడుతూ దీనివల్ల చాలామందికి ఒక భయము, అనుమానము ఉన్నదని అన్నారు. భూమి ఉన్న ప్రతి ఒకరికి ఆ భయము ఉన్నది. ఈ భూమి పోతుందేమోనని వారి భయము. కాని భూమిలేనివారికి కూడా భయము ఉన్నది, ఎందుకంటె తాము చేసుకొంటున్న భూమినుంచి వెళ్ళగొడతారేమోనని ఈ విధంగా భూమిలేనివారు కూడా భయపడుచున్నారు. ఏమైనప్పటికి ఈ రెంటికి మధ్య ఒక మార్గమును తీసుకురావాలి, ఒక రకమైన కార్యక్రమం నిర్ణయించుకోవాలి. ఈ చట్టమువల్ల ఒక విపరీతమైనటువంటి విప్లవమైన ధోరణి ఉన్నది. ఉన్న భూసంపద పోతుందనే భయముతో కూడుకొన్న ఒక అభిప్రాయము, రెండవ ప్రక్కన రైతాంగానికి ఉంటాయనుకొన్న హక్కు అనుభవాలు నిజానికి ఇందులో లేవేమో; ఇంకా అధికమైనటువంటి హక్కులు కావాలనేటటువంటి అభిప్రాయము రెండవది ఉన్నది. ఈ చట్టము ముందుకు పోవాలన్నట్లయితే అన్ని వర్గాలకు న్యాయం చేకూరాలంటే అది సాధ్యంకాదు. న్యాయం ఒకే రకంగా చేకూరడానికి సాధ్య పడుతుంది. సమానమైన న్యాయము, సాంఘికమైన న్యాయము, అట్టడుగున పడి పీడింపబడుతున్న వారికి కలుగజేసే న్యాయము ఏనాడైతే మనము కలిగించ గలుగుతామో, అది సామాజిక న్యాయము అవుతుంది. మనం కౌలుదార్ల

రక్షణ చట్టము కావాలని కోరుకొంటున్నప్పుడు, భూకామందులు కూడా తమకు రక్షణ కావాలని అనుకొంటున్నప్పుడు, వీరిద్దరికి మధ్య ఒక మార్గము చూపించడం సాధ్యంకాదు. ఈ సందర్భంలో ప్రధానంగా ఇంకొక విషయం స్పష్టంగా కనపడుతూంది. భూమినుంచి వచ్చే ఆదాయానికే కాకుండా ఇతర ఆదాయాలకు కూడా పరిమితి కావాలని మిత్రులు లక్ష్మణదాసుగారు తెలియజేశారు. ఆ రకంగానే రాజగోపాలనాయుడు గారు, వారి పార్టీకి సంబంధించిన వారు పదే పదే చెప్పారు. నిజమే కేవలం భూమి మీద వచ్చేటటువంటి ఆదాయాన్ని మాత్రమే కాదు మనము పరిమితి చేయవలసింది, ఇతర ఆదాయలను కూడా పరిమితి చేయనలేదని కోరుకొనడం సబబే. మనము కోరుతున్నటువంటిసోషలిస్టు సమాజానికి అది చాలా దగ్గరగా ఉన్నటువంటి అభిప్రాయము. ఏమైనప్పటికి అది జరిగేంత వరకు ఈ చట్టము రాకూడదంటే అది సరియైనది కాదు, అది సబబుగా కన్పడదు. ఎందుకంటె అది వచ్చిన తరువాత ఇది రావచ్చుననే కదా దాని అర్థము. ఏదో విధంగా మన సిద్ధాంతానికి, మన ఆశయానికి ఒక రూపము కలుగ జేయవలెనంటె ఏదో ఒక దానితో ప్రారంభం చేయవలెను కదా మన సిద్ధాంతాన్ని, ఆ ప్రాథమిక సూత్రాన్ని ఈ చట్టము కావనడంలేదుకదా, అందుచేత ఎక్కడో ఒక చోట ప్రారంభం అంటూ జగగాలి. అటువంటప్పుడు మనకు ప్రదానమైనటువంటి ఈ agriculture విషయంలో దానిని ప్రారంభించడం సబబుగా ఉంటుంది న్యాయంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. తరువాత ఇంకొక విషయం కూడా చాలా ముఖ్యముగా గమనించ వలసియున్నవి. దీని ఫలితంగా అనేక రకాలైన తగాదాలు వస్తాయనేటటువంటి పరిస్థితికూడా ఉన్నది. ఎందుకంటె తర తరాలుగా దున్నుతున్నటువంటి పేద రైతులు ఎవరైతే ఉన్నారో వారిని ఆ భూమి నుంచి తొలగిస్తారనే భయముకూడా ఉన్నది. ఎందుకంటె కౌలుదారు తాను కౌలుదారునని రుజువు చేసుకోగలిగినప్పుడే అతనికి రక్షణ వస్తుందని కాని తాను కౌలుదారునని రుజువుచేసుగలిగిన శక్తి, జ్ఞానము అతనికి కావాలికదా, Record ఏమో అసలే ఉండదు. తగిన ఆధారాన్ని సృష్టించుకోగలిగిన శక్తి, స్తోమతు అతనికిలేదు. అందువలన ఈసందర్భంలోమనము ఒకవిషయంముఖ్యంగాఆలోచించవలసియున్నది. దున్నుతున్నటువంటి, possessionలో ఉన్నటువంటి రైతును తొలగించే టప్పుడు, అతడు కౌలుదారు కాదు అని భూ కామందు ఆరోపిస్తున్నప్పుడు,అతడుకౌలుదారు అవునా, కాదా అని నిరూపించ వలసినటువంటి పూర్తి బాధ్యత పూచీ భూ కామందు మీదే వేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవిచేస్తున్నాను. తరువాత ఏ చట్టము చేసినప్పటికీ comprehensive legislation కావాలని దాన్ని గురించి ఇంతవరకే మనము కొంత ప్రయత్నం చేసినాము, ఏమైనప్పటికీ, చట్టము చేసిన తరువాత మాత్రము ఒక అభిప్రాయాన్ని పదే పదే చాలామంది ప్రకటిస్తున్నారు. "భూ కామందు ఇదివరకు తన భూమిని దున్నక పోయినప్పటికిని, స్వయంగా సేద్యంచేయక పోయినప్పటికినీ, అది తన స్వంత సేద్యంక్రింద లేక పోయిన, ఈనాడు తానే స్వయముగా తన భూమిని చేస్తానని" తనకే ఆ భూమి మీద హక్కు అనుభావాలు ఉండవలెనని, ఆ విధముగా చేసుకోడానికి తనకు అవకాశము కల్పించాలని, అటువంటి provison చట్టములో ఏర్పాటుచేయ వలెనని,

ఈ విధంగా ఉన్నవారిని తొలగించడానికి ఒక రకమైన మార్గాన్ని కోరుతూ ఉండడం జరుగుతున్నది. చట్టములో కూడా దానికి కావలసిన అవకాశాలు మార్గాలు కల్పించటం జరుగుతోంది. ఈ చట్టం చేసేటప్పుడు రైతాంగానికి రక్షణ కల్పించాలని కోరుతున్నప్పుడు, అటువంటి రక్షణ పనికిరాదని కోరుతున్న ప్రతి ఒక్కరూ చట్టానికి అనుకూలమైన మార్గములోనే అది చేయాలని కోరుతున్నారు. దానికి మార్గం "మేమే దున్నుకుంటాం, మీరు బయటికి పొండి" అంటారు. తీరా వారు దున్నేది లేదు, మధ్య ఇంకొక మనిషిని పెడతారు. కాదనిచెప్పి ఋజువు చేయటానికి కావలసిన అవకాశాలు మనకు లేకుండా చేస్తారు. అందుచేత comprehensive legislation తేవటం మంచిది. అంతవరకు ఈ చట్టములో ఎవరికి హక్కు ఉన్నదో ఆ హక్కు కొంతవరకు పొడిగించి, స్వంత సేద్యం చేసుకొంటామని వారిని తొలగించేందుకు అవకాశాలు కల్పించకుండా ఉండాలని మనవి చేస్తున్నాను. ఆర్థిక న్యాయాన్ని కలిగించుటకు యిది అవసరమైన చట్టం. ఇది విప్లవధోరణి ఉందని భయపడితే, వెనక్కు పారిపోతే నిజపరిస్థితులు తెలుసుకొనక పోవటం, యదార్థ పరిస్థితులను అర్థము చేసుకొనక పోవటమే జరుగుతుంది తప్ప యింకొకటి కాదని మనవిచేస్తూ, ఈ చట్టాన్ని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ యన్. వెంకటస్వామి (పరుచూరు) :—అధ్యక్షా, మన ముందున్న సవరణ చట్టం ఆమోదించమని, కౌలుదార్లకు మేలుకలుగుటకు దీనిని కంటిన్యూ చేయటమే యీ సవరణ ఉద్దేశమని చెప్పారు. ఈ కౌలుదారీ చట్టమువలన కౌలుదార్లకుగాని, రైతాంగానికిగాని ఏ విధముగా మేలు జరుగుతున్నది అనేది మనం తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. మా అనుభవంలో గుంటూరు జిల్లాలో దీనివల్ల అనేక రకాలైన యిబ్బందులు జరిగినవిగాని కౌలుదార్లకు మేలు జరగలేదు. గత ఆరు సంవత్సరాల క్రితం ఒక పద్ధతి ఉండేది. భూమిని కౌలుదారు తీసుకు చేసుకొని దానిని అనుభవించటమో లేక పంట అంతా భూస్వామికి చెల్లించటమో జరిగేది. దానిలో అనేకరకాల యిబ్బందులు పడుతుండేవారు. ఆ ఇబ్బందులను తొలగించటానికి ఒక పద్ధతిలో కౌలు నిర్ణయించి ఎక్కువ కౌలుదారు అనుభవించే పద్ధతిలో చట్టాన్ని కోరినప్పుడు ఆంధ్రప్రాంతానికి సంబంధించి సగం పంట కౌలురేటుగా చేశారు. ఆ పద్ధతి కౌలుదారుకు నష్టము. అయినప్పటికీ అదికూడ అమలు జరగలేదు. కౌలుదార్లను తొలగించటానికి ఆ చట్టాన్ని అవకాశంగా తీసుకొన్నారు గాని కౌలుదార్లకు మేలు జరగలేదు. కౌలుదార్లు దరఖాస్తులు పెట్టుకొని కోర్టుచుట్టూ, తాశిల్దార్ల చుట్టూ తిరిగే స్తోమత వారికి ఉండదు. మా జిల్లాలో దాదాపు అక్కడఉన్న పరిస్థితులను బట్టి 2900 మంది కౌలుదార్లు దరఖాస్తులు పెట్టుకొన్నారు-కాని ఒక్కరికీ న్యాయం జరిగిన పరిస్థితి కనబడుట లేదు. అక్కడ ఉండే భూస్వామి బలమైనవాడు కాబట్టి ఆయనకు గ్రామంలో సాక్ష్యం దొరుకుతుంది, తాశిల్దారుగాని, ఇతర అధికారులుగాని అతనివైపే ఉంటారు. అందువల్ల కౌలుదారుకు న్యాయం జరగలేదు. ఉదాహరణకు బాపట్ల తాలూకాలో రేటూరు గ్రామం ఉన్నది. ఈ చట్టం పాస్ చేసినతరువాత

దీన్ని అమలు పరచటానికి ప్రయత్నం చేద్దామని ఒక కౌలుదారు భూస్వామికి నోటీసు యిచ్చాడు: భూస్వామికి రావలసిన కౌలు తీసుకువెళ్ళాలని చెబితే ఆ భూస్వామి కౌలు తీసుకు వెళ్ళలేదు. ఆయన రానందున తాసిల్దారుకుచెప్పి, వెంటనే కుప్ప నూరుస్తున్నాను కాబట్టి ధాన్యాన్ని తీసుకోవాలని చెప్పాడు. అంతట భూస్వామి అఫీసర్ను, పోలీసు అధికార్లను కట్టుకొని ఆ కౌలుదారు దొంగతనంగా దారిదోపిడి వాడుగా తన స్వంతభూమిలో ప్రవేశించి కుప్ప కొట్టుతున్నాడని కేసుపెట్టి 31 మందిని అరెస్టు చేయించి జైలు, కోర్టు చుట్టూ తిప్పాడు. హైకోర్టులో విచారణకువచ్చి రెండు సంవత్సరముల తరువాత కేసు కొట్టివేయుటవల్ల వారు యింటికి వెళ్ళారు. అంతవరకు అనేక యిబ్బందుల పాలైనారు. ఆ ప్రాంతంలోని పేదలు, కావలసిన ధనం సహాయంచేసి వారిని బయట వేయించుకొన్నారు. హైకోర్టులో కూడ క్రిమినల్ కేసును కొట్టి వేయించుకోగలిగారు గాని ఆ భూమిమీద హక్కు కౌలుదారు సివిల్‌కోర్టుకు పోయి తేల్చుకోవాలని హైకోర్టువారు చెప్పారు. నర్సాయపాలెం గ్రామం ఉన్నది. అక్కడకూడ కౌలుదార్లు ముగ్గురు నలుగురు నిలబడి తమ హక్కులు నిలబెట్టుకోగలిగారు తప్ప ప్రభుత్వం భూస్వాముల అండన ఉండటం తప్ప కౌలుదార్లకు లాభం జరగలేదు. ఇలాంటి చట్టాలు పాస్ చేయటమేగాక, వీటివలన లాభం పొందవలసిన ప్రజలకు ప్రభుత్వం తగురక్షణ యివ్వాలి. తను కౌలుదారు అని ఋజువు చేసుకోవాలనే సెక్షన్ పెట్టటం వలన చాల ప్రమాద కరమైన పరిస్థితి ఏర్పడుతోంది. కౌలుదారును కోర్టుకుపోయి ఋజువు చేసుకొమ్మనటం అన్యాయం. ప్రభుత్వం కూడ కౌలుదారుకు కొంత అండగా ఉండేట్లు, భూస్వామితో బాటు సమాన ఫాయాలో చూసేట్లు వ్యవహరిస్తేనే కౌలుదార్లకు మేలు జరుగుతుంది. ఆంధ్రప్రాంతంలో ఆ విధంగా కౌలుదార్లను తొలగించారు. ఇప్పుడు కౌలుదార్ల క్రింద ఉన్న భూమి చెప్పుకోదగినంత లేదు. దేవాలయ భూములు తప్ప ఎవరి భూములూ కౌలుదార్ల క్రింద లేవు. ఆ భూములు చేసేటప్పుడైనా ఏదో ఒక మిషతో, కౌలుదారీ చట్టంలో దానికంటె కౌలు ఎక్కువ ఉండటం, ఆ కౌలు చెల్లించలేనప్పుడు కౌలుదార్లను వెళ్ళగొట్టడం, మరల వేలం పద్ధతిలో భూములు యివ్వటం జరుగుతోంది. ఆ రూపంలో అక్కడ కౌలుదార్లను వెళ్ళగొడుతున్నారు. గవర్నమెంటుకు కూడ కొంత సంబంధం ఉన్న ఆ భూములకైనా కౌలుదారి చట్టాన్ని పూర్తిగా, వర్తింపజేసి అనాదిగా ఆ భూములను సేద్యంచేసి జీవిస్తున్న రైతులను కాపాడకపోతే శాసనాలుచేసి అమలు జరపాలనే దృఢ అభిప్రాయం ప్రభుత్వానికి ఉన్నదా అనే అనుమానం ప్రజలకు కలుగుతోంది. తెలంగాణా ప్రాంతం చట్టం కొంత ఉపయోగంగానే కనబడుతోంది. కౌలురేటు చాల తక్కువ, శిస్తుమీద నాలుగయిదు రెట్లు మాత్రమే నిర్ణయించారు. కాని దానిని ఒక్క జిల్లాలో మాత్రమే అమలు జరిపారు. ఇక్కడినుంచి విడిపోయిన మరాట్వాడా ప్రాంతంలో దానిని అమలు జరుపుతున్నప్పటికీ తెలంగాణా ప్రాంతంలో అన్ని జిల్లాలలో అమలు జరపటం లేదు. ఇప్పుడు తెలంగాణా ఆంధ్రప్రాంతాల చట్టాలు సమన్వయం చేసి ఒక సమగ్ర చట్టం తెస్తామని చెప్పారు. ఇదివరకే ఒక సంవత్సరం లోపల తెస్తామని

వాగ్దానం చేశారు. ఇప్పుడు మళ్ళీ ఒక సంవత్సరం అంటున్నారు. ఇప్పటికైనా కౌలుదార్లకు న్యాయం జరిగేటటువంటి, రక్షణ కల్పించేటటువంటి సమగ్ర శాసనం తీసుకురావటానికి కృషి చేస్తారని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ జి. మల్లికార్జునరావు (చిల్లంపర్ల) :— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశ పెట్టిన ఆంధ్రప్రాంతానికి చెందిన కౌలుదారీ సవరణ చట్టాన్ని నేను బలపరుస్తున్నాను. ఈ చట్టము యొక్క అవసరం గురించి చాలా మంది మిత్రులు చెప్పినారు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని కౌలుదార్ల చట్టాలను సమన్వయపరుస్తూ, ఒక సమగ్రచట్టం వెంటనే తేవటానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది కాబట్టి యీ చట్టాన్ని ఒక సంవత్సరకాలం పొడిగించటం బాగానే ఉంది. కౌలుదార్లకు రక్షణ లేకుండా చేయటానికి ప్రభుత్వం నిర్దేశించింది అని ప్రతిపక్షం వారు చెప్పిన విషయాలు కొంతవరకు అతిశయోక్తితో కూడుకొని ఉన్నవి అని నేను భావిస్తున్నాను. దానికి జి. సి. కొండయ్య చౌదరిగారు, బట్టం శ్రీరామ్మూర్తి గారు తగిన సమాధానం చెప్పినారు. ఒక గౌరవ సభ్యులు మాట్లాడుతూ యీ కౌలుదార్ల విషయంలో ప్రభుత్వానికి ఒక అస్థిమిత భావం ఉన్నదని, ఒక సరైన నిర్ణయానికి రాలేకపోతున్నదని చెప్పారు. భూసంస్కరణల విషయంలో, కౌలుదార్ల రక్షణ విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి అస్థిమిత భావం లేదు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ ఏ సిద్ధాంతాల కొరకు పోరాడిందో, ప్రభుత్వం చేతిలోకి రాగానే ప్రజలకు ఏ వాగ్దానాలు చేసిందో, ఆ వాగ్దానాలు నెరవేర్చటానికి, ఆ సిద్ధాంతాలను అమలుజరపటానికి ఇవాళ కాంగ్రెసు ప్రభుత్వాలు కృషిచేస్తున్నవి. కాంగ్రెస్ పార్టీ తాను ప్రజలకు చేసిన వాగ్దానాలకు కట్టుబడి స్వరాజ్యం వచ్చిన తర్వాత, జమీందారీలను రద్దుచేసింది. జాగీర్దారీలను రద్దు చేసింది, అగ్రహారాలను రద్దుచేసింది. ఈ విధంగా భూస్వామ్యవర్గానికి చెందిన సమస్తమైన అధికారాలు రద్దుచేస్తూ సామాన్య ప్రజలకు ఎంతో మేలుచేసింది. ఇంత విశిష్టమైన కార్యమును చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమును అభినందించక తప్పదు. ఆచరణలో కొన్ని లోపాలు లేకపోలేదు. కౌలుదార్ల బేదఖలు దేశంలో ఎక్కడా జరగటం లేదని చెప్పటానికి వీలు లేదు. అక్కడక్కడ అరుదుగా జరుగుతున్నాయి. దానికి కారణం ప్రభుత్వం విధానంయొక్క లోపం కాదు; లేదా మంత్రులయొక్క లోపం కాదు. కౌలుదార్లకు, పేద రైతులకు చట్టాలకు సంబంధించిన విజ్ఞానము ఉండదు. కౌలుదార్ల రక్షణ చట్టము ఏ విధముగా ఉపయోగించుకోవాలో వారికి తెలియదు. గ్రామ ఉద్యోగస్థులు రెవిన్యూ రికార్డులను సరిగా నిర్వహించనందువల్ల, రైతుల పేర్లు, వారు దున్నుకొంటున్న భూమి విస్తీర్ణము విలేజ్ రికార్డులలో సరిగా నమోదు కాకపోవటంవల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతున్నది. రెవిన్యూ ఆఫీసర్స్ సాధారణంగా, సీమాయి తనిఖీ అని, ఛేమాయి తనిఖీ అని— సంవత్సరానికి రెండు మూడు పర్యాయాలు గ్రామాల్లో పర్యటన చేస్తూనే ఉంటారు. కాని ఏ కౌలుదారు అయితే భూమి దున్నుకొంటున్నాడో, అతడి పేరు రెవిన్యూ రికార్డులలో సరిగా నమోదు అయి ఉన్నదా, లేదా అనే విషయము సరిగా

పరిశీలించరు. ఒక్కొక్కప్పుడు భూమి దున్నుకొంటున్న రైతు పేరు రెవిన్యూ రికార్డులలో నమోదు కాకుండా ఉండటము, దానివల్ల భూస్వాములు లాభపడటం సహజంగా జరుగుతూ ఉంటుంది. కొండయ్యగారు చెప్పినట్లు ఇవాళ సమాజంలో ఇంకా పాతకాలపు వాసనలు, భూస్వాముల పెత్తనం, వారి ప్రభావము గ్రామాలలో ఉన్నది. వారి ప్రభావానికి స్థానిక గ్రామోద్యోగులు లోబడి పోవటం అసహజమైన విషయంకాదు. రెవిన్యూ రికార్డులు సక్రమంగా లేకపోవటం— ఆ సంగతి తెలుసుకొని, వాటిని సరిచేయించుకొనే శక్తి రైతులకు లేకపోవటంవల్ల యీ బేదఖళ్లు అక్కడక్కడ జరుగుతున్నవి. ఆ విషయంలో ప్రభుత్వం ఇంకా కఠినమైన చర్యలు తీసుకొంటే బాగుంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను. ఇంకో ముఖ్యమైన విషయం రెవిన్యూ మంత్రిగారికి మనవి చేయదలచుకొన్నాను. జమీందారీ విధానం రద్దు చేశారు; కౌలుదార్ల రక్షణ చట్టం తీసుకువచ్చారు; బంజర్లు పోయాయి. కాని ఇంకా ముఖ్యమైనటువంటి అధికారాలు జమీందార్లకు ఉన్నవని చెప్పక తప్పదు. పూర్వం బంజరుదార్లుగా ఉన్నవారు ప్రయివేట్‌గా కట్టించిన అనకట్టలు నీటివనరులు యీనాటి వరకు వారి యాజమాన్యంలోనే ఉన్నవి. ఆ విషయం రెవిన్యూ మంత్రిగారికి కూడా బాగా తెలుసు. వారి నియోజకవర్గంలో ఇటువంటి అనకట్టలు ఉన్నవి. అవి యీనాటివరకు భూస్వాములయొక్క స్వంత ఆస్తిగా పరిగణింపబడుతున్నవి. ఉదాహరణకు— డోర్నకల్‌లో పాకాల నదిపైన ఒక అనకట్ట ఉన్నది. అది అమ్మపాలెం బంజరుదారుయొక్క స్వంత ఆస్తిగా పరిగణిస్తున్నారు. దానిని ఆ భూస్వామి తరఫున మరమతు చేయరు. దానిని ప్రయివేటు ఆస్తిగా పరిగణించి, దానిపై ప్రభుత్వముకూడ శ్రద్ధ తీసుకోవటంలేదు. అక్కడ ఉన్న రైతులు, కౌలుదార్లు పది సంవత్సరాలనుండి ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తిచేసుకొన్నప్పటికీ, ప్రభుత్వం ఆ విషయంలో ఎట్టి చర్యలు తీసుకోలేదని మనవి చేస్తున్నాను. దానికి చట్టసంబంధమైన ఇబ్బందులు ఉండవచ్చును. 30, 40 సంవత్సరాల క్రిందట నైజాం ప్రభుత్వకాలంలో ఆ భూస్వాములకు వాటిపై ప్రత్యేక హక్కులు ఇచ్చి ఉండవచ్చును. కాని కాలం మారుతున్నప్పుడు, నదీజలాలపై, నీటివనరులపై వారికి అధికారాలు ఇవ్వటము, మన ప్రజాప్రభుత్వముయొక్క గౌరవప్రతిష్టలకే భంగకరమని నేను భావిస్తున్నాను. ఇటువంటి విషయాలలో ప్రభుత్వము వెంటనే తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పాలేరునదిపై ఒక అనకట్ట జన్నారెడ్డి కుటుంబానికి చెందిన జమీందారులది ఉన్నది. దానిని కూడ ప్రయివేటు అనకట్టగానే పరిగణిస్తున్నారు. దాని క్రింద ఇప్పుడు సుమారు రెండువేల ఎకరాలు సాగవుతున్నది. దానిని రిపేర్ చేస్తే దాని క్రింద కొన్ని వేల ఎకరాలకు నీటిని పారించవచ్చును. అది ప్రయివేటు ఆస్తికాబట్టి, దానిలో ఒక చుక్కకూడ ప్రభుత్వం ముట్టుకోటానికి వీలులేదు. వారు కట్టించిన అనకట్టనుగాని, చెరువులనుగాని ముట్టుకోటానికి వీలులేదు. దానివల్ల, దాని క్రింద భూమి విస్తీర్ణము పెంచి, నీటిపారుదల ఎక్కువ చేసేదానికి అవకాశం లేకుండా పోతున్నది. ఈ నదులపైన అనకట్టలు ప్రయివేట్ ఆస్తులుగా ఉండటంవల్ల ప్రభుత్వానికి నష్టంకూడ వస్తున్నది. ప్రభుత్వం వాటిక్రింద

భూములకు తరి రకం తీసుకొనే అవకాశంలేదు. వారినుండి ఎకరానికి 4 రు.లు మాత్రమే వసూలు చేస్తున్నారు. వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటే, ప్రభుత్వంయొక్క ఆదాయంకూడ పెరుగుతుంది. వాటి రిపేర్స్‌చేసి, ఇంకా ఎక్కువ విస్తీర్ణానికి నీరు వినియోగించటానికి అవకాశం ఉంటుంది కాబట్టి, రేపు తీసుకువచ్చే సమగ్రమైన బిల్లులో వీటిని ప్రభుత్వం తీసుకొనే అవకాశాలు కలుగ జేయవలసిందిగా రెవిన్యూశాఖామంత్రిగారిని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

*శ్రీ కె. సత్యనారాయణ (రేపల్లె) :— అధ్యక్షా, ప్రభుత్వము ఒక సంవత్సరములో సమగ్రమైన శాసనాన్ని చేయబోతున్నట్లు, అంతవరకు ఇప్పుడు ఉన్న ఆంధ్రప్రాంత కౌలుదారీ చట్టాన్ని ఒక సంవత్సరం వరకు పొడిగిస్తూ, ఇప్పుడు యీ సవరణబిల్లు తేవటం జరిగిందని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు యీ చట్టం ఆరు సంవత్సరాల నుండి అములులో ఉన్నది. ఈ ఆరు సంవత్సరాల అనుభవంలో ఆచరణలో వస్తున్న లోపాలు ఏమిటి? ఇబ్బందులేమిటి? ఇది ఎంతవరకు కౌలురైతులకు సహాయ పడింది? అన్న అంశములను ప్రభుత్వం పరిశీలించి, అందులో ఉన్న లోటుపాట్లను గమనించి, వాటిని సరిదిద్దే విధంగా మార్పులుచేసి, రేపు ప్రభుత్వము తేబోయే ఇంటిగ్రేటెడ్ బిల్లులో కౌలుదార్లకు హెచ్చు సౌకర్యాలు కలిగించవలసి ఉన్నది. ఆంధ్ర ప్రాంతములో ఇప్పుడు అమలులో ఉన్న యీ చట్టం ప్రధాన ఉద్దేశ్యం కౌలుదార్లను రక్షించటము. అయితే ఇందులో ఉన్న లోపాలను గురించి అనేక మంది మిత్రులు చెప్పారు. ప్రభుత్వ పక్షంనుండికూడ అనేకమంది సభ్యులు లోపాలు ఉన్నవని అంగీకరిస్తూనే ఆ లోపాలకు బాధ్యత ప్రభుత్వానిది కాదని, కౌలుదార్ల అమాయకత్వము, సక్రమంగా రెవిన్యూ రికార్డులు లేకపోవటం కారణమని చెప్పారు. ఆరోజున కళా వెంకటరావుగారు రెవిన్యూ మినిస్టరుగా ఎన్నో సవరణలు ప్రవేశపెట్టారు. అనేకమైన సవరణలు చేసుకున్నాము. ఇంకా ఆచరణలో వచ్చే లోపాలోపాలను చూసుకుని చేసుకుందామని చెప్పారు. ఈనాడు ఆచరణలో, అనుభవంలో వచ్చిన విషయాలగురించి శాసనసభా వేదిక మీద నుంచి అనేక మంది మాట్లాడారు. అనేక representations చేయబడ్డాయి. ప్రధానంగా కొన్ని లోపాలు చట్టంలోను, తరువాత rules లోను ఉన్నాయని నేను ఈ సందర్భంలో మీద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఆనాడు పంటలు రావడానికి ముందుచట్టం తెచ్చారు. ఆనాడు అనేకమంది మమ్ములను ఈ చట్టం క్రింద కౌలుదారులుగా గుర్తించాలని, fair rent నిర్ణయించమని తాసిల్దారుకు petitions పెట్టుకున్నారు. ఆనాటికి rules అనేవి యింకా ప్రకటించబడలేదు. కౌలుదార్లు పిటిషన్స్ దాఖలు చేసిన తరువాత petitions court లో ఉన్నతరువాత rules జనవరి ఆఖరిలోనో, ఫిబ్రవరి ప్రారంభంలోనో వచ్చినాయి. గుంటూరు జిల్లాలో యిందాక మిత్రులు చెప్పారు. 2,900 petitions పెట్టి ఉన్నారు మాగాణి ప్రాంతంలో అవి. ఈ petitions అన్నీ ఏ కారణంవల్ల Revenue court చేత reject చేయబడ్డాయి అని పరిశీలిస్తే ప్రధానమైనవి technical reasons, అంటే—ప్రభుత్వం ప్రకటించిన rules కు అనుగుణంగా కౌలుదార్లు తమ పిటిషన్స్ పంపలేదు. Rules లో 2 కాపీలు పంపా

లని ఉన్నది. ఒకటి కోర్టుకు, రెండవది భూఖామందుకు, ఒక కాపీ పంపినారు. రెండవ కాపీ పంపలేదు అనే technical కారణంతో కొట్టేసిన petitions వందలు ఉన్నాయని నేను తమకు మనవిచేస్తున్నాను. అనుకొన్న కౌలు భూఖామందుకు యిచ్చి రశీదు తీసుకోవాలని లేదా అనుకున్న కౌలు కోర్టులో జమకట్టాలని ఉన్నది. ఆనాడు మాగాణి ప్రాంతంలో 16 బస్తాలు, 17 బస్తాలు, 18 బస్తాలు కౌలురేట్లు చాల హెచ్చుగా ఉన్నాయి. ఏదో గడ్డి మిగిలినా చాలు అనేక అవస్థలతో చేస్తున్నారని మనకందరికి తెలుసు. అనుకున్న కౌలు చెల్లించాలి అంటే, పంటలు సక్రమంగా పండాలి. కాలంయొక్క ఒడుదుడుకులు వల్ల పంటలు ఏమాత్రం దెబ్బతిన్నప్పటికే అనుకొన్న కౌలు మొత్తం కోర్టులో deposit చేయలేకపోవడం, భూఖామందుకు యిచ్చి రశీదు తీసుకోలేకపోవడం వల్ల పిటిషన్స్ అన్నీ కొట్టివేయబడినాయి. ప్రభుత్వం చేసేటటువంటి చట్టంలోను, rules లో ప్రకటించే విషయాలలోను లోపాలు కొన్ని ఉన్నాయి. ఆలోపాలవల్ల కౌలుదారులు ఈ చట్టంయొక్క పరిమితమైన ప్రయోజనాన్ని, పరిమితిమైన లాభాన్ని పొందలేక పోయారని నేను మీకు మనవిచేస్తున్నాను. బకాయిలు పడేటట్లయితే, ఏమాత్రం బకాయి ఉన్నా కౌలుదారులను తొలగించే హక్కు భూఖామందుకు యిచ్చారు. మనయొక్క ప్రధానమైన ఉద్దేశం కౌలుదారు రక్షణ. సాధ్యమైనంతవరకు మన చట్టం, rules, clauses అన్నీ కౌలుదారు పక్షాన ఉండాలి. కాని చట్టంలోని వివిధ అంశాలు, rules అన్నీ కౌలుదారుకు అనుకూలంగా కంటే భూస్వామి పక్షానే యివన్నీ ఉన్నాయని మనవి చేస్తున్నాను. ఏమాత్రం బకాయి ఉన్నప్పటికీ కౌలుదారును భూఖామందు notice యిచ్చి తొలగించవచ్చు అని చెప్పారు. అనేక కారణాలతో పంటలు పండనప్పుడు remission petitions పెట్టవచ్చునని ప్రభుత్వం చెప్పవచ్చు. రెవిన్యూ ఉద్యోగస్థుల, గ్రామోద్యోగస్థుల యొక్క స్థితిగతులు, వారిమీద భూస్వామ్య వర్గం యొక్క ప్రాబల్యం ప్రాపకం ఎంత ఉన్నదో మనకందరికీ తెలుసు. Remission petition పెట్టిన సందర్భంలో పంటలు సక్రమమైన అంచనా వేయక వారి పద్ధతులలో వారు కొనసాగించడం, రెమిషన్ నిర్ణయించే టప్పుడు పంటయొక్క అంచనా హెచ్చుగా నిర్ణయించడం, అనుకొన్న మొత్తాన్ని వారు పంటలు పండక చెల్లించలేకపోవడంతో భూములనుంచి తొలగించడం అనేది పెద్ద యెత్తున జరిగింది. దానిలో ప్రధానమైనటువంటి లోపాలు మూడు ఉన్నాయి. భూఖామందుకు మరొక కాపీ పంపాలి. అనుకొన్న కౌలు మొత్తం చెల్లించాలి. బకాయి ఏమాత్రం ఉన్నప్పటికి భూఖామందులకు తొలగించే హక్కు యివ్వడం. ఈ మూడు ముఖ్యమైన లోపాలు. బాకీలు ఉన్నప్పుడు Civil Court ద్వారా proceed అయి బాకీలు వసూలు చేసుకొనే అవకాశం ఉన్నది. అలాంటి అవకాశాన్నే భూఖామందుకు కూడ యివ్వవచ్చు. కౌలుదారులను రక్షించాలి అనేదే ప్రధానమైన ధ్యేయం అయినప్పటికీ భూమిమీద ఉన్న కౌలుదారును తొలగించకూడదనేదీ మనలక్ష్యం అయినప్పటికీ, బస్తో అరబస్తో బకాయి ఉన్నదనే పేరుతో తొలగించడానికి పూనుకొనడంవల్ల చాల తీవ్రమైన నష్టానికి కౌలుదారులు గురిఅవడం జరుగుతోంది.

నేను హృదయవిదారకమైన సంఘటన ఒకటి తమ దృష్టికి తీసుకువస్తున్నాను. పొన్నూరు గ్రామంలో దేవస్థానం భూమిని సాగుచేస్తున్న కౌలుదారు మస్తానంగారు అనే ఆయన ఉన్నారు. ఎకరం 67 సెంట్లు 24 బస్తాలకు కౌలుకు తీసుకొన్నారు. ఆ సంవత్సరం ఎకరం 67 సెంట్లలో 24 బస్తాలకు 18½ బస్తాలు పండినాయి. Managing trustee కి యివ్వడం జరిగింది. 5½ బస్తాలు బకాయి ఉన్నది. తరువాత సంవత్సరం ఆయన fair rent క్రింద పిటిషన్ పెట్టినారు. Managing trustee దగ్గర 400 రూపాయలు deposit కూడ అతనికి ఉన్నది. Fair rent petiton court లో పెట్టారని, ఈ బకాయి ఉన్నదనే నెపంతో ఆ కౌలుదారును భూమినుంచి తొలగించారు. బకాయి ఉన్నది 5½ బస్తాలు. అంతకంటె ఎక్కువ విలువగలిగిన 400 రూపాయలు deposit managing trustee ముందు వున్నది. దానిని జమకట్టుకోవడం అనేది కాకుండా, technical గా చట్టంలో అవకాశం ఉన్నది కాబట్టి బకాయి చెల్లించ లేదు అనే కారణంతో, fair rent petition పెట్టినాడని, భూమినుంచి తొలగించడం జరిగింది. ఆంధ్రదేశంలో మిగిలినటువంటి చాల కొద్దిమంది ఉన్నారు. ఈ చట్టాన్ని పొడిగిస్తున్నామంటే కౌలుదారులను ఎంతవరకు రక్షించగలమనే విషయాన్నికూడ గమనించవలసి ఉంటుంది. ఆంధ్ర ప్రాంతంలో ఎంతమంది కౌలుదారులను రక్షించాము, ఎంతమంది fair rent క్రింద ఈ చట్టం ప్రకారం నమోదు కాబడినరో తెలిస్తే ఈ చట్టంయొక్క అమలు తీరు మనకు అర్థం అవుతుంది, ప్రధానమైన సవరణలు చేసి పొడిగించుకుంటే కనీసం ఉన్న కౌలుదారైనా రక్షించబడతాడో ఆ విధంగా చేస్తే బాగుంటుంది. ఈనాడు మిగిలినటువంటి కౌలుదారులు చాల పరిమితమైన సంఖ్యలో ఉన్నారు. అదైనా దేవస్థానాలలో చట్టం ప్రకారం కౌలుదారులుగా ఉన్నటువంటివారు ఈనాడు దేవస్థానం భూములలోకూడ లేరు. మామూలు కౌలుదారులుగా మాత్రమే నమోదు కాబడి ఉంటారు. దేవస్థానాలు అనేవి Quasi-Government క్రింద వస్తాయి. వాటిమీద ప్రభుత్వం యొక్క అజమాయిషీ కొంతవరకు ఉన్నది. బహిరంగంగా వేలం కావలసి వుంటుంది. అక్కడ నమోదు కావలసిన రికార్డులు ఉంటాయి. ఇవన్నీ ఉన్నాయికాబట్టి వాళ్ళు కౌలుదారులుగా ఉన్నారు. fair rent petitions క్రిందగాని, లేక కౌలుదారు చట్టం ప్రకారంగాని లేరు. 14 బస్తాలు, 17 బస్తాలు 18 బస్తాలు కూడ చేస్తున్నటువంటి పరిస్థితులు ఉన్నాయి. పంటలో చెరిసగం అనే పద్ధతిలో మాత్రం ఈనాడు కౌలుదారులు లేరు. అనుభవంలో వచ్చిన లోపాలు సరిదిద్దుకొని, వాటిని మార్పుచేసి పొడిగిస్తే సహాయపడుతుంది. ఈ చట్టాన్ని ఈ రూపంలో పొడిగించుకోవడం వల్ల పెద్దగా సహాయపడదని మనవి చేస్తూ ఈ అవకాశాన్ని యిచ్చినందుకు మీకు అభినందనలు అర్పిస్తున్నాను.

* శ్రీ జె. వెంగళరావు (ఖమ్మం):-అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సవరణ చట్టాన్ని నేను బలపరుస్తున్నాను. ఈ విషయంలో ఎవరికి అభిప్రాయ భేదం లేదుఅని ఈ ఉపన్యాసాలు విన్న తరువాత నాకు తెలుస్తున్నది. కౌలుదారీ శాసనం రాకూడదని గాని, కౌలుదారులకు రక్షణ యివ్వకూడదనిగాని ఎవరికీ

అభిప్రాయం లేదు. ఒక్క ప్రతిపక్ష సభ్యులే కౌలుదారులకు రక్షణ కలగాలని ఆదుర్దా పడుతున్నారు అనుకుంటే మాత్రం అది సరైనది కాదేమోనని నేను అనుకుంటున్నాను. కౌలుదారీ శాసనం తీసుకురాకూడదనే అభిప్రాయం ఏ పక్షంవారికి ఉన్నా వాళ్ళంతా ఎదురీదినట్లు అవుతుందని నేను అనుకుంటున్నాను. కౌలుదారీ శాసనం అమలు జరిపినందువల్ల లాభం ఎంతో మిగతా సభ్యులకన్నా నాకు బాగా తెలుసు. దీనిని అమలు జరిపిన గౌరవం మా జిల్లాకే దక్కింది. తెలంగాణాలో దీనివల్ల అనేక వేలమంది రైతులు బాగుపడ్డారు. కౌలుదారీ శాసనం రాకముందు అక్కడి రైతుల పరిస్థితి ఏవిధంగా ఉండేదో వచ్చిన తరువాత ఏ విధంగా ఉన్నదో నాకు బాగా తెలుసు. చాలమంది అప్పుడప్పుడు భయపెడుతూ ఉంటారు. స్వతంత్ర పార్టీవారు, ఇంకా కొంతమంది కౌలుదారీ శాసనం తీసుకు వస్తే లేకపోతే యింకేదో సంస్కరణ తీసుకువస్తే కాంగ్రెసు బలహీనమై పడిపోతుంది. వీళ్ళంతా ఎదురు తిరుగుతారు అని అప్పుడప్పుడు భయపెట్టడం కద్దు. కాలము, ప్రవాహము ఎవరికోసమూ ఆగవు. ఆగిపోతే ప్రమాదం కలుగుతుందని చెబుతున్నాను. ఈనాటి రైతులు పరిస్థితి ఏవిధంగా వుందో నేను రెండు మాటల్లో చెబుతాను. కౌలుదారి శాసనం రాకముందు, ఈ భూములుంటాయో వుండవో అనే భయంతో ఎకరానికి రెండు, మూడు బస్తాలు పండిస్తువుండే వారు. ఈ నాడు, స్వంత భూమి అనే భావంతో ఎంతో కష్టపడి పనిచేస్తున్నారు. అందువలన కౌలుదారి శాసనం తీసుకరాకూడదనడం పొరబాటు. సక్రమమైన శాసనం త్వరగా మనకు రావాలి. ఇంతకు ముందు కొంత మిత్రులు చెప్పారు. ఇప్పుడున్న కౌలుదార్లకు లాభం కలుగుతుందిగాని, యీ శాసనం తీసుకు వచ్చిన తరువాత భూస్వాముల నుండి యింకా భూమి దొరుకుతుందనే విశ్వాసంవున్న వారిలో నేనొకణ్ణి కాదు. ఖమ్మం జిల్లాలో దీనిని అమలు జరుపు తున్నప్పుడు నేను చూశాను. ఈ శాసనం ద్వారా తీసుకోగలిగిన భూమి ఏమీలేదని లెక్కలు వచ్చాయి. ఈ శాసనం వస్తుందని సూచాయగా అనుకున్నప్పుడే అంతా సర్దేసుకున్నారు. ఇంకేమీ మిగలలేదు, తరువాత, యీ బాధ్యతలు తహసిల్దార్లకు అప్పగించకూడదు. అసలీ శాసనంలో judiciary కే jurisdiction వుండకూడదు. వెనకటి హైదరాబాదు ప్రభుత్వములో రామకృష్ణ రావుగారు ముఖ్యమంత్రిగా నున్నప్పుడు land reforms implementation committee అని ఒక డిప్యూటీ కలెక్టరుతోను తహసిల్దారను ప్రత్యేకంగా నియమించి implement చేయించినారు. తహసిల్దార్ల చేతిలో దీనిని పెడితే ప్రజలకు యిబ్బందేగాని, పనులేమీ జరగవని మనవి చేస్తున్నాను. రైతు కోర్టులకు వెళ్ళలేదు. ఈ శాసనం తీసుకురావడానికి ఎవరికీ అభ్యంతరం లేదు. దీనివలన కాంగ్రెసు సంస్థ మరింత బలపడుతుంది. కనుక దీనిని వెంటనే తీసుకురావాలి. తద్వారా కనీసం యిప్పుడున్న వారికైనా లాభం కలిగేందుకు ప్రయత్నించాలి. దీనిని బలపరుస్తూ త్వరగా ఒక సమగ్రమైన బిల్లు తీసుకురావలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ యింతటితో శెలవు తీసుకుంటున్నాను

మిస్టరు స్పీకరు:—సభ యింతటితో ముగుస్తున్నది. తిరిగి సాయంకాలం 4 గంటలకు సమావేశమవుదాము.

THE HOUSE THEN ROSE FOR LUNCH TO MEET AGAIN AT 4.0 P. M. IN THE EVENING).

(The House reassembled at Four of the clock)

(*Mr. Speaker in the Chair*)

* శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):—అధ్యక్షా, ఈ బిల్లుకు ఎప్పుడూ అతుకులు వేయడమే పని. ఒకసారి ఆర్డినెన్స్ చేసి, ఒకసారి బిల్లు తీసుకువచ్చి, ఒకసారి పొరపాటు అయిపోయింది retrospective effect అని మొత్తం మీద ఈ Tenancy Bill ఒకవిధంగా రావడంలేదు. ఇది ఆంధ్ర రాష్ట్రంలో ప్రారంభం అయింది. Comprehensive Bill తీసుకువస్తాము అన్నారు. తెలంగాణాలో చాల comprehensive గా బిల్లు ఉన్నదని యిందాక రెవెన్యూ మినిస్టర్ గారు చెప్పారు. కొంతవరకు ఉన్నమాట నిజమేగాని దానిని అమలు జరపడానికి వారు ప్రయత్నించడంలేదు. వెంగళరావుగారు చెపుతూ ఖమ్మంమెట్ లో యిదంతా పూర్తిగా అమలు జరిపాము అన్నారు. రామకృష్ణరావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా 10 లక్షల ఎకరాలవరకు పంచి పెడుతున్నాము అన్నారు. కాని అక్కడ మొత్తం 10 వేల ఎకరాలుకూడ పంచిందిలేదు. Act లో Provisions చాల literal గా ఉన్నవి. దానిలో అక్కడి ప్రజా ఉద్యమం యొక్క reflection కొంత ఉన్నది. అయినా Andhra కు extend చేస్తారా ? దానిని Andhra కు extend చేయకపోగా దానిలో ఏదైన మంచి Provisions ఉంటే అవి కూడ తీసివేశారు. Bill తీసుకు వచ్చారు. Select Committee stage లో అదిపోయింది. ఇప్పుడు మళ్ళీ తీసుకువస్తాము అంటున్నారు. ఆ విషయంలో నాకు అపనమ్మకం ఉన్నది. Promise చేస్తూ ఉంటారు. Promise యిష్ట పూర్వకంగా break చేయాలని లేకపోయినా విధిలేక break చేస్తూ ఉంటారు. కారణం ఏమిటంటే—ఆ Clauses apply అయ్యే పెద్ద రైతాంగం అంతా అధికారంలో ఉండడం, ప్రభుత్వాన్ని నిలవేసి అడిగేవాళ్ళు ఉండడం, క్రింద ఉన్న ప్రజానీకం అడిగే స్థితిలో లేరు. Elections లో మాత్రం tenancy మొదలైన వన్నీ చెపుతారు అనుకోండి. తరువాత అవి మరచిపోవడం జరుగుతుంది. ఈ Act లోను అమలు జరపడంలో అనేక లోపాలు ఉన్నాయి. నాకు తెలుసును ఒకసారి time అయిపోయిన తరువాత ordinance pass చేసి extend చేశారు ఇది కూడ perfect బిల్లు అని మేము అనుకోవడం లేదు కాని ఇకముందు వచ్చేదానిలో ఆ మాత్రం రక్షణ కూడ ఉండదేమోనని మా భయం. ఎప్పుడో బిల్లు తెస్తామంటున్నారు. బిల్లు తెచ్చే విషయంలో ఎవరికి అభిప్రాయ బేధంలేదు. 6 నెలలు, మూడు నెలలు అనేబదులు repeal అయ్యేంతవరకు ఈ Act యిలానే ఉంటుంది. క్రొత్త Provisions తో బిల్లు వచ్చినప్పుడు యిది automatic గా repeal అయిపోతుంది. అంతవరకు మూడు నెలలకు, 6 నెలలకు రెవెన్యూ డిపార్టుమెంటు వాళ్ళకు extension కు పెట్టాలనే విషయం జ్ఞాపకం ఉంటే ఉంటుంది లేకపోతేలేదు. జ్ఞాపకం లేకపోతే చిక్కువస్తుంది. అందుచేత ఈ Act repeal అయ్యేంతవరకు యిది యిట్లాగే ఉంటుంది అని అంటే సరిపోతుంది.

దీనిని అమలు జరిపేటప్పుడు కూడ తాసిల్దారుకు అప్లికేషన్ పెట్టుకోమన్నారు. ఆయన నాకు ఉన్నపనులు చాలక యిది ఎందుకు అని అంటున్నారు. నాకు ఒక కేసు జ్ఞాపకం ఉన్నది. హసన్‌బాదాలో నిమ్మకాయల మౌలా అనే అతను దరఖాస్తు చేస్తే నేను తీసుకోను పొమ్మన్నాడు. ఎందుకు తీసుకోవయ్యా అంటే నీకు ప్రత్యర్థి ఎవరు ఉన్నాడో వాడురాలేదు. వానిని నీవు పిలిచి తెచ్చుకోమన్నారు. అతను రాకపోయేటప్పటికి తీసుకోను అన్నాడు. తరువాత వాయిదా వేశాడు. అట్లా వాయిదాలు వేసి వేసి యితనురాకుండా చూసి కొట్టేశాడు. ఇతను మళ్ళీ petition పెట్టుకున్నాడు. "నేను యిట్లా యిబ్బంది పడ్డాను. రాలేకపోయినాను నాకు యిప్పించండి" అని. permission యిస్తున్నాను అన్నాడు తాసిల్దారు. వాడు చచ్చిపోయాడు గాని Judgment రాలేదు. పొలంరాలేదు. అమలు జరపడంలో ఏమిశ్రద్ధ తీసికోవడంలేదు.

ఇందాక సత్యనారాయణరాజుగారు చెప్పారు "గుంటూరు జిల్లాలో ఈ Act క్రింది ఎన్నో పిటిషన్‌లు పెట్టుకున్నారు" అని. ఆ పిటిషన్‌లు విన్నదిక్కు లేదు. అవన్నీ Revenue Department కు యిచ్చారు. Revenue Department "over work తో మేము చస్తున్నాం యివి కూడ మేము ఎక్కడ చేస్తాము" అని అంటున్నారు. ఇటువంటి చిన్నవాటిని Judicial Department కు యివ్వమని మేము కోరడంలేదు. ఇదివరకు బిల్లులోనే Revenue Department కే ఉండడం మంచిదని చెప్పాము. రెవెన్యూ డిపార్టుమెంటుకు వాటిమీద check లేదు. Appeal కు పెట్టుకుంటే Deputy Collector వినడు, Collector కూడ ఎన్ని applications వచ్చినాయి అనేది ఆలోచించడంలేదు. దీనిని బట్టి గవర్నమెంటుకు ఒక policy ఉన్నట్లు అగుపడడంలేదు. Land reforms చేస్తున్నాము అన్నారు. Land Ceilings Bill తీసుకువస్తాము అని ఒకరూపంలో తీసుకువచ్చి, యింకో రూపంలో తయారై అమలు జరపాల్సిన అవసరం లేకుండా పోయింది. ఇంత వరకు దానిని అమలు జరపలేదు. Planning Commission అన్నిటికి ఒత్తిడి చేసి పడిపిస్తున్నది గాని land reforms విషయంలో మాత్రం autonomous కనుక మేము మాట్లాడము అని మాట్లాడకుండా ఊరుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోకి వచ్చిన తరువాత తెలంగాణా బిల్లులో ఉన్నదానినైనా అమలు జరపమనండి. Extension అడిగేబదులు మళ్ళీ బిల్లు తెచ్చేంతవరకు తెలంగాణా బిల్లును as it is గా ఆంధ్రదేశానికి extend చేస్తున్నాము అని అనమనండి. అదికూడ అనరు. ఈ సందర్భంలో నాకు ఒక విషయం జ్ఞాపకం వస్తున్నది. బ్రిటిష్ గవర్నమెంటు కాలంలో ఆస్పత్రులు పెట్టేవారు. ఈ ఆస్పత్రులు దేశక్షేమంకోసం అనుకున్నాము, కాదు. ఆ ఆఫీసర్స్ జబ్బులకోసం ఆస్పత్రులు ఉండేవి. వాళ్ళ administrative reports లో మేము యిన్ని ఆస్పత్రులు పెట్టాము అని ప్రచారం చేసుకొనేవాళ్ళు. అట్లాగే కాంగ్రెస్‌లో వచ్చేటటువంటి land reforms కూడ ప్రచారానికే గాని అమలుకు కాదు. అయితే oppose చేస్తారా అని అడుగుతారేమో! Oppose చేసి ఉన్నవాళ్ళను కూడ వెళ్ళగొట్టడానికి తయారుగాలేము. నేను గవర్నమెంటును అడిగేది ఒక్కటే. Repeal చేసేంతవరకు ఈ Act ను extend చేయుమని అడుగుతున్నాను. 6 నెలల

కొకసారి extend చేసే బాధ తప్పిపోతుంది. క్రొత్త బిల్లు తీసుకువస్తామని అంటారు. మేము అనేకమందిని నమ్మినాము. కల్లూరి చంద్రమౌళిగారు Minister గా ఉండగా Comprehensive Bill తెస్తాము అంటే నిజమే అనుకున్నాము. కళా వెంకటరావుగారు తెస్తున్నాం అంటే నిజమే అనుకున్నాము. శ్రీ కె. వి. రంగారెడ్డిగారు తెస్తున్నామంటే నిజమే ననుకున్నాము. ఇప్పుడు రామ చంద్రారెడ్డిగారు చెపితేకూడ కాదనేది ఏమిలేదు. నిజమేనను కుంటాము. కాని అమలు జరిగేది మాత్రం ఏమిలేదు. మూడవ ప్రణాళిలో కూడా భూసంస్కరణలు అమలు జరిగేట్లు కనబడడంలేదు. తిరిగి ఈ విధంగా మా వద్దకు రాకుండా చేయమని కోరుతున్నాను. పేదవారికి యీ నాడు దిక్కులేకుండా పోతున్నది. వారిని రక్షించాలి. ఈ ఎవిధంగా వ్వటికప్పుడు ఆపదమొక్కులవలెగాకుండా రిపీల్ అయ్యేంతవరకు వుండే ప్రయత్నం చేస్తే బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

* *శ్రీ. జి. చినవెంకన్న (ఉరవకొండ)*:—అధ్యక్షా, 'కౌలుదారీ' చట్టం, అని వినడానికి యిది బాగుగానేవున్నది. కాంగ్రెసు ప్రభుత్వ హయాములో యిటువంటి చట్టముల పేర్లు యింకాచాలా వింటున్నాము. అందులో మధ్యపాన నిషేధ చట్ట మొకటి. ఇవి వినడానికిమాత్రం చాలా బాగుంటాయి. కాని అమలులో మాత్రం నేతిబీరకాయలో నెయ్యి ఎంతవుందో వీటివలన ఫలితంకూడా అంతేవుంటుంది. క్షీరసాగర భట్టు అనిపేరు వుంటే వాడియింట్లో మంచినీళ్లు కూడా దొరకనట్టు దీనిని కౌలుదార్ల రక్షణ చట్టం అనడానికి బదులు కౌలుదార్ల భక్షణచట్టం అంటే బాగుంటుంది. అనేకసార్లుగాయిది వాయిదా పడుతూ వస్తున్నది. ఇటువంటి చట్టాలు అమలులోనికి తెచ్చేముందు కొంత విషయ సేకరణ అవసరమని మనవిజేస్తున్నాను. కౌలుదారీచట్టంవస్తుందనగానే భూస్వాము లందరు కౌలుదార్లను గెంటేసి వారికి భూములు దక్కకుండా చేయడానికి ప్రయత్నించారు. ప్రతి సభ్యుడు తనతమ నియోజక వర్గములలో ఏ విధంగా జరిగిందీ ఒక్కసారి విలోకిస్తే యీ విషయం తెలియగలదు. అనంతపురం జిల్లాలో దీనివలన లాభపడినవారు ఒక్కరుకూడలేరు. ఇంతకుముందు యిన్ని ఎకరాలు యిచ్చుకొని కౌలుదార్లనుండి వ్రాయించుకునేవారు. కాని ఈ చట్టం వస్తుందని తెలిసిననాటినుండి ముందుగానే డబ్బు తీసుకొని వ్రాసియివ్వ కుండా భూములుతీసుకునే పరిస్థితి ఏర్పడింది. పంట పండినతరువాత యివ్వడానికే కష్టంగావున్న యీ సమయంలో ముందే ఏ విధంగా వారుడబ్బు యివ్వగలరో తమరే ఆలోచించండి. ముఖ్యమంత్రిగారికి కూడా ఈ విషయాలు తెలుసు. ఇదిచాల అన్యాయమైన విషయం. ఇంకా దీనిని వాయిదా వేస్తూపోవడంవలన లాభం ఏమీలేదని మనవిజేస్తున్నాను. భూసంస్కరణలు వస్తాయని తెలియగానే అంతా పంచుకున్నారు. పుట్టబోయేబిడ్డ పేరకూడా భూములు వ్రాసేసుకు న్నారు మనం పంచకపోయినా వారే పకంచేసుకున్నారుగదా, అనే ధోరణికూడా వినబడుతున్నది. ఇదిసరియైన ధోరణి కాదు. దీనిలో యింకెంత మాత్రం ఆలస్యం జరగకుండా వెంటనే ఒక సక్రమమైన బిల్లుతీసుకురావలసిందిగా ప్రభు

త్వాన్ని మరొకసారి కోరుతున్నాను. లక్ష్మణదాసుగారనుకుంటాను ప్రతిపక్ష సభ్యులు ఎంతసేపు, భూసంపదగూర్చి మాట్లాడుతారుగాని, యితర ఆస్థులపై పరిమితముల గూర్చి మాట్లాడరు అన్నారు. దానిని ఒప్పుకొనడానికి ప్రతిపక్షం తయారుగా వున్నదని వారికిమనవి చేస్తున్నాను.

(Sri K. Punniah in the Chair)

శ్రీ జి. సి. కొండయ్యగారు ఈ చట్టం సక్రమంగా అమలుజరగకపోయేందుకు కారణం కౌలుదార్ల బలహీనతే అన్నారు. వాళ్లు బలహీనులుగా వుండబట్టే ప్రభుత్వం రక్షించవలసిన పరిస్థితి ఏర్పడిందని మనవిజేస్తున్నాను. కాని ప్రభుత్వం అందుకు ఏమాత్రం సక్రమమైన ప్రయత్నం చేయడంలేదు. ఆ తప్పు కౌలుదార్లదికాదని, ప్రభుత్వముదేనని మనవిజేస్తున్నాను. మిత్రులు లక్ష్మణదాసుగారు జమీందారులను తొలగించాము, ఈనాందారులను తొలగించాము, అచ్చంగా గాంధీగారు ఏమిచెప్పారో అదే చేశాము అన్నారు. అయితే గాంధీగారు ఇచ్చిన నినాదం వారు మరచిపోయారేమో! మేము 16 సంవత్సరాలు కాంగ్రెసులో ఉన్నప్పుడు దున్నేవారికి భూమిహక్కు అనే నినాదం ఇచ్చేవారము. నూటికి 60 వంతులు భూమిఅయినా ఇప్పుడు దున్నేవారిచేతిలో ఉందా ? నూటికి 10, 12 మంది చేతులలో మొత్తం భూమిలో 80 వంతులున్నది. గాంధీగారి సిద్ధాంతం సక్రమంగా తుచ తప్పకుండా అమలు చేస్తున్నామని చెప్పే సందర్భంలో, 14 సంవత్సరాలు కాంగ్రెసు పరిపాలన అయిన తరువాత నూటికి 90 వంతులు భూమి నూటికి 10,12 మంది చేతుల్లో మాత్రమే ఉంటోంది ఈ చట్టాన్ని ప్రతి సంవత్సరం ఇట్లాగే వాయిదా వేయకుండా సమగ్రమైన చట్టాన్ని శాసనసభ ముందుకుతెచ్చి కొద్దిపాటి సౌకర్యాలు అయినా కలిగిస్తారని ఆశిస్తున్నాను.

*శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట) :—అధ్యక్షా, ఇపుడున్న కవులుదారీ చట్టాన్ని ఒక సంవత్సరం పొడిగించడానికి బిల్లును శాసనసభ ముందు ప్రవేశపెట్టారు. తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలోని చట్టాలను సమన్వయంచేసి సమగ్రమైన బిల్లును తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఇటువంటి ఒక బిల్లును ఇదివరలో శాసనసభలో ప్రవేశపెట్టి సెలక్టు కమిటీకి పంపారు. ఏ కారణమువల్లనో చాలకాలం తీసుకోవడం జరిగింది. భూసంస్కరణలలో ఒక ముఖ్య భాగమైన ఈ సమస్య పరిష్కారానికి ఇంతకాలం గడపడం ప్రభుత్వానికి ఉచితమా అని అడుగదలచుకున్నాను. ఇలాంటి ముఖ్యసమస్యపై బిల్లునుతెచ్చి ఎన్నో మాసాలు, సంవత్సరాలు సెలెక్టు కమిటీలో తీసుకోడం ప్రభుత్వం భావ్యం అని తలచిందా అని అడుగుతున్నాను. మరల క్రొత్త శాసనసభ వచ్చింది కాబట్టి తొందరగా చేయలేము, సంవత్సరం కావాలని కోరుతున్నారు. తెలంగాణాలో రక్షిత కవులుదారీ చట్టం అమలులోఉంది. ఆంధ్ర ప్రాంతంలో పొడిగించాలని చెబుతున్నారు. ఈ చట్టాన్ని చేయడం, దానిని సక్రమంగా అమలు చేయడం ప్రభుత్వం తన బాధ్యతగా భావిస్తున్నదా అని చూస్తే ఆచరణలో అటువంటిదేమీ కనబడడంలేదు. ఉదాహరణకు తెలంగాణాలో కవులుదారీ చట్టం సీలింగు చట్టం

రెండూ కలిపి ఒకే చట్టంగా చేయడం జరిగింది. 1960 లో సీలింగు చట్టం ప్రత్యేకంగా తయారుచేసుకోవడం జరిగింది. కవులుదారులకు సంబంధించిన వ్యవహారం తెలంగాణాలో అలాగేఉంది. దీని క్రిందివుండే కొద్ది సౌకర్యాలైనా రైతాంగానికి వచ్చేటట్లు అమలు చేస్తున్నారా అంటే అమలు చేయడంలేదు, మా జిల్లాలో రామన్నపేట తాలూకాలో కోటపర్తి అనే గ్రామం ఉంది. 80 ఎకరాల తరి భూమిని మొత్తం 100, 120 మంది రైతులు సాగుచేసుకుంటున్నారు. మొత్తం 500 మంది ఆధారపడ్డవారుంటారు. వారు 40 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటున్నారు. వారికి రక్షిత కవులుదారు ఫారమ్స్‌కూడా ఉన్నాయి. వారిని ఇపుడేదో హైకోర్టు తీర్పు వచ్చిందనే సాకుతో బేదఖలు చేయడానికి పూనుకున్నారు. రైతులు మాత్రం బేదఖలు కాలేదు. ఈ రోజున పోలీసు అధికారులు, మాల్ అధికారులు జోక్యం చేసుకుని ప్రభుత్వం hand over చేసుకున్నారు, ఇంతకు పూర్వం ఎవరు చేస్తున్నారు, ఎన్ని సంవత్సరాలుగా చేస్తున్నారు అనే విచారణకూడా మాల్ అధికారులు చేయలేదు. 145వ సెక్షన్ క్రింద భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఆ విధంగా కేసు నడిపిస్తున్నారు. 500 మందికి జీవనాధారమైన 80 ఎకరాల భూమి కానూన్ ప్రకారం రైతాంగానికి రక్షణ కలుగవలసినది పోయి భూస్వామికి రక్షణ కలిగించడానికి ప్రభుత్వ చర్య దోహదం చేసినదని చెప్పక తప్పదు. ఈప్రకారం దాదాపు 8, 9 మాసాలుగా కేసులు నడుస్తున్నాయి. ఒకవైపు చట్టంలోనే ప్రజానీకానికి సౌకర్యాలు తక్కువగా వుండగా, ఆవున్న తక్కువ సౌకర్యాలుకూడా సక్రమంగా వారికివచ్చే వీలులేకుండా పోలీసు, మాల్ అధికారుల బాధ్యతారహిత ప్రవర్తన ఉంటున్నది, ఉదాహరణంగా ఒకే కేసు చెప్పాను కాని ఇలాంటివి అనేకం ఉన్నాయి. తెలంగాణా చట్టంలోవున్న సెక్షన్ 38 (c) లేకుండాచేయాలని ఆంధ్ర బిల్లు సెలక్టు కమిటీలో ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఆ సెక్షన్ కవులుదారులకు రక్షణ కొంత ఉంది, గోపాలకృష్ణయ్య గారు చెప్పినట్లు అలాంటి సెక్షన్‌కలిగి కొద్దిపాటి సౌకర్యమైన రైతులకు కలుగజేసే తెలంగాణా చట్టాన్ని యథాతథంగా ఆంధ్రకు ఎందుకు అమలుజరుపరని ప్రశ్న వేస్తున్నాను. కౌలుదారులు భూస్వాముల భూములు చేస్తూంటే భూమి శిస్తుకు 5 రేట్లు ఆరు రేట్లు మునాఫే ఇవ్వాలని ఉంది, సెలక్టు కమిటీకి పోయిన బిల్లులో మెట్టభూమి అయితే 5 వవంతు, మాగాణి భూమి అయితే 4 వంతు ఇవ్వాలని ఉంది, దానిని కూడా సెలక్టు కమిటీ దశలో తగ్గించి ఏరకం భూమికైనా పంటలో మూడవ వంతు ఇవ్వాలని పొందు పరచినట్లు నాకు తెలిసినది. ఈవిధంగా చేయడంవల్ల రైతాంగాన్ని చాలా అన్యాయం చేసినట్లు అవుతుంది. తెలంగాణా ప్రాంతంలోని భూములలో చాలా తేడాలుంటాయి. ఏభూముల పరిస్థితులను బట్టి కౌలు విధానం ఎట్లాఉండాలి, తారతమ్యం ఉండాలా, లేదా, భూస్వామికి ఇవ్వవలసిన భాగం అక్కడ, ఇక్కడ ఒకే విధంగా ఉండాలా, లేదా ఇవన్నీ ఆలోచించాలి. రెండు చోట్ల ఒకేవిధంగా వుంటే ఇక్కడ రైతాంగానికి నష్టంకలిగే పరిస్థితి ఉంటున్నది. ఇలాంటి విషయాలలో సక్రమంగా పునర్విచారణచేసి బిల్లును తిరిగి మార్చి క్రొత్త స్వరూపంలో తీసుకురావలసి ఉంది. మేము కోరేది ఒక్కటే—హైదరాబాదు ప్రభుత్వం ఒకచట్టం చేసినది; దానిని అమ్లులు

పరచేందుకు ఎందుకు ముందుకురారు? మేము కూడా రైతాంగానికి సౌకర్యాలు కావాలని కోరేవారమేఅని తోటిసోదరులు చెప్పారు. మాటలు చెబుతారే కాని వోటింగు సమయం వచ్చేసరికి ప్రభుత్వాన్నే బలపరస్తూంటారు. మాటలు ఒకటి, చేతలు వేరు అనే పద్ధతిలో కాకుండా ఆచరణలో చూపెట్టాలని నామనవి. ఇపుడు తెలంగాణాలో చట్టాన్ని అవకాశం తీసుకొని సేవింగ్ చట్టాన్ని అవకాశం తీసుకుని ఇపుడు బేదఖలు చేయడానికి పూనుకుంటున్నారు. కౌలుదారుల హక్కులకు భంగంకలిగే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ఒకసారి ఒకచట్టం, మరొకసారి మరొక చట్టం తీసుకురాకుండా సమగ్రంగా ఆలోచించి తెలంగాణా చట్టాన్ని సరిగా సమన్వయంచేసి బిల్లు తీసుకువస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ వి. నరసారెడ్డి (నిర్మల్):— అధ్యక్షా రివిన్యూ మంత్రిగారు ప్రవేశ పెట్టిన సవరణ బిల్లును బలపరుస్తూ హైదరాబాదు టెనెన్సీ గురించి కొద్దిగా మనవి చేయాలని యీ అవకాశం తీసుకుంటున్నాను. హైదరాబాదు అగ్రికల్చరల్ టెనెన్సీ ఆక్టు వచ్చినతరువాత తెలంగాణాలో ఆదిలాబాదు నిజామాబాదు జిల్లాలలో రైతాంగానికి ప్రొటెక్టెడ్ టెనెన్సీ సర్టిఫికెట్సు దొరికినవి. ఇదివరకు రైతులు అనవసరంగా లిటిగేషనుతోనానా బాధలు పడేవారు. టెనెన్సీ ఆక్టు వచ్చినప్పుడు కోర్టులో కేసులు మానుకొని తహసీలులోని ట్రిబ్యునల్ ద్వారా టెనెన్సీ ఫారమ్సు దొరికినవి. టెనెన్సీ ఆక్టు వస్తుందనగా పిల్లల పేరపంచుకుని ఆక్టును భంగబరచే ఉద్దేశ్యముతో కౌలుదారులకు ఏమాత్రం సహాయం కాకుండా చేసినారని ప్రతిపక్ష సభ్యులు చెప్పినారు. ఆదిలాబాదు నిజామాబాదు జిల్లాలలో అలాంటిపని ఏ భూస్వామి కూడా చేయలేదు. హిందూలా ప్రకారం right by limit ఉన్నవారు కొడుకులు అన్నదమ్ములు పంచుకున్నారు గాని ఆదోషం ప్రభుత్వానిది కాదు. టెనెన్సీ చట్టం ఉద్దేశ్యం పూర్తి కాకూడదని చేసినవి stray cases ఉంటాయని మనవి చేస్తున్నాను. ఆదిలాబాదు జిల్లాలో హైదరాబాదు అగ్రికల్చరల్ టెనెన్సీ ఆక్టు అమలులోకి రాలేదని ప్రతిపక్ష సభ్యులలో కొందరు పెద్దలు అంటున్నారు. 38 సెక్షను తప్ప ఇంక ఏ సెక్షను అమలు జరపలేదని చూపించ గలుగుతారని అడుగుతున్నాను. 38 సెక్షను ఖమ్మం జిల్లాలో enforce చేసినామని ప్రభుత్వ మంటె ప్రెసిడెంటు ఆమోదం పొందలేదని భూస్వాములు హైకోర్టులో writ petition పెడితే ప్రెసిడెంటుయొక్క assent లేనందువల్ల హైదరాబాదు టెనెన్సీ ఆక్టు రద్దుచేయబడినది. ప్రెసిడెంటుయొక్క assent వచ్చినతరువాత సెక్షను 38 ని యితర జిల్లాలలో కూడా అమలుజరిపి R. D. Os కి స్పెషల్ పవర్సుయిచ్చి పట్టాలు చేయించ గలరని మనవిచేస్తున్నాను. ప్రతిపక్ష సభ్యులు 1960 లో అక్కడక్కడ దౌర్జన్యాలు జరిగా యన్నారు. ఆ ఆక్టు రద్దయినదని హైకోర్టు తీర్పు పేపర్లో పడ్డతరువాత ప్రొటెక్టెడ్ టెనెన్సీ లేదని టెనెన్సీ హక్కులు పోయాయని అక్కడక్కడ కొద్దిగా దౌర్జన్యాలు చేశారు. అంతమాత్రం చేత టెనెన్సీ ఆక్టును ప్రభుత్వంవారు అమలు పరచడం లేదంటే మెరిట్స్ మీద అనడంకాదని మనవిచేస్తున్నాను. అయితే తెలంగాణాలో చట్టంలో సెక్షను 38 గురించి legal flaw ఉండెను కనుక అమలుకాలేదు ఇప్పుడు ప్రెసిడెంటు యొక్క assent

తీసుకున్నారు కనుక legal flaw పోయినది. తరువాత కడం ప్రాజెక్టు క్రింద ప్రభుత్వం తీసుకున్న భూములకు నష్టపరిహారం యిచ్చే అవార్డులలో పదణాల వంతు రక్షిత కౌలుదారులకు ఆరణాలవంతు పట్టాదారులకు యిచ్చారు. ఇట్టి అమలు అయిందనడానికి ఆ ఉదాహరణ చాలనుకుంటాను. ఎక్కడా stray cases చూసి ఆక్టు అమలు కాదనడం న్యాయం కాదనుకుంటాను. లీగలైజు అయిన తరువాత సెక్షను 38 అమలు జరిగి రక్షిత కౌలుదారని ధృవపరిచినచో రైతు intensive cultivation చేయడంకోసం బ్యాంకు నుంచి అప్పులు తీసుకోడం సాధ్యంఅవుతుంది. ఒక సారి పట్టా అయితే ఎక్కువ కృషిచేసి ఎక్కువ లాభం పొందగలడని ప్రభుత్వం వారికి మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

*శ్రీ జి. గంగారెడ్డి (అంధోల్):—అధ్యక్షా, కౌలుదారి చట్టాన్ని ఇంకొక సంవత్సరం వరకు పొడగిస్తామనే బిల్లును బలపరుస్తున్నాను, కౌలుదారీచట్టం వస్తుందని ముందే నవరించు కొంటున్నారనే ధోరణిలో మాటలాడినారు. రోగం వస్తుందంటే మందులు వేసుకోవడం సహజమేకదా. మనం అందరం ఏమిచేస్తున్నామని ఆలోచించాలి. తెలంగాణాలో చదువుకొన్నవారు తక్కువ. ఆంధ్రలో బ్రహ్మాండంగా సేవచేసే వారున్నారుకదా గ్రామ లెక్కలలో ఏమిఉందో చూచి నడుములు కట్టుకొని పని చేయాలి. తెలంగాణాలో కౌలుదారులకే కాకుండా భూస్వాములకు కూడా అన్యాయం జరిగింది. లెవీఉన్నప్పుడు తప్పించుకోడానికి రామన్న, భీమన్న అనే కౌలుదార్ల పేర్లు వ్రాయించినందువల్ల వారికి రక్షిత కౌలుదారులనే సర్టిఫికేట్లు దొరికాయి. అశ్రద్ధచేసే వారికి ఖానూన్ సహాయ పడదు. అప్పుడు ఊరుకొని యిప్పుడు కావాలంటే దప్పికాగానే నూతి త్రవ్వి నట్లుంటుంది. తరువాత భూములను అన్నదమ్ములు పంచుకుంటున్నారన్నారు. హిందూ ధర్మం ప్రకారం పంచుకొనేహక్కు ఉంది. ఆ హక్కును మార్చనంత కాలం పంచుకుంటున్నారని విచారించి ప్రయోజనంలేదు. కాన్పుతోనే కాక కలంతో పుట్టించి పంచుతున్నారన్నారు. ఒకవేళ అన్యాయం జరిగితే కేసు పెట్టించితే బుద్ధి వస్తుందికదా. కొన్నిచోట్ల తెలంగాణాలో కౌలుదారులు కోరితే భూములు యిస్తామంటే వద్దని దస్తుబరదారు (withdraw) అయినవారున్నారు. దున్నేవారికే భూమి లభించేటట్లు బిల్లును రూపొందించాలనిమనవిచేస్తూ ఈ బిల్లును బలపరుస్తూ వివరిస్తున్నాను.

*శ్రీ ఏ. వెంకటేశ్వరరావు (నరసంపేట):—అధ్యక్షా, ఆంధ్రా టెనెన్సీ ఆక్టును ఒక సంవత్సరం పొడిగించాలని రివిన్యూ మినిష్టరు గారు ప్రతిపాదించారు. అసలు చట్టమును చూసినప్పుడు రైతులకు రక్షణయివ్వబడినదో లేదో తెలుస్తుంది. రైతుల హక్కులు రక్షించబడలేదని చాలామంది సభ్యులు చెప్పారు. ఆ సెక్షను చదివితే అర్థమవుతుంది. "Minimum period for every lease entered into between the landlord and his cultivating tenant on or after the commencement of this Act shall be six years. Every such lease shall be in writing and shall specify the holding, its extent and the rent payable therefore, with such other particulars as may be prescribed." అంటే lease లోకి enter అయేటప్పుడు వ్రాతపూర్వకంగా ఉండాలని ఒక షరతు,

Rent ఎంతో మెన్షను కావాలి. పూర్తి వివరాలు ఉంటేనే అది valid lease గా గుర్తించబడడానికి అవకాశం ఉంటుంది అని వ్రాశారు. కౌలుదారు భూస్వామి దగ్గరకు వెళ్ళి "అయ్యా lease deed వ్రాయండి" అని అడిగినప్పుడు తనంతట తాను కౌలుదారులకు హక్కులను సృష్టించే పత్రాన్ని వ్రాస్తాడని అనుకోడం కూడా చాల తప్పు.

*(Mr. Speaker in the Chair)*

అదేకాదు. అసలు వ్రాయడమే మహా ఎక్కువ అనుకొంటే దానిలో rent ఎంత అనే వివరాలు వ్రాస్తాడని అనుకొనడము పొరపాటు. మూడవది Stamps, Registration duties ఇందులో mention చేశారు. ఇది చెరిసగము భరించాలని అన్నారు. Lease enter అయినపుడు ఇటువంటి conditions వున్నట్లయితే tenants కు సాధ్యము కాదు. ఆంధ్ర తెలంగాణా చట్టాలను రెంటిని కలిపి సమగ్రమైన బిల్లును తీసుకొని రాబోతున్నారు. ఇవే provisions తెలంగాణాకు వర్తింప చేసినట్లయితే ఇక్కడ కాస్తో కూస్తో రైతులకు accrue అయిన rights ఈ దెబ్బతో ఎగిరిపోతాయనే భయము నాకువుంది. తెలంగాణా ఆక్టు ప్రకారం చాలవరకు rights ను tenants సంపాదించుకున్నారు. కొన్ని గ్యారంటీలున్నవి. ఆంధ్ర టెనన్సీ ఆక్టు చూసినట్లయితే భూమికి ఆకాశానికి వున్న వ్యత్యాసము కనపడుతుంది. 6 సంవత్సరాల తరువాత నోటీసులేకుండా భూస్వామి భూమిని resume చేసుకోవచ్చు. ఒకవేళ resume చేసుకోడానికి ఆటంక పరిచినట్లయితే తహశీలుదారు దగ్గర landlord పిటిషన్ పెట్టుకోవచ్చు. అయిన possession ను deliver చేస్తారు. తెలంగాణా ఆక్టు ప్రకారం landlord భూమిమీద enter కావడానికి వీలులేదు. తహశీలుదారు పర్మిషన్ లేనిదే భూమిని స్వాధీనము చేసుకొనడానికి వీలులేదు. period అయిపోయినా resume చేసుకోవడానికి ఇక్కడ అవకాశం లేదు. కాబట్టి తెలంగాణా చట్టములో వున్న టెనన్సీ రైట్సును ఆంధ్ర ఏరియాకు కూడ extend చేయడము ద్వారా ఈ Act మంచి స్వరూపాన్ని అందుకొంటుందని అనుకొంటున్నాను. ఆంధ్రలో కోర్టులలోకూడ రైతులు వారి rights ను establish చేసుకొన్న పరిస్థితులు లేవు. Document మీద వున్న ఇద్దరు witnesses "ఇది మా ముందు వ్రాయలేదని" అంటే కోర్టుగాని, తహశీలుదారుగాని ఏమిచేయగలరు? Lease వ్రాతపూర్వకముగా వుండాలని, rent వివరాలు వుండాలని అనడము సరియైనది కాదు. ఇప్పుడు కేవలము extension కోరుతున్నారు. ఇది సమయము కాకపోవచ్చు. consolidated Bill ను తీసుకొని వచ్చేటప్పుడు తెలంగాణా చట్టములో ఇవ్వబడిన హక్కులన్నీ రూపొందించాలని కోరుతున్నాను. తహశీలుదారుకు అధికారాలు ఇచ్చారు. ఆక్టులో వున్న rights కూడ రైతులకు దొరకడము లేదు. వీరు రాజకీయ ప్రాబల్యానికి లోను అవుతున్నారు. ఇతర corruptions కు లోనుఅవుతున్నారు. అసలు ఈ practice చాల Common గా వున్నది. ఇప్పటికే తహశీలుదారుకు పనులు ఎక్కువ అయిపోయినవి. Small Savings అని, loans collection అని మంత్రులు వచ్చినప్పుడు వారి వెంబడి తిరగడము ఇటువంటి పనులు

వుంటాయి కాబట్టి ఈ cases త్వరగా dispose కావడము లేదు. పనిలేని కారణము చేత అక్కడున్న కోర్టులను abolish చేయడానికి ప్రభుత్వమాలోచిస్తున్నట్లు పత్రికలలో చూశాము. అటువంటి అధికారాలు కోర్టులకు ఇవ్వడమువల్ల ఈ cases త్వరగా విచారించడము జరుగుతుంది. రైతులకు rights దొరకడానికి అవకాశము వుంటుంది. కాబట్టి ఇవన్నీ Consolidated Act లో పొందు పర్చాలని కోరుతున్నాను. ఆంధ్ర టెనన్సీ ఆక్టు ప్రకారం 6 సంవత్సరాలనుంచి సేద్యము చేస్తున్న వారందరికి protected tenants గా declare చేయాలని మనవి చేస్తున్నాను.

*శ్రీ కె. పున్నయ్య (పొందూరు):—అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు ప్రతిపాదించిన అమెండింగ్ బిల్లును నేను బలపరుస్తూ రెండు విషయాలు చెప్పదలచుకొన్నాను. Tenants యొక్క హక్కులను రక్షించడానికి ఈ Act ను తీసుకొనిరావడము జరిగింది. దీనిలోవున్న మంచిచెడ్డలు పరిశీలించేందుకుగాను సెలెక్టు కమిటీని వేశారు. వారుతొందరగా తీసుకొనిరాలేకపోయి నందుకు ఈ అమెండింగు బిల్లు అవసరమయినది. అది ఎందుకు తీసుకొని రాలేదో చర్చించనవసరంలేదు. కొత్త ప్రభుత్వము ఏర్పడినది, ఈ ప్రభుత్వము యొక్క పాలసీ కూడ రానున్న టెనన్సీ బిల్లులో స్పష్టముగా కనబడుతున్నది. ఇది కొత్త పద్ధతిలో జరగడమే చాల అవసరము. Minimum perod 6 సంవత్సరాలని Section 10 ఆంధ్ర టెనన్సీ ఆక్టులో స్పష్టపరచబడింది. 13 వ సెక్షన్‌లో 'under what circumstances evictions have to take place' అనేదిచెప్పారు. Evictions జరిపించకూడదని నేను చెప్పను. దానికికొన్ని circumstances స్పష్టముగా చెప్పబడినవి. వాటికి లోబడి evictions చేయించవద్దు. Evictions ఎటుతిరిగి జరిపించేదానికి అవకాశము వున్నపుడు 6 సంవత్సరాల period అనేది ఎందుకు limit చేయవలసి వచ్చింది ? అది అవసరంలేదని నా అభిప్రాయము. Section 13 ప్రకారం defaulter అయినపుడు evict చేయవచ్చు— "if he has done any act or has been guilty of any negligence, if he sub-lets the land. if he has violated any of the conditions of tenancy regarding the uses etc. etc." అనే లోపాలు ఉండాలి. అందుచేత ఈ నిబంధనలను satisfy చేసనపుడు—land lord has got the right to evict. In such a case where is the necessity for a provision that he has to be evicted immediately after six years.

అందుచేత ఇది చాలజాగ్రత్తగా ఆలోచించాలని నా అభిప్రాయము. Section 10 అవసరములేదు. Select Committee లో దీనిని delete చేస్తే spirit of the Act ను maintain చేయడానికి అవకాశము వుంటుంది. కనుక Select Committee కి తమరుకూడ సలహాలు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. Defaulter అయినపుడుకూడ ఒక provision చెప్పారు.

" If he has failed to pay rent due by him within a period of one month from the date stipulated in the lease deed " అని చెప్పారు. ఒక నెల లోపల పే చేయలేనంతమాత్రాన సెక్షన్ 13 క్రింద ఎవిక్షన్ అప్లికేషన్

లాండ్ లార్డ్ తీసుకొనటానికి అవకాశం వుంది. అందుచేత అది default కాదు. If he happens to be a proved defaulter then only he should be evicted and an application for eviction should have to be filed. కాని అలా కాకుండా ఒక నెల లోపల ఏవో కొన్ని కారణాల చేత పే చేయలేనంత మాత్రాన డిఫాల్ట్ క్రింద వారంతట వారే డిక్లేర్ చేస్తున్నారు. తహసిల్దారుకు ఎవిక్షన్ చేయించే అధికారం కల్గిస్తున్నారు. కనుక అంత తేలిగ్గా కాకుండా రీజనబుల్ టైం ఇవ్వటం మంచిది. రీజనబుల్ టైంలోగా పే చేయకపోతే అటువంటి అప్లికేషను తీసుకురావటానికి అవకాశం వుండాలి. రెమిషన్ విషయంలో కూడ సెక్షన్ 8 క్రింద "Where there has been a total or partial failure of crops in any year due to wide-spread calamities such as cyclone, drought or flood the cultivating tenant may make an application to the Tahsildar." అన్నారు. ఒకవేళ అటువంటి అప్లికేషను పెట్టక పోయినప్పుడు తహసిల్ ఏరియాలో క్రాప్ కండిషన్స్, సైక్లోన్ కండిషన్స్ వల్ల ఎఫెక్ట్ అయినప్పటికి "If the tenant happens to be not filing an application with the Tahsildar, the landlord can bring an application for eviction." అని స్పష్టంగా తెలియచేస్తున్నారు. ఆ సంగతి తమకు కూడా తెలుసు. తాలూకా తాలూకాకు క్షామం, సైక్లోను పరిస్థితులు ఏర్పడినప్పుడు రెమిషన్స్ డిక్లేర్ చేస్తూవుంటారు. రెమిషన్ ఇస్తున్నప్పుడు టెనెంట్ అనేవాడు మరల ఎందుకు దరఖాస్తు పెటుకోవాలి? నాకు కూడా అనుభవంవుంది. పాలకొండ తాలూకా 58వ సంవత్సరంలో ఫ్లడ్‌కు ఎఫెక్ట్ అయినది. గవర్నమెంటువారు రెమిషన్ ఇచ్చామని డిక్లేర్ చేశారు. అందువల్ల టెనెంట్స్ దరఖాస్తులు పెట్టుకోలేదు. రెమిషన్ ఇచ్చారు కనుక దరఖాస్తులు పెట్టుకోనంత మాత్రాన ఎవిక్షన్స్ జరిగిన ఘటనలు వున్నాయి. ప్రభుత్వం రెమిషన్ డిక్లేర్ చేసినప్పుడు టెనెంట్స్ దరఖాస్తులు పెట్టుకోవలసిన అవసరంలేదు. అలా పెట్టుకొనకపోతే వారిని ఎవిక్ట్ చేయించకూడదని స్పష్టంగా ఒక సెక్షన్ ఇన్‌కార్పొరేట్ చేయడం అవసరం. జ్యూరిస్డిక్షన్ తహసిల్దారుకు వుండాలా లేక సివిల్ కోర్ట్సుకు వుండాలా అనే విషయం వచ్చినప్పుడ తహసిల్దారుకు ఆ అధికారం లేకుండా సివిల్ కోర్టులకే ఇవ్వటం మంచిదనేది జనరల్‌గా వున్న అభిప్రాయం. ఈ టెనన్సీ వ్యవహారాలలో ఫాల్గొన్న ఎడ్వొకేట్స్ యొక్క ఎక్స్‌పీరియన్స్ కూడా అదే అభిప్రాయాన్ని తెలియచేస్తున్నాయి. తహసిల్దారు వద్ద ఎడ్‌జర్నమెంట్ తప్ప విచారణ జరగటం లేదు. ఎడ్వొకేట్ కనిప్పించినప్పుడే విచారణ చేసి ఆర్డర్స్ పాస్ చేయటం జరుగుతున్నది. నేను ఎగ్జాజిరేషన్‌గా చెప్పటంలేదు. ఎన్ని కేసులు ఏవిధంగా డిస్పోజాఫ్ చేశారనేదానికి ఒక ఆఫీసర్‌ను పంపించి విచారణ చేయిస్తే తెలుస్తుంది. సివిల్ కోర్టులలో లేట్ అవుతుంది, గందరగోళం అవుతుంది, టెనెంట్‌కు కాని, లాండ్ లార్డ్‌కు కాని న్యాయం లభించకపోవచ్చు అనే భ్రహ్మాండమైన సిద్ధాంతంతో తహసిల్దారుకు ఆ అధికారం ఇస్తున్నాము. కాని తహసిల్దారు వద్ద టెనెంట్స్‌కు న్యాయం జరగటంలేదు. టెనెంట్స్ ఎడ్వొకేట్స్‌ను ఎన్‌గేజ్ చేసుకోవటం కష్టంగా వుంటున్నది. బార్ ఎసోసియేషన్‌వారు ప్రభుత్వానికి ఇదివరకే తీర్మానం పాస్ చేసి పంపారు. టెనెంట్స్‌కు సంబంధించి జ్యూరిస్డిక్షన్

తహసిల్దారుకు, రెవెన్యూబోర్డుకు కాకుండా సివిల్ కోర్టులకు ఇవ్వటం మంచిదని వారు తెలియచేశారు. అంతేకాక ప్రతి తాలూకాలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్స్ వున్నారు. వారికి ఈ అధికారం ఇవ్వవచ్చు. ఫస్ట్‌క్లాస్ పవర్స్‌తో డిస్ట్రిక్ట్ మునిసిఫ్ మెజిస్ట్రేట్స్ వున్నారు, వారికి ఈ కేసెస్ ట్రై చేయటానికి అవకాశం ఇచ్చినప్పుడు ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల వల్ల ప్రజలకు న్యాయం కలగటానికి అవకాశం వుంటుంది. ఇదివరకు ఆశాఖకు మంత్రిగా వున్న బ్రహ్మానంద రెడ్డిగారు రాష్ట్రంఅంతా పర్యటించినప్పుడు బార్ ఎసోసియేషన్స్ ఈ విషయాన్ని వారికి తెలియజేశాయి. ప్రాపర్టీస్‌కు సంబంధించిన, టెనెంట్స్‌కు సంబంధించిన అన్ని విషయాలకు సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోని ప్రొవిజన్స్ ఎప్లయి అవుతాయని తమకు తెలుసు. తహసిల్దారుకు సివిల్ ప్రొసీజర్ కోడ్ ఏమి తెలుస్తుంది? అందువల్ల వారు ఎంతోభయంతో ఎడ్వొకేట్స్ కనిపించనప్పుడే విచారణ చేసి, కేసు ఎవరికో ఒకరికి అనుకూలంగా చేస్తూవుంటారు కాని చట్టబద్ధంగా న్యాయమైన సూత్రాలననుసరించి విచారణ జరిపించరు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాలను జాగ్రత్తగా గమనించాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ పి. సుందరయ్య:—అధ్యక్షా, ప్రభుత్వం టెనన్సి చట్టాన్ని ఏ సంవత్సరానికా సంవత్సరం పొడిగిస్తూ రావటం జరుగుతున్నది. 1956లో చేసిన చట్టాన్ని 1959లో తిరిగి ఒక సమగ్రమైన చట్టం తీసుకువస్తామని అన్నారు. కాని అలా చేయకుండా ఏటేటా వాయిదా వేయటం జరుగుతున్నది. 1959లో సమగ్రమైన చట్టం తీసుకువస్తామని బిల్లు ప్రవేశపెట్టటం జరిగింది. దానిని సెలక్టు కమిటీకి పంపించారు. తెలంగాణా, ఆంధ్రప్రాంతానికి కలిపి ఒక చట్టం తీసుకురావటానికి ఆ ప్రయత్నం చేయటం జరిగింది. శ్రీ రామమూర్తిగారు సెలక్టు కమిటీలో జరిగిన చర్చలు ఇచ్చట ఉదహరించటం సాంప్రదాయం కాదన్నారు. వారు శాసనసభలో జరిగిన కొన్ని ప్రొసీడింగ్స్ మరిచిపోయారు. 59 లో సెలక్టు కమిటీకి పంపిన బిల్లుకు ఏడాదికేడాది కాల వ్యవధి కోరుతూ ఈ శాసనసభ ముందుకు వచ్చినప్పుడు సెలక్ట్ కమిటీలో వున్న మేము ఎందుకు కాలవ్యవధి కోరవలసివచ్చిందీ, ఏ శాసన సభ అయితే అ సెలక్టు కమిటీని ఎన్నుకొన్నదో, ఆ శాసనసభ ఇచ్చిన గడువులో సెలక్టు కమిటీవారు రిపోర్టు ఎందుకు పెట్టలేకపోయారు అనే సమస్యలు వచ్చినప్పుడు దానికి కారణాలు ఈ శాసనసభకు తెలియచెప్పటం అవసరం. ప్రభుత్వం ఏ రూపంలో బిల్లు ప్రవేశపెట్టి సెలక్టు కమిటీకి పంపిందో, కాబినెట్ నిర్ణయం అంటూ ఏ రూపంలో ప్రవేశపెట్టిందో ఆ రూపాన్ని మార్చి కౌలుదార్లకు అదనమైన హక్కులు ఇవ్వటానికి తెచ్చిన బిల్లును ఆ హక్కులు తొలగించటానికి సెలక్టు కమిటీలో ప్రభుత్వం తరఫునుండే సవరణలు పెట్టటం, దానిమీద ప్రతిఘటనలు, చర్చలుజరిగి ఏదీ ఇదమిద్ధమని ప్రభుత్వం తేల్చుకోకుండా సెలక్టు కమిటీలో తుదిరూపం ఆ బిల్లుకు ఇవ్వ లేకపోవటం జరిగింది. ఈ రోజుకు కూడ ప్రభుత్వ విధానంఏమిటో మాకు తెలియదు. మొన్ననే పన్నెండవ తేదీన పదవీ స్వీకారం చేశాము కాబట్టి వాటన్నింటి గూర్చి ఇంకా ఆలోచించలేదు అని ఇప్పుడు సమాధానం చెప్పవచ్చు. కాని మేము **Select Committee** లో బిల్లుకు సంబంధించిన చర్చలు జరుపు

తున్నప్పుడు అక్కడ వచ్చిన మార్పులు, ఇక్కడ ప్రవేశ పెట్టినప్పుడు దాని స్వరూపము ఏ విధంగా ఉండినది, దానిని గురించి కొన్ని ముఖ్యమైన విషయములు గత పర్యాయమే మేము ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. ఉన్న హక్కులను కూడా తొలగించే రీతిగా చేస్తే, దానికి ప్రజలు హర్షించరు. మేము మాత్రము అటువంటి దానిని బలపరచడానికి తయారుగా లేము. మీరు ముందు ఇక్కడ శాసన సభ ముందు మాత్రము ఉన్న హక్కులకన్నా కాస్త అదనంగా ఇచ్చే దృష్టిలో బిల్లు ప్రవేశపెట్టి తరువాత Select Committee లో దానిని తలక్రిందులు చేసే పద్ధతిలో పెట్టడం అంటె అది శాసన సభను గౌరవించడం కాదు అనే విషయాన్ని గురించి కూడా వాదించడం జరిగింది. ఈ integreted Bill ఎప్పుడు ప్రభుత్వము తెస్తుందో తెలియదు. ఒక సంవత్సరం లోపల తెస్తాము అని చెప్పుతున్నారు. ఎందుకంటె ఒక సంవత్సరం దీనిని పొడిగిస్తామని time అడుగుతున్నారు. కాని మరల వచ్చే మార్చి లోపలైన సమగ్రమైన ఛట్టము చేస్తారని ఆశించేదానికి కూడా ఎంత మాత్రము అవకాశం ఉన్నదో చెప్పడం కష్టము. మంత్రిగారు, ప్రభుత్వం తరఫున ఒక firm declaration ఇక్కడ చేస్తే తప్ప ఈ సంవత్సరంలోపల ఇక్కడ వస్తుందో లేదో చెప్పలేము. అది సాధ్యమైనంత త్వరలో తేవాలనే మా యొక్క policy. ఈ సిద్ధాంతాలు, సూత్రాలు గత పదేళ్ల నుంచి చర్చిస్తున్నవే కాబట్టి, రేపు జూన్‌లోనైనా దానికి ప్రవేశ పెట్టి నవంబరుకంతా దానిని pass చేసే దానికోసం సర్వ ప్రయత్నాలు చేస్తే సాధ్యం అవుతుంది. అది ప్రభుత్వము యొక్క విధానాన్ని బట్టి ఉంటుంది. అది చేసేటప్పుడు మాత్రము మేము మరొక పర్యాయము దానిని సంబంధించి ఇది వరకు జరిగిన వ్యవహార కాండ అంతా ప్రభుత్వ దృష్టికి తెచ్చి, కొన్ని సూత్రాలు ప్రధానంగా ప్రభుత్వ దృష్టిలో పెట్టుకోవలెనని కోరుతున్నాము. తెలంగాణాలో 1950 లో ప్రారంభమై 1954 లో ఒక సమగ్రమైన కౌలుదారీ రక్షణ చట్టము వచ్చింది. అందులో గరిష్ట పరిమాణానికి సంబంధించిన పరిమితిని, ఆంధ్ర ప్రదేశ్ సీలింగు Act లో, తెలంగాణాలో ఉన్నటువంటి సీలింగు కన్నా ఇంకా ఎక్కువ సీలింగు పెట్టి, అంత వరకు తెలంగాణాలో ఉన్న రైతాంగానికి ఉపయోగ పడేటటువంటి సీలింగును కూడా త్రోసిపారేసి, ఆంధ్ర ప్రదేశ్ సీలింగు చట్టము పెట్టి తెలంగాణా రైతాంగానికి కూడా నష్టము కలుగ జేశారు. ఆ విధంగా తెలంగాణాలో ఉన్న భూస్వాములకు అనుకూలంగా చేయడం జరిగింది. ఆ సీలింగు బిల్లుసు గురించి మేము చాలా గట్టిగా దెబ్బలాడాము. ఇప్పుడు ఆ సీలింగు బిల్లుకు సంబంధించిన clauses తప్ప, ఈ కౌలుదారీ రక్షణ చట్టానికి సంబంధించిన క్లాజులన్నీ కూడా ఇంకా అమలులో ఉంటాయి అని దీంట్లో ఒక saving clause పెట్టుకొన్నాము. కాని ఇప్పుడు ఆ ఆశ కూడా పోతున్నది. ఈ ఆంధ్ర ప్రదేశ్ కౌలుదారీ రక్షణ బిల్లు అని ప్రవేశ పెట్టిన దానిలో ఈ రోజు తెలంగాణాలో కౌలు రైతులకు ఉన్న హక్కులకు కూడా భంగము కలిగే విధముగా ఉన్నది. ఉదాహరణకు, తెలంగాణా రైతాంగము ఈ రోజు తాము సాగుచేస్తున్నటువంటి కౌలు భూముల మీద ప్రభుత్వానికి ఎంతైతే పన్ను కడుతున్నారో, ఆ assessment కు, మాగాణి అయితే 8 రెట్లు

మెట్ట అయితే 4, 5 రెట్లు అని ఆ రీతిగా ఇవ్వవలసిందని నిర్ణయించడం జరిగింది. కాని రేపు రాబోయే బిల్లులో మాగాణి అయినట్లైతే పండిన పంటలో, gross produce లో నాలుగవ వంతు అని, మెట్ట అయితే 5 వ వంతు అని పెడుతున్నారు. ఈ కొత్త బిల్లులో పెట్టబోయే రేట్లు, ఇది వరకు తెలంగాణాలో 1950 లో ప్రవేశ పెట్టి 1952 లో press చేసి, 1954 లో finalise చేసినటువంటి దాని ప్రకారం ఇచ్చుకో వలసిన రేటుకన్న ఎక్కువగా భూస్వామికి కౌలు రైతు ఇచ్చుకోవలసి యుంటుందనే విషయం ఆ రేటు ఈ కొత్త చట్టములో పెరుగుతుందనేది మనస్సులో పెట్టుకోవాలి. అది గాక, ఉన్న హక్కులను కూడా తొలగిస్తున్నారు అనే దృక్పథము మేము Select Committee లో చెప్పాము. శాసన సభ వేదిక మీద కూడా చెప్పాము. ఆ పద్ధతి మాత్రము రేపు తెచ్చేటటువంటి integrated Bill లో ఉండకూడదని చెప్పుతున్నాము. ఇంకా ఎక్కువ హక్కులు వచ్చే విధంగా ఉండాలి గాని ఉన్న హక్కులను తొలగించే విధంగా ఉండకూడదు. Integration అంటె, ఈ ప్రాంతములో మేలుగా బాగుగా ఉండే దానిని ఆ ప్రాంతానికి కూడా వర్తించేటట్లు అక్కడ మేలుగా, బాగుగా ఉండే పద్ధతులను ఇక్కడ కూడా వర్తింప చేయడము జరగవలెను గాని అక్కడ రైతులకు నష్టంగా ఉండేది ఇక్కడ కూడా పెట్టి, ఇక్కడ బాగలేనివి కొన్ని అక్కడ కూడా పెట్టి ఆ విధముగా రెండు ప్రాంతాల రైతులకు నష్టకరముగా చేయడం integration అనిపించుకోదు. తరువాత ఫలసాయంలో ఇంత అనే దానికంటె తెలంగాణాలో ఉన్నరీతిగానే assessment కు ఉన్న రేట్లు అనే పద్ధతి పెట్టినట్లయితే బాగుంటుంది. ఆ విధంగా అయితే అది ఖచ్చితంగా ఉంటుంది. ఫలసాయం అన్నట్లయితే ప్రతిఏటా అది మారిపోతుంది. ఒక ఇదమిద్ధమనే పద్ధతి లేకుండా పోతుంది. రెండవది తెలంగాణాలో, రైతాంగం కొన్ని ఏళ్లు సాగు చేసుకొంటూ ఉంటే వారికి protected tenancy వచ్చి, భూస్వామి తన స్వంత వ్యవసాయానికోసం ఆ భూమిని స్వాధీనం చేసుకొనే హక్కు గనుక కొన్ని సందర్భాలలో వినియోగించుకోగలిగితే, ఆ రీతిగా స్వంత సేద్యం కొరకు తీసుకొన్నప్పుడు ఈ రక్షిత కౌలుదార్లకు ఒక basic holding వరకు ఆ భూమిని కొనుక్కొనే హక్కు ఉన్నది. ఆ కొనుక్కొనే పద్ధతిలో కూడ దాని assessment కు 30, 40 రేట్లుకంటే హెచ్చుగా లేకుండా దానిని వాయిదాల ప్రకారంగా ఇచ్చుకొనే రీతిగా ఉన్నది. ఆ విధంగా రక్షిత కౌలుదారుకు కాస్తో కూస్తో భూమి ఇచ్చి, అంతకు మించిన దానినే భూస్వామి స్వాధీనం చేసుకో వచ్చుననేదే తెలంగాణా చట్టములో ఉన్నటువంటి కీలకమైన విషయము. దానిని ఆంధ్ర ప్రాంతానికి కూడా వర్తింప చేయాలని, అంతా పూర్తిగా కాకపోయినా, కొంతవరకైనా వర్తింప చేయాలని ముందు ప్రవేశపెట్టిన బిల్లులో ఉన్నది. అది Select Committee స్థాయిలో వచ్చేటప్పటికి, అధికార పార్టీ, ప్రభుత్వము యొక్క mandate అనే రీతిగా ఈ protected tenancy హక్కులను ఆంధ్ర ప్రాంతానికి వర్తించ కూడదని, అది కాగితం మీద ఉంటే ఉంటుంది గాని, ఆచరణలో లేకుండా చేసే దాని కోసం ఈ కొత్తగా పెట్టిన గరిష్ట పరిమాణం చట్టములో ఆ రీతిగా 4½ రెట్లు అని పెట్టారు.

సీలింగును ఎక్కువ పెంచారు అనుకోండి. ఈ సీలింగును పెంచిన మేరకు ఆ భూమిలో ఒక సెంటు కూడా లేకుండా తిరిగి భూస్వామి దానిని స్వాధీనం చేసుకోవచ్చు, తెలంగాణా చట్టములో కౌలుదారుకు కనీసం కొంత వదలి పెట్టి, మిగిలింది భూస్వామి స్వాధీనం చేసుకోవచ్చునని ఉంటె, ఇప్పుడు కనీసం ఒక సెంటుభూమి కూడా లేకుండా కొత్తగా ఆంధ్ర ప్రదేశ్ వచ్చిన తరువాత ప్రవేశ పెట్టినటువంటి గరిష్ట పరిమాణం మేరకు భూమిని అంతా స్వాధీనం చేసుకొని, ఏమైన మిగిలితే కౌలుదార్లకు ఉంటుందని అన్నారు. ఆ రీతిగా స్వాధీనం చేసుకొన్న తరువాత ఒక సెంటు భూమి కూడా కౌలుదార్లకు ఉండదుఅనేది స్పష్టంగా కన్పడుతుంది. అందుచేత ఆంధ్ర ప్రాంతంలో రక్షిత కౌలుదార్లకు హక్కు ఇస్తారు అనేది అట్లా పెట్టండి. అసలు తెలంగాణాలో ఉన్న దానిని కూడా భగ్నం చేసే రీతిగా ఆ బిల్లును తీసుకు రావడం జరిగింది; Select Committee లో, అందుచేత మేము దానిని గట్టిగా వ్యతిరేకించడం జరిగింది. అవన్నీ కూడా శాసన సభ ముందు పెట్టాము. ఇప్పుడు కొత్త మంత్రివర్గం వచ్చింది కాబట్టి, వారు దానిని నిర్ణయించి దానికి ఒక తుది రూపము తీసుకు రావాలి గనుక వారు ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని, కౌలుదార్లకు నిజమైన రక్షణ, హక్కులు కలిగించే విధంగా నిర్ణయించ వలెనని ఇవన్నీ వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇదివరలో ఆంధ్ర ప్రాంతములో కౌలుదారు రక్షణ చట్టము క్రింద వివిధ భూస్వాముల క్రింద ఉన్న కౌలుదార్ల యొక్క హక్కులు అన్నీ పోయి దాదాపు ఎవరు కూడా legal గా కౌలుదార్లుగా లేకుండా అయిపోయినారు. వారు ఏదో ఒక మాట పడి పాలేర్ల క్రింద చేస్తూ ఉంటే ఉండవచ్చుగాని, legal గా భూస్వామి క్రింద కౌలుదారుగా నామ మాత్రంగా కూడా కాకుండా అయిపోయారు. ప్రధానంగా కౌలుదార్లు ఉన్నారంటే, దేవాదాయ, ధర్మాదాయ భూముల క్రింద నే కొంతవరకు ఉన్నారు. వారికి మాత్రం కొన్ని హక్కులు ఉన్నాయి. ఇప్పుడు ఉన్న ఆంధ్ర ప్రాంతము కౌలుదారీ రక్షణ చట్టము క్రింద Select Committee లో మరల ప్రభుత్వము తరఫున, దేవుని మీద భయం ఎక్కువ అయి పోయింది కాబోలు, దేవాదాయ, ధర్మాదాయ భూములకు ఈ కౌలుదారు రక్షణ చట్టము వర్తించదని అక్కడ ఒక ప్రత్యేకమైన సవరణ తీసుకురావడం జరిగింది. అధికార పార్టీ యొక్క నిర్ణయమనిచెప్పిం ఇది integration కాబట్టి, తెలంగాణాలో దేవాదాయ, ధర్మాదాయ భూములకు కౌలుదారీ రక్షణ చట్టము వర్తించేదిలేదు కాబట్టి ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ వచ్చింది కాబట్టి ఆంధ్ర ప్రాంతములో కూడా ఈ దేవాదాయ, ధర్మాదాయ భూములకు ఈ రోజు ఉండే కౌలుదారీ రక్షణ చట్టాన్ని అమలు పరచకుండా, దానిని ఆ సంస్థల క్రింద ఉండే భూములకు మినహాయించే రీతిగా సవరణ తీసుకు రావడం జరిగింది. అందుచేత అక్కడఉన్న హక్కులు యిక్కడ యివ్వటం లేదు, ఇక్కడఉన్న హక్కులు అక్కడ యివ్వకుండ అక్కడ లేనివి యిక్కడ వర్తింపచేస్తామన్ని, యీ రీతిగా సమన్వయం చేయటానికి కృషి చేయటంవల్లనే సెలెక్టు కమిటీలో చాల తర్జనభర్జనలు జరిగితే ప్రభుత్వ విధానం ప్రకటించాలన్నాము. శాసన

సభలో ఒక విధంగా చెబుతారు, సెలెక్టు కమిటీలో యింకొక విధానం అవలంబించే పద్ధతి సరైనది కాదని మేము ప్రతిఘటించాము. శ్రీ రామమూర్తిగారు చెబుతూ ప్రతిపక్షం ఆదుర్దా చూపించుట లేదని, యీ బిల్లుపోతే పోయిందితే అనే ధోరణిలో ఉందనీ, ఈ బిల్లు శాసనం కాకపోవటానికి ప్రతిపక్షానికి బాధ్యత ఉన్నది అని వారు చెప్పుట చాల సాహసం అని చెప్పక తప్పదు. అదనంగా హక్కులు యిస్తామని బిల్లుతెచ్చి సెలక్టు కమిటీ స్టేజికి వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న హక్కులను కూడ రద్దుచేసి బిల్లును రూపొందించినప్పుడు అటువంటి బిల్లును ప్రతిపక్షం ఆహ్వానించి కౌగలించుకుంటుందని అనుకొన్నారా? అందువల్ల మేము ప్రతిఘటించాము. ప్రభుత్వం ఎందుకు వదిలి వేసింది? కౌలుదార్లకు హక్కులుండాలని ప్రణాళికలలో పదేళ్ళుగా చెబుతున్నారు, దానికి భిన్నమైన బిల్లు తెస్తే ప్రజలకు ఎన్నికలముందు ఏ విధంగా చెప్పుకోగలం, ఎన్నికలు అయిన తరువాత తెచ్చుకోవచ్చునులే, అని ఆ బిల్లును వాయిదా వేసియుంటారని నా అంచనా. ఇప్పుడు ఎన్నికలు అయినవి. ఇప్పటికైనా జూన్ నెలలో ప్రవేశ పెట్టి సెలెక్టు కమిటీకిపంపి నవంబరులో పాస్ చేయవచ్చును. అభివృద్ధి నిరోధక కౌలుదారీ చట్టం కాకుండా తెలంగాణాలోని కౌలుదార్లకు యిచ్చినటువంటి హక్కులనైన ఆంధ్రప్రాంతానికి విస్తరింప జేయుటానికి వీలుగా చేయాలని కోరుతున్నాను. మరొక కాంగ్రెసు సభ్యులు చెబుతూ తెలంగాణా కౌలుదారీ చట్టములో 38 (e) తప్ప ఏ సెక్షన్ అమలు జరపలేదో చెప్పమని అడిగారు. అసలు ఆ చట్టములో ప్రధానమైనది 38 (e). రక్షిత కౌలుదార్లకు పత్రాలు వచ్చినప్పుడు, ఆ పత్రాలమీద వారికి పట్టాయిచ్చి ధర కట్టుకొనేందుకు సెక్షన్ 38 (e). అది అసలు జరపకుండ మిగిలిన సెక్షన్సు అమలు జరిపినామంటే అది న్యాయం కాదు. కౌలుదార్లకు ఏదైతే భూమిని యిప్పిస్తుందో అది అమలు జరపకుండ మిగిలినవి అమలు జరిపినామని, ఆ రీతిగా వాదించుటలో అర్థం లేదు. ఇంతలో హైకోర్టు ఆర్డరు వచ్చింది, అమలు జరపలేదు అనవచ్చు. అవి శాసనసభలో చెప్పవలసిన మాటలు కావు హైకోర్టు తీర్పు 1961 లో వచ్చింది. తరువాత ఆర్డినెన్సు తెచ్చారు; మనం పాస్ చేశాము. ప్రెసిడెంటు ఆమోదం లేదనే టెక్నికల్ కారణంవల్ల invalidate చేశారు. ఖమ్మం జిల్లాలో అమలు జరిపారు. మిగతా జిల్లాలకు వ్యాపింపజేస్తే ఏమవుతుందోనని అమలుచేయ లేదు. ఉన్న పరిమిత హక్కులైనా సాగుచేసుకొంటున్న రక్షిత కౌలుదార్లకు కూడ దొరకలేదు. పత్రాలు దొరికిన వారందరికీ భూమి దొరకలేదని ప్రభుత్వ లెక్కలే ఋజువు చేస్తున్నవి. 50% కౌలుదార్లను తొలగించారు. 38 (e) క్రింద రక్షిత కౌలుదారీ పత్రాలు ఉన్నవారికి భూములకు పట్టాలివ్వాలని ఆందోళనచేస్తే అమలు జరుపుతామంటూ వాయిదాలు వేశారు. ఆంధ్రప్రదేశ్ గరిష్టపరిమితి చట్టం చేసేటప్పుడు వాగ్దానం చేశారు. ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ రక్షణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు ఆ రోజున రెవిన్యూ మంత్రిగాఉన్న రంగారెడ్డి గారు చెప్పారు: ఆంధ్రప్రాంతానికి చేసినా చేయలేక పోయినా తెలంగాణా చట్టములోని 38 (e) ప్రకారం తెలంగాణా అంతటికీ వర్తింపజేసి పత్రాలు ఉన్నవారికి భూమికి పట్టా యిస్తామన్నారు. అదిచెప్పి ఒక సంవత్సరం అయినది.

గాని ఆ ప్రకారం చేయలేదు. ఎందువల్ల? అడ్డం వచ్చింది హైకోర్టు తీర్పు కాదు. ఈ చట్టం క్రిందఉన్న హక్కులు అమలు జరపటానికి తెలంగాణా భూస్వాములకు యిష్టంలేక వారి పలుకుబడి ఉపయోగించి ఆంధ్రప్రాంతంలోని భూస్వాముల సహాయం తీసుకొని యిది మీకు వర్తింపజేయము, మీరు మాతో కలవండి, 38 (e) అమలు జరపకుండా చూస్తాము, మీరు మేము కలిసి కౌలుదార్లకు ఏమీ దొరకకుండ చేస్తామని ఒడంబడికకు వచ్చారేమో. అందువల్ల నీరు కార్చటం జరిగింది. గరిష్టపరిమితి పెట్టితే భూమి ఎక్కడనుంచి వస్తుంది అన్నారు. పంచాలనుకుంటే వస్తుంది. ఇతరులపేర ఆస్తి బినామీగా వ్రాసేశారు. మన దేశంలో హిందూ చట్టం, క్రిస్టియన్ చట్టం, ముస్లిమ్ చట్టం ప్రకారం వారసత్వపు హక్కు ఉన్నది. కుటుంబం అంటే నాలుగు నెలల బిడ్డ, కడుపులో ఉన్న బిడ్డ, రాబోయే బిడ్డ, అందరిపేర వ్రాసుకొనే హక్కు ఉన్నది, ఆ ప్రకారం వ్రాసుకొన్నాము తప్పితే, వేరేగా బినామీ చేయలేదు అన్నారు. మా విమర్శ అదికాదు. కాంగ్రెసుపార్టీ ప్రకటించిన ప్రణాళికలోనే, పార్లమెంటు అంగీకరించిన ప్రణాళికలోనే కుటుంబం అంటే అయిదుగురు అని, అంటే భార్య, భర్త, చిన్నబిడ్డలు—వారిమీద ఆధారపడినవారు కలిపి మొత్తం అయిదుగురు ఉన్నకుటుంబం అన్నారు. ఒక కుటుంబంనుంచి భూమిని తీసుకుంటే రు 3,600 నికరాదాయానికి మించని భూమిని తీసుకొనకుండా ఉంచి, మిగిలినది తీసుకొని పంచాలని సూత్రం. కొన్ని loopholes మీరుచేసే చట్టములో పెట్టి, తప్పించుకొనుటకు వీలుగాచేసి వారసత్వం ప్రకారం పంచుకొన్నామంటే యీ చట్టాలు ఎందుకు? ఆచరణలో చూస్తే కౌలుదార్ల హక్కులను రక్షించుటలేదు. వెంగళరావుగారు చెప్పారు—కౌలుదార్లకు ఖమ్మంలో ఘనకార్యాలు చేశామని కాంగ్రెసు పలుకుబడి పెరిగిందన్నారు. పెరగటానికి అనేక కారణాలున్నవి. అవి వారికి మాకు తెలుసు. కాంగ్రెసు గొల్లసుద్దులలో, కమ్యూనిస్టు గొల్లసుద్దులలో చెబుతారు—మీ రహస్యం మాకు తెలియదా, మా రహస్యం మీకు తెలియదా—అనేది ఉంటుంది. ఖమ్మం జిల్లాలో 93 వేల ఎకరాలు పంచుటకు మిగులుతుంది అన్నారు. కళా వెంకటరావుగారి టైములో చెప్పారు. 93 వేలు కాదు, మూడు వేలు మిగులుతుంది అన్నారు, పంచేటప్పుడు 300 లేదు, 3 సెంట్లు కూడ పంచారో, లేదో తెలియదు. అందుచేత ఖమ్మం జిల్లాలో భూములు పంచిపెట్టాము అంటే అదేమీ పెద్ద ఉపయోగం లేనిమాట.

శ్రీ వెంగళరావు :—ఖమ్మం జిల్లాలో భూములన్నీ పంచిపెట్టారని నేను చెప్పలేదు. కౌలుదారీ శాసనం ప్రకారం 38 (e) అమలు అయినదని చెప్పాను. అదనపు భూములు తీసుకోవాలి, 53 సెక్షన్ అమలు కాలేదు, పంచిపెట్టే దశ రాకముందే ఆంధ్రప్రదేశ్ అయినది, అని చెప్పాను.

శ్రీ పి. సుందరయ్య :—వారు చెప్పింది material సవరణ కాదు. అంగీకరిస్తాను. వారి పాయింట్—కౌలుదారీ రక్షణ చట్టం అమలు జరపామని, రైతాంగానికి ఘనకార్యం చేశాము కాబట్టి కాంగ్రెసు పలుకుబడి 1952 కన్న 62 కి పెరిగింది అనేది సరైనది కాదని చెబుతున్నాను. ఖమ్మం

జిల్లాలోకూడ అదనపు భూమితీసి పంచిపెడతా మన్నది సున్నచుట్టారు. రక్షిత కౌలుదార్లను తొలగించగలిగిన మేరకు తొలగించి, ఇక సాధ్యంకాని పరిస్థితిలో, గాలికిపోయే పేలపిండి రామార్పణం, కృష్ణార్పణం అన్నట్లుగా, ఇక ఎట్లాగూ వాళ్లను తొలగించలేము కాబట్టి, వాళ్లకు పట్టాలిస్తే, యీ గొడవంతా పోతుంది, కాస్త డబ్బుకూడ వస్తుంది అనే ఉద్దేశంతో కొన్నిచోట్ల భూములిచ్చి ఉండవచ్చు. పేద ప్రజలకు భూమి దొరకే విధంగా, తెలంగాణా కౌలుదారీ చట్టాన్ని ఖమ్మం జిల్లాలో అయినా అమలు జరిపారు అన్నది మేము అంగీకరించటంలేదు. ఫేక్ట్స్ మమ్మల్ని బలపరుస్తున్నవి కాని మిమ్మల్ని (ప్రభుత్వాన్ని) బలపర్చటంలేదు. ఇప్పుడు మంత్రిగారు తిరిగి ఒక సంవత్సర కాలం అడుగుతున్నారు. గత సంవత్సరం యీ బిల్లు వచ్చినపుడు నేను చెప్పాను—"ఒక సంవత్సరంలో ఎన్నికలు రాబోతున్నాయి; ఈ ఎన్నికల లోపల మీరు యీ చట్టం తేవటం సాధ్యం కాదు; నవంబరులో సెలక్ట్ కమిటీ రిపోర్టు బయటకు వచ్చినప్పటికీ, మీరు పాస్ చేయటం సాధ్యంకాదు; అందుచేత ఇంకో ఆరు మాసాలు 62 నవంబరుదాకా టైమ్ తీసుకోండి; జులై, ఆగస్టు సెషన్‌లో ఆ బిల్లు పాస్‌చేయటానికి వీలుంటుంది" అని నేను చెప్పినపుడు "కాదుకాదు; మేము తప్పకుండా తెస్తాము; మళ్లీ ఎక్‌స్టెన్‌షన్ కోరటమన్నది లేకుండా సమగ్రమైన చట్టమే తెస్తామని గత మార్చినెలలో వాగ్దానంచేసి, ఒక సంవత్సరం మాత్రమే ఎక్‌స్టెన్‌షన్ తీసుకొన్నారు. అంటే ప్రజలకు ఒకఆశ చూపించారు. వచ్చే మార్చి నాటికి సమగ్రమైన చట్టంవస్తుంది; ఏవో అధికారాలు హక్కులు దొరుకుతాయి—అనే ఆశ ప్రజలకు చూపించటానికే యీ ఆలస్యం చేస్తున్నారు. మళ్లీ ఏవో కారణాలు చూపించి, మళ్లీ ఇంకో సంవత్సరం పొడిగించమని కోరకుండా, ఇప్పటికైనా సమగ్రమైన కౌలుదారి రక్షణ చట్టం తెలంగాణా రైతాంగానికి ఉన్న హక్కులకు తగ్గకుండా, ఇంకా అదనంగా హక్కులు ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి వచ్చేటట్లుగా ఆ సమగ్రమైన శాసనాన్ని జూన్‌లో ప్రవేశపెట్టి, నవంబరులో పాస్ చేయటానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని, ఆ రకంగా హామీ ఇవ్వాలని కోరుతున్నాను. దేవాదాయ ధర్మాదాయ సంస్థలకు సంబంధించిన భూములమీద ఉన్నటువంటి కొద్దిమంది కౌలురైతులకైనా ఒక సంవత్సరంపాటు కొన్ని హక్కులు ఉండవలసి ఉంటుంది కాబట్టి, ఆ దృష్టితో ఎక్‌స్టెన్‌షన్ తప్పితే—సమగ్రమైన చట్టం వెంటనే తేవటానికి ప్రభుత్వం పూనుకోవాలని, ఆ విధంగా ప్రభుత్వం తన విధానాన్ని ప్రకటించాలని కోరుతూ నేను ముగిస్తున్నాను.

రెవిన్యూశాఖమంత్రి * (శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి):—అధ్యక్షా, ఆంధ్ర ప్రాంతంలో ఉన్న కౌలుదారి చట్టాన్ని ఒక సంవత్సరం వరకు పొడిగించాలనే సవరణ-బిల్లుపై దాదాపు 21 మంది సభ్యులు మాట్లాడారు. కౌలుదార్లను బేదఖలు కాకుండా, కాపాడాలనే ఉద్దేశ్యంతో, యీ చట్టాన్ని ఒక సంవత్సరం ఎక్‌స్టెండ్ చేయాలని, యీ లోపల ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు కలిపి, ఒక సమగ్రమైన చట్టాన్ని శాసనసభముందు పెట్టి, పూర్తిగా చర్చించిన తర్వాత,

పాస్ చేయాలనే ఉద్దేశంతో ఇప్పుడు యీ బిల్లు తీసుకురావటం తటస్థించింది. దానిపై గౌరవ సభ్యులు తమ అమూల్య అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఇప్పటికి చాలాసార్లు ఎక్‌స్టెన్‌షన్ కోరుతూ పోయారే తప్ప, ఆ సమగ్రమైన శాసనాన్ని పాస్‌చేయటం జరగలేదని కావాలని ఆలస్యం చేస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు ఆక్షేపించారు. ఎన్నికల కారణంగా ఆ బిల్లును సెలక్టకమిటీ చర్చించి, శాసన సభముందు ప్రవేశ పెట్టలేక పోయింది. ఇప్పుడు మరల ఎక్‌స్టెన్‌షన్ కోరవలసిన అవసరం ఉండకూడదనే ఒక సంవత్సరం ఎక్‌స్టెన్‌షన్ కోరుతున్నాము. శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు "ఏడు సంవత్సరాలేకాదు; పది సంవత్సరాలు కోరండి" అన్నారు. కొందరు "కొత్త యాక్టు వచ్చేంతవరకు ఉండాలి; కొత్త యాక్టురాగానే ఇది రిపీల్‌కావాలి" అని పెట్టమన్నారు. రాజగోపాలనాయుడు గారు "సంవత్సరం పొడిగించవలసిన అవసరంలేదు; ఒక ఆరు నెలలు పొడిగిస్తే బాగుంటుంది. ఈ ఆరు నెలలలో ఆ సమగ్రమైన శాసనం చేసుకోవచ్చును." అన్నారు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలను కలిపి ఒక సమగ్రమైన బిల్లు వచ్చే సమావేశములో తప్పకుండా ప్రవేశపెడతామని చెబుతున్నాను. మనం జాయింట్ సెలక్ట కమిటీ ఏర్పాటు చేసుకొనవచ్చును. మనం దానిని పూర్తిగా చర్చించి, శాసనంగా మార్చుకోవచ్చును. ప్రభుత్వముయొక్క ధ్యేయం అదేనని మనవి చేస్తున్నాను. కాబట్టి మనం అన్ని విషయాలు సమగ్రంగా ఆ బిల్లు ఇక్కడకు చర్చకు వచ్చినపుడు చర్చించుకోవచ్చును. ఇప్పుడు యీ బిల్లుకు సంబంధించి, కేవలం ఇప్పుడు ఆంధ్ర ప్రాంతంలో ఉన్న కౌలుదారీ చట్టాన్ని ఒక సంవత్సరం ఎక్‌స్టెండ్ చేయడం మాత్రమే ఉన్నది. అయినప్పటికీ గౌరవ సభ్యులు చేసిన సూచనలు దృష్టిలో పెట్టుకొని కౌలుదార్ల రక్షణకు తోడ్పడు తుందని మనవి చేస్తున్నాను. తెలంగాణాలో ఉన్న కౌలుదారిచట్టం చాలావరకు కౌలుదార్లకు రక్షణ కలిగించింది అని తెలంగాణా నుండి వచ్చిన సభ్యులే కాకుండా, ఆంధ్ర ప్రాంతంనుండి వచ్చిన సభ్యులుకూడ తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఆంధ్ర ప్రాంతంలో ౫౮ లో శాసనం చేసినపుడు అందులో రెండు ఉద్దేశాలు మాత్రమే ఉన్నవి. ఒకటి-ఫిక్సేషన్ ఆఫ్ టెన్యూర్, రెండు రెంట్ ఫిక్స్‌చేయటం, మూడు సంవత్సరాల తర్వాత వేరే శాసనం తీసుకొస్తా మని అనుకొన్న కారణాన, బహుశా యీ రెండు ఉద్దేశాలతోనే అప్పుడు చట్టం తీసుకువచ్చారు. కౌలుదార్లను పట్టాదార్లుగా మార్చాలనే ఉద్దేశ్యం, కౌలుదార్లను రక్షిత కౌలుదార్లుగా సృష్టించాలనే ఉద్దేశ్యం-ఆంధ్ర ప్రాంతచట్టంలో రూపొందించ బడలేదు. అయితే తెలంగాణా యాక్టులో "కౌలుదార్లకు ఎట్లా రక్షణ కల్పించాలి?, వారిని ఎట్లా రక్షిత కౌలుదార్లుగా మార్చాలి?, రక్షిత కౌలుదార్లు పట్టాదార్లుగా మారటానికి ఏ విధంగా అవకాశాలు కల్పించాలి?" అన్నది ఆనాటి హైదరాబాదు ప్రభుత్వం ఆలోచించి, అమలులోకి తీసుకువచ్చింది. దానినుండి లాభం ఎంత వరకు కలిగింది అనే విషయంలో గౌరవ సభ్యులు బేధాభిప్రాయం వెలిబుచ్చారు. వెంగళరావుగారు సెలవిచ్చినట్లు కౌలుదార్లు చాలా వరకు భూస్వాములుగా మారినారు అన్న అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. ౩౮—ఇ—సెక్షన్ ఖమ్మం జిల్లాలో, వరంగల్ జిల్లా ములుగు తాలూకాలో, ఇప్పుడు

మహారాష్ట్ర స్టేటుకు మార్చబడిన ఔరంగాబాద్ జిల్లాలో వర్తింపజేయటం జరిగింది. కొన్నిచోట్ల తెలంగాణాలో భూస్వాములు కౌలుదార్లు పరస్పరం మాట్లాడుకొని ఒడంబడిక చేసుకొని-ఫలానా ఇన్ని ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో డబ్బు కట్టాలని నిర్ణయించుకొని-కౌలుదార్లు పట్టాదారులుగా మారినారు. ఆ విధంగా పరస్పరం నిర్ణయించుకొని పట్టాదారులుగా మారినవారి సందర్భంలో తగు చర్యలు తీసుకోటానికి అప్పటి హైదరాబాద్ ప్రభుత్వం ఒక ట్రిబ్యునల్‌ను వేయటం, మండుముల నరసింగరావుగారిని పంపటం జరిగింది. వారు తెలంగాణా జిల్లాలు పర్యటనచేసి, భూస్వాములు కౌలుదార్లు పరస్పరం మాట్లాడుకొని, కౌలుదార్లు పట్టాదార్లుగా మారటానికి ప్రయత్నం చేసినారు. కాబట్టి మనం కౌలు నిర్ణయం-ఫిక్సేషన్ ఆఫ్ టెన్యూర్-ప్రొటెక్టెడ్ టెనెంట్స్‌ను క్రియేట్ చేయటం-యీ విషయాలన్నీ సమగ్రంగా ఆలోచనచేసి, ఒక సంవత్సరంలోనే ఆ సమగ్రమైన బిల్లుతెచ్చి శాసనం చేసుకొనే అవకాశం ఉన్నదని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో ఎవరూ ఎట్టి అపోహగాని, అనుమానం గాని ఉంచుకోవలసిన అవసరంలేదు. ఏదో ఎన్నికలను పరమావధిగా పెట్టుకొని ఏదో లెజిస్లేషన్ తీసుకువస్తున్నామని ఉద్దేశ్యంకాదు. కాంగ్రెస్‌పార్టీకి కొన్ని స్టాండర్డ్స్ అండ్ ప్రిన్సిపుల్స్ ఉన్నవి. సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీని నిర్మించటానికి, వాటిని అమలుజరపటానికి మన రాష్ట్రంలోనే కాదు, మనదేశంలోని అన్ని రాష్ట్రాలలోకూడ కాంగ్రెసు ప్రభుత్వములు కృషిచేస్తున్నవి. సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశం ప్రకారం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు లాండ్ సీలింగ్ శాసనం, కౌలుదారీ రక్షణ శాసనం అమలు జరపటానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు-మన రాష్ట్రంలో కౌలుదారీ రక్షణ చట్టము తీసుకురాము అని గౌరవసభ్యులు అనుమానపడవలసిన అవకాశంలేదని మనవిచేస్తున్నాను. చట్టం చేసేటప్పుడు చట్టం సక్రమంగా చేసుకుంటున్నామా, లేదా, అది ప్రజలకు ఉపయోగ పడుతుందా లేదా, ఎవరికొరకైతే ఉద్దేశించబడి ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామో ఆ శాసనం వాళ్ళకు ఉపయోగ పడుతుందా, లేదా అనే విషయం చూసుకోవలసిన అవసరం ఉంటుంది. Implementation is the second part. Implementation సక్రమంగా జరుగుతున్నదా, లేదా, రెవెన్యూ అధికారుల ద్వారా దీనిని అమలుకు తీసుకురావలెనా, లేక Judicial కు అప్పజెప్పి వారి ద్వారా దీనిని అమలు పెట్టించడానికి ప్రయత్నం చేయవలెనా అనేది రెండవ విషయం. శాసనం చేసుకొనేటప్పుడు ఎవరికి రక్షణ కల్పించాలని ప్రయత్నం చేస్తున్నామో వాళ్ళకు రక్షణ కలుగ చేయడానికి, rent fixation లో గాని, యితర వ్యవహారాలలో గాని, అవకాశం ఉన్నదా అనేది చూసుకోవాలి. Resumption వచ్చినప్పుడు కూడ దీనిలో ఎన్నో చిక్కులు ఉన్నాయి. Resumption విషయంలో కూడ వేరు వేరు అభిప్రాయాలు ఉన్నాయి. కొంత మంది సభ్యులు యిప్పుడేకాదు, గత సమావేశంలో ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు కూడ చెప్పారు. చిన్న చిన్న ఉద్యోగస్తులు, 2 ఎకరాలు, మూడు ఎకరాలు ఉన్న వాళ్లు absentee గా ఉండి కౌలుదారులు భూమి దున్నుతూ ఉన్నప్పుడు వాళ్ళకు ఎటువంటి రక్షణ కల్పించాలి. అనే విషయం వచ్చినప్పుడు వేరు వేరు సభ్యులు వేరు వేరు అభిప్రాయాలు వ్యక్తపరుస్తూ వచ్చినారు. కౌలుదారు ఉన్నట్ల

యితే దానిని పట్టేదారు resume చేసినప్పుడు, కనీసం basic holding అయినా అతనికి వదలిపెట్టి మిగతాది resume చేసుకోడానికి అవకాశం ఉండాలి అని సుందరయ్యగారు చెప్పారు. ఇవన్నీ ఆలోచన చేసుకొని మన పరిస్థితులకు అనుగుణంగా శాసనం చేసుకోవాలి. వచ్చే సమావేశంలో ఈ బిల్లు పెట్టినప్పుడు యివన్నీ ఆలోచన చేసుకోడానికి అవకాశం ఉన్నది. Rent fixation విషయం వచ్చినప్పుడు తెలంగాణా ప్రాంతంలో యిదివరకు 1/4, 1/5 మాగాణి, మెట్ట ప్రాంతాలకు నిర్ణీతం అయిఉన్నది. ఆంధ్ర ప్రాంతంలో కూడ యిదివరకు అమలులోఉన్న వ్యవహారం చూస్తే gross produce నుంచి 50 % యివ్వాలని ఉన్నది. ఇవన్నీ చూచుకొని ఏవిధంగా బిల్లును తయారు చేసుకోవాలి. ముఖ్యంగా రైతులకు ఏవిధంగా మేలు కలుగజేయాలనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొనే ప్రభుత్వం చేస్తుంది. Extension తీసుకుంటున్నారు. ఇదేదో అతుకుల బొంతగా తయారు చేస్తున్నారు అని గోపాలకృష్ణయ్య గారు చెపుతూ వచ్చినారు. అతుకుల బొంతగా తయారు చేయాలని ఎవరిఉద్దేశ్యం కాదు. ఎవరైతే భూమిని దున్నుతున్నారో వాళ్ళకు ఒక విధంగా tenure fixation ఉన్నట్లయితే వచ్చే సంవత్సరం యితనిని మార్చడానికి అవకాశంలేదు అనే అభిప్రాయం అతనిలో ఉన్నట్లయితే పంటకూడ హెచ్చుగా పండించడానికి అవకాశం ఉంటుంది. అదేగాక అతను పట్టేదారుగా మారినప్పుడు ఆ భూమిలో మార్పులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడానికి మాగాణిలో అయితే పెద్ద మళ్ళు కట్టుకోడానికి గాని, వ్యవసాయాన్ని మంచిగా పెంపొందించుకోడానికి గాని అవకాశం ఉంటుంది. నేను యిన్ని సంవత్సరాల వరకు తొలగింపబడను, లేకుంటే ఈ భూమికి నేను పట్టేదారు కాబోతున్నాను అనే అభిప్రాయాలు రైతుకు ఉన్నట్లయితేనే, అటువంటి సుస్థిరత అతనికి ఏర్పడినట్లయితేనే పంటలు బాగా పండించడానికి అవకాశం ఉంటుంది. రైతుకు గాని, కౌలుదారుకు గాని అటువంటి సుస్థిరత ఉన్నట్లయితేనే పంటలు బాగా పండించడానికి అవకాశం ఉంటుంది. ఇవన్నీ మనం ఆలోచన చేసి చేసుకోవలసి ఉంటుంది. విశ్వేశ్వరరావు గారు మొదలు చెప్పినారు. ప్రభుత్వానికి ఒకవిధమైన Policy లేకుండా ఉన్నది. policy లేకుండా బిల్లు ఎట్లా తయారు చేస్తారు? బిల్లుతయారు చేయకుండా శాసనం ఎట్లా తయారు అవుతుందనే అభిప్రాయం వారు చెప్పారు. ఇదివరకు ప్రవేశపెట్టిన బిల్లు కూడ ఉన్నది. దానిలో మార్పులు అవసరం ఉన్నట్లయితే అందరి అభిప్రాయాలు సేకరించి మరల నవీనంగా ఒక బిల్లు తయారు చేసుకోడానికి అవకాశం ఉంటుంది. బిల్లు తయారు చేయకపూర్వమే ఒక అభిప్రాయానికి ఎట్లా రాగలిగినారో నాకేమి అర్థం కావటంలేదు. ఇదమిద్ధమైన అభిప్రాయాలు లేకుండానే ప్రభుత్వం ఏదో బిల్లు తయారు చేస్తుంది, శాసన సభ ముందు ప్రవేశపెడుతుంది అని అపోహాలు పడవలసిన అవసరంలేదు అని వారితో మనవి చేస్తున్నాను. కృష్ణంరాజ బహద్దూర్ గారు మాట్లాడినారు. Oppossition benches నుంచి అయితే ఏమి, Treasury benches నుంచి అయితేఏమి వివిధ అభిప్రాయాలు వ్యక్తపరచారు. కౌలుదార్ల రక్షణ అనే శాసనం రైతులకు భక్షణంగా తయారైందిఅని చెప్పారు. అటువంటి అభిప్రాయం వారికి ఎందుకు కలిగిందో నాకేమి అర్థం కావటంలేదు.

ఈ బిల్లు కౌలుదారులకు రక్షణ కల్గించడానికి ఉద్దేశింపబడింది గాని రైతులను భక్షించాలని గాని రైతులకు ఏదో నష్టం కలుగజేయాలని గాని తేబడినదికాదు. మనదేశంలో ఉత్పత్తి పెరగాలి. పంటలు బాగా పండాలి. అందరికి మనం రక్షణ కల్పించాలి. కౌలుదారులకు కూడ రక్షణ ఉండాలి. అటువంటి రక్షణ ఉన్నట్లయితేనే అతను పంటలు బాగా పండించడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ రాజా వి. వి. కృష్ణంరాజుబహదూర్ :—రైతు భక్షణ అని నేను ఎందుకు అన్నానంటే-10 ఎకరాలు, 5 ఎకరాలు ఉన్నవారు మా ఆంధ్ర ప్రాంతంలో గుమాస్తాలు, మాస్టర్లు వగైరా చాలమంది ఉన్నారు. 100కి 60 మంది 70 మంది దాకా 10 ఎకరాలు లోపువారు ఉన్నారు. దానితో వాళ్ళు జీవించాలి. గుమాస్తాలు వగైరా చాలమంది ఉన్నారు. కనీసం వాళ్ళకైనా రక్షణ ఉండాలని సుందరయ్యగారిని కూడ కోరాను. ఆ సందర్భంలో భక్షణ ఉపయోగించాను గాని పెద్ద తరహా భూస్వామి కోసం కాదు అని తమ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:—Clarification యిచ్చినందుకు చాల సంతోషము. స్వపక్షం వారు అయితే ఏమి ప్రతి పక్షం వారు అయితే ఏమి అందరూ సహకరించి నట్లయితే జూన్‌లోనే బిల్లు ప్రవేశపెట్టవచ్చు. మరల One year లోనే దానిని శాసనం చేసుకొనే దానికి అవకాశం కలుగుతుంది అని తమ ద్వారా నేను మనవి చేస్తున్నాను. నా అభిప్రాయం యిది అని చెప్పలేదు. వేరు వేరు అభిప్రాయాలు ఉన్నాయి. Absentee land holders కు ఎంతవరకు రక్షణ కల్పించ గలుగుతాము, చిన్న land holders కు ఎంత వరకు రక్షణ కల్పించుతామనే విషయం కృష్ణం రాజబహదూర్ గారు చెప్పారు. ఈ విషయాలన్నీ మనం ఆలోచన చేసుకోవాలి. Select Committee ఏర్పాటు చేసుకొన్నప్పుడు యివన్నీ ఆలోచన చేయడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం కూడ యిప్పటికి ఒక నిర్ణయానికి రాలేదు. ఇదివరకు తయారు చేసుకున్న unfinished bill కూడ దృష్టిలో ఉన్నది. ప్రభుత్వం యిప్పుడు ఆ బిల్లును సమగ్రంగా ఆలోచన చేసి, ఈ వివిధాభిప్రాయాలను ప్రభుత్వం ముందు పెట్టి దానిలో ఏవిధంగా మార్పులు తీసుకురావాలో ఆవిధంగా మార్పులు చేసుకోడానికి అవకాశం ఉంది అని మనవి చేస్తున్నాను. తెలంగాణాలో ఉన్న శాసనాన్నే పూర్తిగా వర్తింప చేయాలని చెప్పిన అభిప్రాయాలు కూడ లేకపోలేదు. వేరు వేరు ప్రాంతాలు ఉన్నాయి. వేరు వేరు పరిస్థితులు ఉన్నప్పుడు వేరు వేరుగా చేయవలసిన అవసరం ఉన్నప్పుడు ఆంధ్ర ప్రాంతానికి యిది వర్తిస్తుంది తెలంగాణా ప్రాంతానికి యిది వర్తిస్తుంది. అని ఆవిధంగా చేసుకొనే అవకాశం ఉన్నది. సమగ్రమైన చట్టం ఒకటే చేయాలి కళ్ళు మూసుకొని రెండు ప్రాంతాలకు ఒక్కటే అనువర్తింప చేయాలి అన్నప్పుడు, ఒకచోట చిక్కులువస్తే రావచ్చు. పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఉభయ ప్రాంతాలకు సమగ్రమైన చట్టం తయారు చేసుకుంటే, exceptional circumstances ఏవైన ఉన్నప్పుడు కొన్ని exceptions చేసుకోవచ్చు. తెలంగాణాలో యిదివరకు ఉన్నచట్టం ఆ ప్రాంతానికి సమగ్రంగా ఉన్నది. దానిలో

మార్పులు చేయడానికి వీలులేదు అనికూడ దానిలో చెప్పుకోడానికి అవకాశం ఉంది.ఇదివరకు ప్రవేశపెట్టిన బిల్లులో తెలంగాణా ప్రాంతం వాళ్ళు,ఆంధ్రప్రాంతం వాళ్ళు ఒప్పందం చేసుకొని యిందులో ఉన్నదాని వల్ల వాళ్లు లాభపడడానికి, అందులో ఉన్న దానివల్ల వీళ్ళు లాభపడడానికి ఏదైన ఒప్పందం జరిగిందేమోనని యిప్పుడే సుందరయ్యగారు తెలవిచ్చారు. అటువంటి ఒప్పందాలు బైట ఎక్కడైన జరిగితే జరుగుతూ ఉండవచ్చు గాని ప్రభుత్వం యిటువంటి ఒప్పందాలు ఏమి జరపలేదు. అటువంటి ఒప్పందాలు తీసుకు వచ్చి కౌలుదారులపైన, పట్టేదారుల పైన రుద్దాలనే అభిప్రాయం ప్రభుత్వానికి లేదు, ఇకముందు ఉండదు అనికూడ నేను మనవి చేస్తున్నాను.

ఆంధ్ర ప్రాంతములో పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఏ విధంగా సీలింగును నిర్ణయించామో యిక్కడ కూడా అదేవిధంగా బేదఖలు జరుగకుండుటకు ప్రయత్నాలు చేశాము. కనుక బేదఖళ్లు జరుగుతాయిని భయపడవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. అయితే ఖమ్మం, యితర జిల్లాలలో ఆశించిన మేరకు భూమి మిగులలేదు. ఈ విషయాన్ని శ్రీ గోపాలకృష్ణయ్య గారు కూడా చెప్పారు. 93 వేల ఎకరాల భూమి ఎలా మాయం అయిపోయింది ? భార్యలు, కొడుకులు,కూతుళ్లు,కోడళ్లు,పుట్టబోయే బిడ్డలు అందరి పేర వ్రాసేసుకున్నారు అని అభిప్రాయం వెలిబుచ్చారు కొంతమంది. అయితే యీ సందర్భములో యింకొక విషయం కూడా గమనించ వలసివున్నదని మనవిచేస్తున్నాను. పూర్వం ఏపట్టేదారు పేర అయితే భూమి నమోదు చేయబడిందో. అది వారి పేరనే, వారి కొడుకులు మేజర్లు అయినా, కొనసాగుతూ వచ్చింది. ఈ విధంగా తెలంగాణా ప్రాంతంలో చాలాచోట్లలోవుంది. తిరిగి వారుపంచుకున్నప్పుడు దానివలన భూమి తగ్గిపోయి వుండవచ్చు.

శ్రీ కె. యల్. నరసింహారావు :—ఖమ్మం జిల్లాలో మాత్రం అటువంటి దేమిజరగలేదు. 94 వేల ఎకరాలు వుందని ప్రభుత్వం మొదట లెక్క చెప్పింది. మంత్రిగారు చెప్పినట్లుగా ఖమ్మం జిల్లాలో ఎక్కడ జరగలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—నాకు కూడా తెలుసు. నేను కూడా ఖమ్మం జిల్లావాడినే. ఇటువంటి వ్యవహారాలు కూడా వున్నాయని మనవిచేశాను.

శ్రీ జె. వెంగళరావు:—94వేలఎకరాలు అనేది అంచనా. అంచనాఎప్పుడూ సరియైన అంకెగా వుండదు.

శ్రీ పి. సుందరయ్య:—94 వేల ఎకరాలు అన్నది, ఏమీ లేక పోవడం అన్నది కూడా అంచనా క్రిందకే వస్తుందా ?

శ్రీ కె. యల్. నరసింహారావు:—'అది అంచనా మాత్రమే' అంటున్నారు. టెనెన్సీ కమిషన్ ఎంక్వయిరీ చేసి తయారు చేసిన లెక్కలివి. అంచనా ఎంత మాత్రం కాదు.

మిస్టర్ స్పీకర్ :—మంత్రి గారు 'అది ఒక కారణం' అని అంటున్నారు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—అటువంటి అభిప్రాయం కూడా వున్నదని నేను మనవి చేశాను. కావాలంటే ఉదాహరణలు కూడా యివ్వగలనని చెబుతున్నాను. ఈ బిల్లుపై జరిగిన చర్చలో, సందర్భం కాక పోయినా 'యితర ఆస్థులపై ప్రభుత్వ విధానం ఏమిటి? అనే విషయం కూడా వచ్చింది. ఇప్పుడు ఆ విషయం మనం చర్చించవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

శాసనం అమలు జరిగేప్పుడు తీసుకోవలసిన శ్రద్ధ గూర్చి గోపిడి గంగారెడ్డి గారు చెప్పారు. శ్రద్ధ తీసుకొనవలసిన అవసరం ఎంతయినా వున్నదన్ని మనవి చేస్తున్నాను. ఆ విషయాలన్నీ సెలెక్టు కమిటీలో ఆలోచించడానికి అవకాశం వుంటుంది.

గోవిందరావు గారు 'ఎందువలన వాయిదా వేసుకుంటూ పోతున్నారు? అన్నారు. కౌలుదారుకు లాభం కలిగేందుకు సర్వ విధాల ప్రయత్నిస్తున్నామని మనవి చేస్తున్నాను. అక్కడక్కడ బేదఖల్లు జరిగిన మాట వాస్తవమే. అయితే ఇందులో relinquishments ఎక్కువగా వున్నాయి. అది వత్తిడి వల్ల జరిగివుండ వచ్చు, లేక వ్యవసాయపు చిక్కుల వలన జరిగి వుండవచ్చు.

శ్రీ యం. రామగోపాలరెడ్డి:—20, 30 ఎకరాలు వున్నచోట, ఒకటి రెండు ఎకరాలు కౌలుదారు చేతికిచ్చి తక్కిన పట్టేదారు స్వాధీనం చేసుకున్నాడు కొన్నిచోట్ల.

*శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:—అదే మనవి చేస్తున్నాను. అది ఒక్కటే కారణం కాదు, ఇటువంటి కారణాలుండవచ్చును, వత్తిడి వల్ల జరిగి ఉండ వచ్చును. అనేక కారణాలుండవచ్చును, ఒప్పందం ఏ తీరుగా జరిగిందో చెప్పాలంటే సాధ్యం కాదు. Individual agreements అనేక రకాలుగా జరిగి ఉండవచ్చును, చాలా మంది సభ్యులు తమ అమూల్యమైన సూచనలను ఇచ్చారు. కొండయ్యగారు కూడా మాట్లాడారు. ప్రభుత్వానికి convictions లేవని రాజగోపాల నాయుడుగారు చెప్పారు. కవులు దారుల రక్షణ గురించి ప్రభుత్వానికి convictions లేవని స్వతంత్ర పార్టీ వారికే convictions వున్నాయని అనుకోడానికి ఎక్కడ అవకాశాలున్నాయో నాకు అర్థం కావడం లేదు. కవులుదారులకు రక్షణ కలిగించడమనేది declared policy గా కాంగ్రెసు పార్టీ చెబుతూనే ఉంది. స్వతంత్ర పార్టీ పాలసీ ఏమిటో నాకు తెలియదు. సీలింగ్స్, కవులుదారుల రక్షణ, సోషలిస్టు పాటరన్ సమాజం—వాటి గురించి కాంగ్రెసు డిక్లేరు చేస్తూనే ఉంది. రాజగోపాల నాయుడుగారి పార్టీ కూడా ఈ విధంగా డిక్లేరు చేస్తే సంతోషం, ప్రభుత్వం తప్పకుండా ఆహ్వానిస్తుంది. వారి సూచనలను బిల్లులో రూపొందించడానికి కూడా తప్పకుండా ప్రయత్నం చేస్తామని నేను తమ ద్వారా మనవి చేస్తున్నాను. చాలా మంది సభ్యులు తమ అభిప్రాయాలను

వెలిబుచ్చారు. ఖమ్మంమెట్టు వ్యవహారంలో వెంగళరావు గారు చెప్పారు; సుందరయ్యగారు చెప్పారు. ఈ సందర్భంలో వాగ్వివాదం అవసరం లేదని మనవి చేస్తున్నాను. బిల్లును మరల introduce చేసినపుడు పూర్తిగా చర్చించుకునే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. గోపాలకృష్ణయ్య గారు ఇది అతుకుల బొంత అని చెప్పారు. వారు అనుమాన పడవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను, ఒక సంవత్సరం లోపునే అమలులోనికి తప్పకుండా బిల్లును తెస్తామని మనవి చేస్తున్నాను. వారి ధోరణిలో చాలా విషయాలు చెప్పారు. ప్రచారానికి తప్ప ప్రభుత్వం ఏమి చేయడం లేదని చెప్పారు. దానికి ప్రత్యేకంగా సమాధానం అవసరం లేదని మనవి చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు ముఖ్యమైన కొన్ని సూచనలు చేసారు. ఉన్న హక్కులు పోతాయని చెప్పారు, కాని అటువంటి అపోహ పడవలసిన అవసరం లేదు. కవులుదారుల చట్టం వచ్చినపుడు తప్పకుండా రక్షణ ఏ తీరుగా కలుగ చేయాలో ఆలోచించ వచ్చును. ఇంతకంటే హెచ్చుగా మనవి చేయకుండా ఒక సంవత్సరం లోపునే చట్టం తీసుకువచ్చి పాస్ చేయించడానికి ప్రభుత్వం పాటుపడుతుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*Mr. Speaker*:—The question is:

"That the Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1962, be read a first time".

The motion was adopted.

*Sri N. Ramachandra Reddy*:— Sir, I beg to move:

"That the Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1962, be read a second time".

*Mr. Speaker* :— Motion moved.

(Pause)

*Mr. Speaker*:—The question is:

"That the Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1962, be read a second time".

The motion was adopted.

Clause 2.

*Mr. Speaker*:— The question is:

"That Clause 2 do stand part of the Bill".

The motion was adopted.

Clause 2 was added to the Bill.

CLAUSE 1 and PREAMBLE

*Mr. Speaker*:—The question is:

"That Clause 1 and Preamble do stand part of the Bill".

The motion was adopted.

Clause 1 and Preamble were added to the Bill.

*Sri N. Ramachandra Reddy*:— Sir, I beg to move:

"That the Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1962, be read a third time and passed"

*Mr. Speaker*:—Motion moved.

(Pause)

*Mr. Speaker*:—The question is:

"That the Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1962, be read a third time and passed".

The motion was adopted.

The House then adjourned till Half Past Eight of the Clock on Sunday, the 1st April, 1962.